

శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

ప్రతి అక్షరం ప్రజల కోసం

# ప్రజాపక్షం

PRAJAPAKSHAM ★★






సంపుటి 09, సంచిక: 256 | శనివారం | 15-08-2026 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## చదువుతోనే ఆత్మగౌరవం..
# సామాజిక చైతన్యం

- పూలే దంపతుల స్ఫూర్తితో విద్యలో రాణించాలి
- బలహీనవర్గాల భవిష్యత్తు కోసం విప్లవాత్మక నిర్ణయాలు
- విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

మహాత్మా జ్యోతిబాఫూలే, సావిత్రీబాయి పూలే దంపతుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. చదువు ఒక్కటే ఆత్మగౌరవాన్ని, గుర్తింపును, తలెత్తుకుని జీవించే అవకాశాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ హెచ్ఎండిఎ గ్రౌండ్స్ సమీపంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సిఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో

తరువాయి 8లో



## ఈసారి గ్లోబల్ సమ్మిట్‌లో
# ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో సదస్సు
- నిర్వహణకు ప్రత్యేక కమిటీలు
- గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం
- ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్
- రూ.200 కోట్లతో 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్'
- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ లో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా తో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా గత ఏడాది కంటే ఘనంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0'ను జరపాలని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు, వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని తీర్మానించింది. మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల ఫేజ్II పనుల కోసం

తరువాయి 8లో

## 2027 జనగణనలో
# 40 ప్రశ్నలు



### కులాలతో పాటు కొవిడ్ టీకా, బ్యాంక్ అకౌంట్ల వివరాలూ సేకరణ

**న్యూఢిల్లీ :** జనాభా లెక్కల సేకరణ (2027) ప్రశ్నావళిని కేంద్ర హోంశాఖ విడుదల చేసింది. దీనిలో భాగంగా 40 ప్రశ్నలు అడగనున్నారు. ఈ మేరకు భారతీయ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్... 1948 జనాభా లెక్కల చట్టం కింద నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంటింటి సర్వేలో సమాచార సేకరణకు మొత్తం 40 ప్రశ్నలు వేస్తారు. వ్యక్తి పేరు, ఇంటి యాజమానితో రిలేషన్, లింగం, పుట్టిన తేది, వయసు, మ్యారేజ్ స్టేట్, జీవిత భాగస్వామి పేరు, నేషనాలిటీ వంటి సమాచారాన్ని సేకరించనున్నారు. మతపరమైన అంశాల్లో షెడ్యూల్ కులమా లేక షెడ్యూల్ తెగకు చెందిన వారా అని తెలుసుకోనున్నారు. కులం, తల్లితండ్రులు, వైకల్యం, మాతభాషతో పాటు ఇతర అంశాలను సేకరిస్తారు. అక్షరాస్యత, డిజిటిల్ లిటిరసీ స్టేటస్ కూడా తెలుసుకుంటారు. కోవిడ్19 టీకా తీసుకున్నారా, ఎన్ని బ్యాంకు అకౌంట్లు

తరువాయి 8లో

## పోలీసు ఉద్యోగార్థులకు గుడ్ న్యూస్..
# వయోపరిమితి మరో రెండేళ్లు పెంపు

ప్రజాపక్షం /హైదరాబాద్

రాష్ట్రంలోని యూనిఫామ్డ్ సర్వీసుల (పోలీసు) ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లో ప్రత్యక్ష నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పెంచిన ఐదేళ్ల వయో సడలింపునకు అదనంగా మరో రెండేళ్లు

తరువాయి 8లో


## భారత భవిష్యత్తుకు
# విద్యార్థులే శిల్పులు

### జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



**న్యూఢిల్లీ :** విద్యార్థులే 'భారతదేశ భవిష్యత్తుకు శిల్పులు' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రభుత్వ పరీక్షలలో పేపర్ లీక్‌లు, అక్రమ పద్ధతులను పూర్తిగా అరికట్టి, వ్యవస్థను పారదర్శకంగా, సురక్షితంగా, విశ్వసనీయంగా మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు చేపడుతోందన్నారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవేళ శుక్రవారం ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. జాతీయ భద్రతను నిర్ధారించడానికి ప్రభుత్వం, సమాజం ఎలాగైతే ఐక్యంగా నిలుస్తాయో, అలాగే విద్యార్థుల వర్తమాన,

తరువాయి 8లో



# టోక్యోలో రికార్డు స్థాయి వర్షం

**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోకు తూర్పున చిబా ప్రిఫెక్చర్‌లో కురిసిన రికార్డు స్థాయి భారీ వర్షాలతో రహదారులు, ఇళ్లు, రైల్వే మార్గాలు వరద నీటిలో మునిగాయి. వరదల్లో ఐదుగురు మృతి చెందగా, మరొకరు గల్లంతయ్యారు. సుమారు 170 ఇళ్లు నీట మునిగాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 18,000 ఇళ్లకు అంతరాయం ఏర్పడింది. సోగ స్టేషన్‌లో చిక్కుకున్న సుమారు 4,000 మందిని జపాన్ సైన్యం బస్సుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించింది. నరిటా విమానాశ్రయంలో రైళ్ల రాకపోకలు ఆలస్యంగా పునరుద్ధరించడంతో వేలాది మంది ప్రయాణికులు బయటపడ్డారు. చిబా నగరంలో గంటలో 11.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అధికారులు మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.


సత్యమేవ జయతే
Government of India

దేశ ప్రజలందరికీ
హృదయపూర్వక శుభాకాంక్షలతో...
80వ
స్వాతంత్ర్య దినోత్సవం



స్వాతంత్ర్య దినోత్సవ పర్వదిన సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు.
140 కోట్ల మంది భారతీయుల మంత్రం ఒక్కటే... వికసిత్ భారత్.
వికసిత్ భారత్ నిర్మాణంపై ఆగేదీ లేదు. తలవొగ్గేది లేదు.
2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించి తీరుతాం.
- నరేంద్ర మోదీ

CBC 22201/13/0019/2627

దూరదర్శన్ నెట్‌వర్క్‌లో ఉదయం 6:30 గంటల నుంచి ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం.

# 80వ సంవత్సరంలోకి భారత స్వాతంత్ర్యం

బ్రిటిష్‌వారి వలసపాలననుంచి భరతమాత దాస్య శృంఖలాలు ఛేదించేందుకు అశేష త్యాగలకు సిద్ధపడి పట్టువిడవని పోరాటపటిమతో 1947 ఆగస్టు 15న ఫలసిద్ధి సాధించిన తరానికి ఈ 80వ స్వాతంత్ర్య దినం సందర్భంగా ముందుగా ప్రణమిల్లుదాం! ఆ తొలి–మలి సంవత్సరాల్లో జన్మించిన తరం కూడా 80వ పడిలో పడింది. గడచిన 79 సంవత్సరాల్లో దేశం అనేక రంగాలలో సాధించిన పురోభివృద్ధి వల్ల సగటు ఆయుర్దాయం 70 సంవత్సరాలకు చేరినందున ఈ తరంలో గణనీయమైన సంఖ్య ఇంకా జీవించి ఉంది. ఈ తరం నిజంగా నవభారత నిర్మాతలు–ముందుతరం దూతలు. పౌరులు, వారి హక్కులు, సంక్షేమం ప్రాధమ్యంగా రూపొందిన మన రాజ్యాంగం ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ప్రజలకు రక్షగా నిలిచింది. అది నిర్దేశించిన ప్రజాస్వామ్యం, లౌకికవిధానం మన దేశానికి అంతర్జాతీయంగా విశిష్ట స్థానం కల్పించాయి. ఆర్థిక వనరులు తక్కువగా ఉండటం, ఉత్పాదక శక్తులు తగినంతగా అభివృద్ధి చెందని దశలో నాటి పాలకులు ఎంచుకున్న మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, దానికి ఆలంబనగా ప్రభుత్వరంగానికి పెద్దపీట వేయటం దేశ పారిశ్రామిక, వ్యావసాయిక అభివృద్ధికి ప్రాతిపదికలు నిర్మించింది. అక్షరాస్యత బహుతక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, వయోజన ఓటింగ్ ప్రాతిపదికపై మన దేశం ఎంచుకున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్య ప్రభుత్వం,ఆ తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు పరిపాలనలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు తాము భాగస్వాములమన్న భావనను ప్రజలకు కలుగజేసింది. పురుషులతోపాటు మహిళలకూ ఒకేసారి ఓటు హక్కు ఇచ్చిన తొట్టతొలిదేశం మనది. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పంచవర్ష ప్రణాళిక విధానాన్ని చేబట్టారు. స్వాతంత్ర్యం నాటికి భారత దేశం భౌగోళిక స్థితి ఒక ఊహాచిత్రంగానే ఉండగా, 560 స్వదేశీ రాజసంస్థానాలను యూనియన్‌లో విలీనం చేయటం, భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయటంతో భారతదేశ సమగ్రత, సమైక్యతలకు స్పష్టమైన రూపం ఏర్పడింది. జాతీయోద్యమానికి నాయకత్వం వహించింది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అయినందున రాజకీయ, పరిపాలనాధికారం సహజంగా ఆ పార్టీకే లభించింది.

భారత్–పాకిస్థాన్‌లుగా దేశ విభజనతో స్వాతంత్ర్యం లభించటం, ఆ సందర్భంగా ముఖ్యంగా సరిహద్దు జిల్లాలైన పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల్లో హిందూ–ముస్లిం మత కలహాలు, పెద్ద ఎత్తున హింసాకాండ, వేలాదిమంది మరణం, అటు–ఇటు మతం ప్రాతిపదికపై ప్రజలు మారటంతో రక్తసిక్తమైన రహదారులు – అదో పెద్ద విషాదం. మతం ప్రాతిపదికగా పాకిస్థాన్‌ను బ్రిటీష్‌వారు విభజించినా, పాకిస్థాన్‌లోకన్నా ఎక్కువమంది ముస్లింలు భారత్‌లో ఉండిపోవటం ముస్లింల్లోని లౌకిక భావాలకు ప్రతీక. అది మరిచిపోవలసిన ఘోరకలి. అయితే 2014లో కేంద్రంలో బిజెపి అధికారానికి వచ్చిన తదుపరి ఆగస్టు 14న దాన్నొక విషాద స్మృతిదినంగా పాటిస్తూ గాయాన్ని గుర్తుచేస్తున్నది. అందులో వారికి ముస్లిం వ్యతిరేక భావోద్వేగాలు ప్రచారం చేసే కుత్సిత రాజకీయ ప్రయోజనం ఉంది. మతసామరస్యంకోసం పాటుపడిన గాంధీజీని హత్య చేసిన వారిని ఆరాధించే సంతతి వారిది. దేశవిభజనకు కాంగ్రెస్ పార్టీని, జవహర్‌లాల్ నెహ్రూను నిందిస్తూ నాటి హోంమంత్రి వల్లభ్ భాయి పటేల్‌ను నెత్తికెత్తుకున్నారు. గుజరాత్‌లోని కవాడియాలో నర్మదానదీతీరంలో పటేల్ విగ్రహం నెలకొల్పారు. తమ పార్టీలో దేశ స్వాతంత్ర్యంకోసం పోరు సల్పిన మహానాయకులెవరూ లేనందున పటేల్‌ను దత్తత తీసుకున్నారు. అయితే అహ్మదాబాద్‌లోని పటేల్ (మొతెరా) క్రికెట్ స్టేడియంను పెద్దస్థాయిలో పునర్నిర్మాణం చేసి, ఆ కాంప్లెక్స్‌కు పటేల్ పేరుపెట్టి, వార్తల్లో ఉండే క్రికెట్ స్టేడియంకు నరేంద్రమోదీ తనపేరు పెట్టుకున్నారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ వ్యక్తిపూజను ఖండించిన బిజెపివారు అంతకుమించిన స్థాయిలో మోదీ భజన చేస్తున్నారు. వ్యక్తిపూజ ప్రజాస్వామ్య విరుద్ధం – నియంతృత్వానికి రాచబాట.

అదలావుంచితే – భారతదేశం అనేక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఆహారోత్పత్తులో, మౌలిక పరిశ్రమల్లో, రోదసీ ప్రయోగాల్లో ఫలితాలు ఎన్నదగినవి. అయితే భారత్ ఎంచుకున్న మిశ్రమ ఆర్థిక వ్యవస్థ సంపన్న తరగతిని వృద్ధి చేసింది – పర్యవసానంగా దారిద్ర్యం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం అదుపు తప్పటంతో ఆర్థిక అంతరాలు పెరిగాయి. 1990వ దశకం ఆరంభంనుంచి దేశం మరో మలుపు తీసుకుంది. ఆర్థిక సంక్షోభం ఆవరించిన స్థితిలో పి.వి.నరసింహారావు – మన్మోహన్‌సింగ్ ద్వయం ఆర్థిక వ్యవస్థ సరళీకరణను ప్రవేశపెట్టారు. స్వదేశీ, విదేశీ శక్తులు ప్రభుత్వ అండతో విజృంభించాయి. సరళీకరణ – ప్రైవేటీకరణ – ప్రపంచీకరణ తారక మంత్రం అయింది. స్వాతంత్ర్యం అనంతరం చేబట్టిన ఆర్థిక విధానాలు ప్రైవేటు పెట్టుబడికి అనుకూలంగా మార్చటం మొదలైంది. ప్రభుత్వ బంధనాలు, రెడ్ టేప్ తొలగిపోవటం, ప్రైవేటు పెట్టుబడికి బ్యాంక్ రుణాలు సునాయాసంగా లభ్యం కావటంతో ఆర్థికాభివృద్ధి ఒక గెంతు వేసింది. జాతీయవాదులు, వామపక్షాలు ఈ విధానాలను ఎంతగా వ్యతిరేకించినా ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతులు వృద్ధి సంఖ్యలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, మెరుగైన ఉపాధి మార్కెట్ ఆకర్షణలో కొట్టుకుపోయారు.

కాంగ్రెస్ స్వతంత్ర అలీన విదేశాంగ విధానం విడనాడి అమెరికా వ్యూహాత్మక చట్రానికి దగ్గరైంది. కేంద్రంలో, అత్యధిక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. ప్రాంతీయ పార్టీల ప్రభావం, సంకీర్ణ ప్రభుత్వాల శకం ముగింపుకు నాందిగా భారతీయ జనతాపార్టీ 2014లో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా అధికారంలోకి వచ్చింది. వాజ్‌పేయి కాలంనాటి ఎన్‌డిఎను ముసుగుగా వాడుకుంటూ తన అధికారం పటిష్టం చేసుకుంది. మితవాద రాజకీయాలకు తోడు అయోధ్యలో రామాలయ ఉద్యమం, ముస్లిం వ్యతిరేకత ప్రాతిపదికగా హిందూత్వ శక్తులను తన వెనుక సంఘటితం చేసుకోవటం బిజెపి ఎదుగుదలకు దారితీసింది. కాంగ్రెస్ బలహీనపడటం, అత్యధిక ప్రాంతీయ పార్టీలు అవకాశవాదంతో బిజెపి మిత్రులుగామారటం బిజెపి అధికారంలో తిష్టవేయటానికి తోడ్పడ్డాయి.

పర్యవసానం : స్వాతంత్ర్యం అనంతరం నిర్దేశించుకున్న మార్గం పూర్తిగా గతి తప్పింది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ స్థానంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం వర్ధిల్లుతున్నది. ప్రభుత్వరంగం ధ్వంసం పెచ్చరిల్లింది. ఆర్థిక అసమానతలు పెచ్చుపెరిగాయి. విద్యారంగంపై ఆర్‌ఎస్‌ఎస్ పట్టు సాధించింది. విద్య, వైద్యం ప్రైవేటీకరణ వ్యాపారం తారాస్థాయికి చేరింది. సెక్యులరిజం ఉచ్చరించరాని పదంగా తయారైంది. ప్రజాస్వామ్యం ఎన్నికలకే పరిమితమైంది. స్వతంత్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వం చేతిలో పనిముట్టుగా మారటంతో ఎన్నికల అక్రమాలు పెరిగాయి – ఫలితాలు బిజెపి ఖాతాలోకి వెళుతున్నాయి. అసమ్మతి నిరసన అణచివేయబడు తున్నాయి. విద్యాధికుల్లో నిరుద్యోగం తాండవిస్తున్నది. ఉచిత ధాన్యాలు ఇస్తున్నా దారిద్ర్యం స్థితి మెరుగుకాలేదు. సమాఖ్య వ్యవస్థ రాష్ట్రాలకు కల్పించిన హక్కులు హరిస్తూ అన్నిటినీ కేంద్రం చేతిలోకి తీసుకునే నిరంకుశత్వం కొనసాగుతున్నది. రాజ్యాంగాన్ని మార్చే శక్తిని ప్రజలు ఇవ్వకపోయినా, లోపలనుంచి తూట్లుపొడిచే ప్రక్రియ సాగుతున్నది. అంతర్జాతీయ వ్యవహారాల్లో అలీన విధానాన్ని చెప్పకుండానే అటకెక్కించారు. వ్యూహాత్మక భాగస్వామ్యం అనే పేరుతో అమెరికా వ్యూహాలకు దగ్గరైనారు.

దక్షిణార్థగోళం దేశాలకు నాయకత్వం వహించే స్థితిని భారత్ కోల్పోతున్నది. పడికట్టు పదాలతో వినసొంపైన నినాదాల్లో మోదీ దిట్ట. ఇప్పుడు 'వికసిత్ భారత్' అంటూ 2047కు ముహూర్తం పెట్టి అప్పటికి ప్రపంచంలో నెం.1 కావటం దేశ లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ ఆదేశాలను తిరస్కరించే ధైర్యంలేని ప్రధాని ముమ్ముందు స్వదేశీ గుత్తపెట్టుబడిదారుల హుకుంలను నిరాకరించలేని స్థితిలోకి నెట్టబడినా ఆశ్చర్యం లేదు. కాబట్టి మార్పుకోసం ప్రజలు పోరాడాలి. రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్‌ను కాపాడుకోవాలి. ఇటీవల ఢిల్లీలో జన్–జీ నిరసన యువతరంలో పెల్లుబుకుతున్న అసంతృప్తికి ప్రతీక – ప్రజా ఉద్యమాలకు ఉత్తేజకారకం, మోదీ ప్రభుత్వానికి సున్నితమైన హెచ్చరిక. ●



## భారతదేశ రెండవ స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించండి

భారతదేశం ఒక గౌరవనీయ దేశంగా (2047నాటికి) నిలవాలంటే దేశంలో ఒక పెద్ద మార్పు అవసరం.రాజకీయ నాయకత్వాన్ని ఎన్నుకునే విధానంలో 'ఒక శాంతియుత విప్లవం' రావాలి. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయపడగల నిస్వార్థ, నిర్భయ, ఉత్తమ వ్యక్తిత్వం, సత్తా ఉన్న స్త్రీ,పురుషులను సూచించాలి.గత కొన్ని రోజులుగా తనకు ఆరోగ్యం బాగాలేదు.భారతదేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ సమయం గడిపాను.'50ఏళ్ల క్రితం మనతో సమానంగా ఉన్న పొరుగుదేశాలు ఇప్పుడు మనకంటే చాలా పురోగతిలో ఉన్నాయి. తలసరి జిడిపి గురించి మాట్లాడితే, 2047 వరకూ ఇదే పరిస్థితి కొనసాగితే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండలేదు.కనీసం ప్రపంచ మార్కెట్‌లో మనం ముఖం కూడా చూపించలేము. విద్య వెనకబడి ఉన్నంతకాలం, భవిష్యత్తు కూడా వెనకబడే ఉంటుంది.

– 'వీడియో' సందేశంలో వాంగ్‌చుక్



## ఆకలితో మౌనంగా చనిపోతున్న బాల్యం

'అమ్మా... నాకు ఆకలిగా ఉంది'.

ప్రపంచంలో ఏ భాషలో వినిపించినా ఈ ఒక్క మాట తల్లికి భరించలేని బాధను కలిగిస్తుంది. కానీ అఫ్గానిస్థాన్‌లో లక్షలాదిమంది తల్లులు ఇప్పుడు ఆ మాట వినడానికే భయపడుతున్నారు. ఎందుకంటే తమ పిల్లల ఆకలిని తీర్చే శక్తి వారి చేతుల్లో లేదు. ఒకప్పుడు యుద్ధం బాంబులతో ప్రాణాలు తీస్తే, ఇప్పుడు అదే దేశంలో ఆకలి నిశ్శబ్దంగా పిల్లల జీవితాలను మింగేస్తోంది. అఫ్గాన్‌లోని అనేక గ్రామాల్లో తెల్లవారగానే ఆసుపత్రుల ముందు పొడవాటి క్యూలు కనిపిస్తాయి. ఆ క్యూలో నిలబడి ఉన్నవారు రోగులు కాదు. తమ చేతుల్లో ఎముకలు మాత్రమే మిగిలిపోయిన చిన్నారులను ఎత్తుకుని వచ్చిన తల్లిదండ్రులు. ఆ పిల్లల కళ్లలో ఆకలి, శరీరంలో బలహీనత, ముఖంలో ప్రాణం నిలబెట్టుకోవాలనే మౌన పోరాటం కనిపిస్తుంది. వైద్యులు వారిని చూసి వెంటనే ప్రత్యేక పోషకాహారం అందించాలని నిర్ణయించినా, అందరికీ సరిపడా ఆహారం అందుబాటులో ఉండడం లేదు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) తాజాగా వెల్లడించిన గణాంకాలు ఈ సంక్షోభం ఎంత తీవ్రంగా మారిందో చెబుతున్నాయి. దేశంలోని 34 ప్రావిన్సుల్లో 12ప్రావిన్సులు ఇప్పుడు పిల్లల తీవ్ర పోషకాహారలోపం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్న ప్రాంతాలుగా మారాయి. ఈ ఏడాది దాదాపు 37లక్షల మంది చిన్నారులు తీవ్రమైన పోషకాహారలోపంతో బాధపడే అవకాశం ఉందని అంచనా. మరో 12 లక్షల మంది గర్భిణులు, పాలిచ్చే తల్లులు కూడా తగిన పోషకాహారం లేక ప్రమాదంలో ఉన్నారు. దశాబ్దాలుగా సాగిన యుద్ధాలు, రాజకీయ అస్థిరత, పేదరికం, నిరుద్యోగం, పెరుగుతున్న ఆహార ధరలు, తాగునీటి కొరత, వ్యాధుల వ్యాప్తి వంటి అంశాలన్నీ కలిసి అఫ్గానిస్థాన్‌ను బలహీనపరిచాయి. 2021లో అమెరికా సైన్యం ఉపసంహరణ తర్వాత తాలిబాన్ అధికారంలోకి రావడంతో అంతర్జాతీయ సహాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆరోగ్య వ్యవస్థ మరింత దెబ్బతింది. యుద్ధాలు పెద్దలు ప్రారంభిస్తారు. కానీ వాటి అత్యంత క్రూరమైన మూల్యం పిల్లలు చెల్లిస్తారు. అఫ్గానిస్థాన్‌లో ఈరోజు వినిపిస్తున్న గొప్ప అరుపు బాంబుల శబ్దం కాదు. అది ఖాళీ కడుపుతో నిద్రపోతున్న లక్షలాది పిల్లల మౌన రోదన. ఆ రోదనను ప్రపంచం ఇంకా ఎంతకాలం వినకుండా ఉండగలదన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఎందుకంటే ఆకలి ఒక్క ప్రాణాన్ని మాత్రమే తీసుకోదు.. అది ఒక తరం భవిష్యత్తునే నెమ్మదిగా కబళిస్తుంది.

# అత్యంత ప్రభావవంతమైన 2027 సెన్సెస్

(నంటూ బెనర్జీ)

స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఎనిమిదవ జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) 2027, పదహారు సంవత్సరాల విరామం తరువాత జరుగుతున్నాయి. పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్యపై దీర్ఘకాలంగా ఉన్న స్తంభనను ఇది ఎత్తివేస్తున్నందున దీనికి దేశ రాజకీయ వ్యవస్థలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 కింద అవసరమైన జనాభా అధికారిక డేటాను సెన్సెస్ నివేదిక ఇస్తుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ సీట్ల హద్దుల సర్దుబాటు (డీలిమిటేషన్) చేసేందుకు ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్‌కు సెన్సెస్ వీలుకల్పిస్తుంది. సమాఖ్య అధికార సమతులనాలను తాజాగా రూపొందించేందుకు సెన్సెస్ సహాయ పడుతుంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ చట్టం అమలు కు చట్టబద్ధత కల్పిస్తుంది. 84 రాజ్యాంగ సవరణ 2026 తర్వాత చేబట్టే తొలి సెన్సెస్ వరకు చట్టసభల్లో సీట్ల సంఖ్యపై 1971 జనాభా లెక్కలు ప్రాతిపదికగా స్తంభన విధించింది. డీలిమిటేషన్ క్రమం పునఃప్రారంభించటానికి రానున్న 2027జనాభా లెక్కలు లీగల్ ప్రాతిపదిక అవుతాయి.

సెన్సెస్ డేటా ప్రచురించిన తర్వాత అన్ని రాష్ట్రాల్లో, రాష్ట్రాల లోపల సీట్లు పునర్ సర్దుబాటు చేసేందుకు పార్లమెంటు తాజా డీలిమిటేషన్ చట్టం ఏర్పాటు చేయాలని ఆర్టికల్ 82 ఆదేశిస్తున్నది. మహిళలకు సీటు రిజర్వేషన్‌పై ఇది పెద్ద ప్రభావం చూపుతుంది. 2026 అనంతరం సెన్సెస్ తదుపరి చేబట్టే తొలి డీలిమిటేషన్‌తో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలో మహిళలకు 33శాతం సీట్లు రిజర్వేషన్ అమలును 106వ రాజ్యాంగ సవరణ నేరుగా ముడిపెట్టింది. తాజా సెన్సెస్ సమాఖ్య సమతులనాన్ని మార్చివేసి ప్రాంతీయ బలాబలాల్లో మార్పులు తెచ్చే అవకాశం ఉంది. అధిక జనాభా వృద్ధి రేటు వల్ల ఉత్తర, మధ్య భారత్ రాష్ట్రాలకు సీట్లుపెరిగి, జనాభాను స్థిరీకరించిన దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గే అవకాశముంది. ఈ మార్పుల తో పాటు తమ సవరించిన జనాభా దామాషా ప్రకారం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల సీట్ల సంఖ్యలో కూడా మార్పులు జరుగుతా యి.

కేవలం జనాభా సంఖ్యలు ప్రాతిపదికగా లోక్‌సభ సీట్లు తిరిగి కేటాయించటం వల్ల దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల ప్రాతినిధ్య బలం తగ్గుతుంది. హిందీ ప్రాంతంపై అధికంగా ఆధారపడిన ఏ జాతీయ పాలక పార్టీఅయినా మొత్తం పార్లమెంటు సీట్లలో ఎక్కువ పొందుతుంది, స్థానిక బలాలతో కూడిన దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గి వాటి రాజకీయ ప్రభావం తరుగుతుంది. అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాల్లో బలంగా ఉన్న బిజెపి డీలిమిటేషన్ వల్ల బహుశా అతిపెద్ద లబ్ధిదారు కానుంది. అయితే ఈ విన్యాసం ఉత్తర – దక్షిణ రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీ, ప్రాతినిధ్యం, సహకార ఫెడరలిజం విషయాల్లో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించవచ్చు. డీలిమిటేషన్ కసరత్తుకు ముందుగా, పెరిగే సభ్యుల సంఖ్యకు సరిపోను పార్లమెంటు కొత్త భవాన్ని సిద్ధం చేశారు. రూ.1200కోట్ల వ్యయం అంచనాతో టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ నిర్మించిన త్రిభుజాకార నాలుగు అంతస్థుల భారత పార్లమెంటు విస్తీర్ణం 64,500 చదరపు మీటర్లు. 888 మంది లోక్‌సభ సభ్యులు, 384మంది రాజ్యసభ సభ్యులకు అది జాగా కలిగిఉంది. ప్రతి సీటు ముందూ స్మార్ట్ డిజిటల్ టచ్ స్క్రీన్, పర్యావరణమిత్ర ఆకుపచ్చ కళాకృతులు, స్పీకర్ పోడియం సమీపంలో చారిత్రక సెంగోల్ ఏర్పాటు చేశారు. సంయుక్త సమావేశం కోసం లోక్‌సభ ఛాంబర్‌ను 1272 మంది సభ్యులకు సరిపడా విస్తరించవచ్చు. పాత పార్లమెంటు భవనం 543 లోక్‌సభ, 250 రాజ్యసభ సభ్యులకు సీటింగ్ కలిగి ఉంది. సంయుక్త సమావేశాలు చారిత్రకంగా 560 సీట్లున్న భవంతి సెంట్రల్ హాల్‌లో జరుగుతున్నాయి.

మొబైల్ అప్లికేషన్స్, వెబ్ పోర్టల్స్ ఉపయోగిస్తూ, పూర్తిగా డిజిటల్ పద్ధతిలో తొలిసారి నిర్వహిస్తున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో, 1931నాటి నుండీ తొలిసారి కులాలవారీ జనాభా లెక్కలు, వాటితోపాటు వారి ప్రామాణిక జనాభా పొందిక, ఆర్థిక, గృహవసతి డేటా కూడా సేకరిస్తారు. డిజిటల్ సెల్ఫ్ ఎన్యూమరేషన్ కూడా ఉంటుంది. కుల సమ్మిళిత డేటా ఎస్‌సిలు, ఎస్‌టిలకే పరిమితం కాదు, కులాల వివరాలను వివరం గా




నమోదు చేస్తారు. సంక్షేమం అందజేత, వనరుల పంపిణీ, విధాన ప్రణాళికల రూపకల్పనకు తాజా గణాంకాలు ప్రాతిపదిక అవుతాయి.

భారతదేశ గత జాతీయ సెన్సెస్ 2011లో నిర్వహించబడింది. 2021లో నిర్వహించాల్సిన సెన్సెస్ కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదాపడింది. మోదీ ప్రభుత్వం తాత్సారం వహిస్తూ దాన్ని 2027కు తీసుకువచ్చింది. 2011లో దేశ మొత్తం జనాభా 1.21 బిలియన్‌లు (121,01,93,422), అక్షరాస్యత రేటు 74.04శాతం. లింగ దామాషా 1000 మంది పురుషులకు 940మంది స్త్రీలు. 2001–2011 మధ్య పదేళ్లలో జనాభా వృద్ధిరేటు 17.64శాతం. జనాభాలో పురుషులు 51.54 శాతం, స్త్రీలు 48.46శాతం. అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్ (19 కోట్ల 98లక్షలు). సిక్కిం అతితక్కువ జనాభా రాష్ట్రం (సుమారు 6,10,000). జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 382మంది. బాలల లింగ దామాషా (0–6సంవత్సరాలు) 1000మంది పురుషులకు 919 మంది స్త్రీలు. అక్షరాస్యత రేటు పురుషులలో 82.14శాతం, మహిళల్లో 65.66శాతం. అక్షరాస్యతలో కేరళది అగ్రస్థానం కాగా బిహార్ కడపటి స్థానం. మతం రీత్యా హిందువులు 79.8శాతం, ముస్లింలు 14.23 శాతం. తొలిసారి రికార్డు చేసిన 'నో రెలిజియన్' (ఏమతం లేదు) వ్యక్తులు 28లక్షల 70వేలు.

భారత దేశ జనాభా లెక్కల సేకరణకు ఎంతో విశ్వసనీయత ఉంది. ఆపరేషనల్ పరిధిలో కొన్ని తేడాలు, లోపాలున్నప్పటికీ జాతీయ జనాభా పొందిక, వారి సామాజిక – ఆర్థిక స్థితి తెలుసుకునేందుకు అవే గీటురాయి. 6,40,000లకు పైగా గ్రామాలు, వేలాది పట్టణాలతో కూడిన ఈ సువిశాల దేశంలో ప్రతి ఇంటికీ తిరిగి సేకరించే సమాచారం పలువిధాల ప్రయోజనకరం. రాజకీయ నియోజకవర్గాల పునర్నిర్ణయం, పరిపాలనకు ఉద్దేశించిన ప్రణాళికలు, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వంటి ఇతర నమూనా ప్రాజెక్టులకు ఈ గణాంక సమాచారమే పునాది. 140 కోట్ల ప్రజల నివాసాలను చేరుకుని డేటా రికార్డు చేసేందుకు 30లక్షల మందికి పైగా ఫీల్డ్ వర్కర్స్‌ను నియమించారు.

**గమనిక :** అయితే 2026 తదుపరి చేబట్టే తొలి సెన్సెస్ ఆధారంగా నియోజకవర్గాల డీలిమిటేషన్ చేబట్టాలని రాజ్యాంగ సవరణ ఆదేశం ఉన్నప్పటికీ, మహిళా రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలనే పేరుతో నరేంద్రమోదీ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రాతిపదికపై నియోజకవర్గాల పునర్విభజనకు, రాజ్యాంగ సవరణ 50శాతం సీట్లు పెంపుదల, ఇతర చట్ట సవరణల కోసం మార్చినెలలో చేసిన ప్రయత్నానికి పార్లమెంటు ఆమోదం పొందటంలో విఫలమైంది. కొన్ని పార్టీల్లో చీలికల కారణంగా తమ మద్దతుదారుల సంఖ్య కొంత పెరిగినందున అదనపు బలాలను సమకూర్చుకుని ఆ చట్టాలు తిరిగి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొందరపడుతోంది. తమ సీట్లు దామాషా తగ్గుదలను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ఆందోళనకు పరిష్కారం కనుగొనకుండానే, ప్రభుత్వ ప్రతిపాదనలను ముందుగా చర్చించటానికి అఖిలపక్ష సమావేశం పిలవాలన్న ప్రతిపక్ష పార్టీల డిమాండ్‌ను పట్టించుకోకుండానే ప్రభుత్వం ఏకపక్ష ప్రయత్నాలు చేస్తున్నది. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు రెండు సంత్సరాల క్రితమే ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇప్పుడు డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ చట్టం అమలును జత చేసి ప్రతిపక్షాలను లొంగదీసుకోవటానికి ప్రభుత్వం చేసిన బెదిరింపు ప్రయ త్నం ఫలించకపోయినా, ప్రభుత్వం మొండిగా తిరిగి అదే ప్రయత్నం చేస్తున్నది. కేవలం హిందీ రాష్ట్రాలపై పట్టుతోనే కేంద్రంలో అధికారం చెలాయించే పరిస్థితి కల్పించే డీలిమిటేషన్ ప్రక్రియ దేశ సమగ్రతకు, భావసమైక్యతకు, ఫెడరల్ స్ఫూర్తికి కలుగజేసే హానిని అది పరిగణనలోకి తీసుకోవటంలేదు. ప్రతిపక్షాలను కూడా విశ్వాసంలోకి తీసుకుని గరిష్ట ఏకాభిప్రాయంతో ముందుకు సాగటమే ఉత్తమ మార్గం. (సం.)

# అమెరికాలో డెమొక్రటిక్ సోషలిస్టులకు ఆదరణ

అమెరికాలో నవంబర్ మధ్యంతర ఎన్నికలు వేగంగా సమీపిస్తున్నాయి. యుఎస్‌ఎ కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటీ జులై 11–12 తేదీల్లో జరిగింది. అది ఇచ్చిన పిలుపు – కాంగ్రెస్‌పై మాగా (MAGA) పట్టును బద్దలుకొట్టటానికి ఈ ఎన్నికల పోరాటంలో చేయగలిగిందంతా చేయాలి. పార్టీ సహ అధ్యక్షుడు జోయి సిమ్స్ తమ ప్రసంగంలో ఇలా అన్నారు : ''ఈ జాతీయ కమిటీ సమావేశం నవంబర్ మధ్యంతర ఎన్నికలపై కేంద్రీకరించాలి. అంతకన్నా ముఖ్యమైనదేదీ ఇప్పుడు పార్టీ ముందు, కార్మికవర్గం ముందు, అమెరికా ప్రజల ముందు లేదు. మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) శక్తులను ఓడించటం కోసం శాయశక్తులా కృషి చేయాలి. మీరు ఏమైనా చెప్పండి – అవి కార్మిక హక్కులు, పౌరహక్కు లు, మహిళల హక్కులు, ఎల్‌జిబిటిక్యు హక్కులు, పర్యావరణం, శాంతి, ప్రజాస్వామ్యం – ఏదైనా కానీండి... రాజకీయ గాలి మారుతున్నది. ఈ రోజున ఎన్నికలు జరిగితే హౌస్‌లో జిఒపి (రిపబ్లికన్ పార్టీ)ని ఓడించే అవకాశం 5శాతం ఉన్నట్లు జనరిక్ బ్యాలెట్ సూచిస్తున్నది.

చలనం ప్రజాస్వామ్యం పక్షాన ఉన్నట్లు ఇప్పటివరకు జరిగిన ప్రైమరీలు సూచిస్తున్నాయి. సెనెట్ ను రిపబ్లికన్‌ల నుంచి తీసుకోవటం కఠినమైన సవాలు కావచ్చు. అయితే న్యూయార్క్ సిటీ, కలరాడోలను డెమొక్రటిక్ సోషలిస్ట్స్ ఆఫ్ అమెరికా గెలుపొందటం కార్మికవర్గ ఓటర్లలో గాఢమైన రాడికలైజేషన్ జరుగుతున్నట్లు సూచిస్తున్నది'' అని సిమ్స్ చెప్పారు. అయితే సిద్ధాంత రీత్యా, రాజకీయంగా, కార్యక్రమం రీత్యా చేయవలసింది ఎంతో ఉందని హెచ్చరిక చేశారు.

సిపియుఎస్‌ఎ తెరచాటు నుంచి ఎన్నికల రంగంలోకి రావాలన్నది పదేపదే చెప్పేమాట. ఫిలడెల్ఫియాలో డోమ్ షన్నాన్, సీజర్ రూయిజ్ కాస్టిల్లా గెలుపొందటాన్ని ఉదహరిస్తూ, కొలంబస్, పియోరియ, కన్సాస్, బ్రూక్లిన్‌ల్లో వారు పార్టీ సభ్యులతోపాటు ఎన్నికల ప్రచారానికి సన్నద్ధమవుతున్నారని పార్టీ అధ్యక్షుడు సిమ్ చెప్పారు. 'రన్ కామ్రేడ్ రన్! ఇనుము వేడిగా ఉన్నప్పుడే మనం దెబ్బకొట్టాలి. అంటే మనం మన సొంత రంగుల కింద పోటీ చేయాలి'' అని ఆయన అన్నారు.

సిపియుఎస్‌ఎ నుంచి అనేకమంది అభ్యర్థులు గత కొద్ది సంవత్సరాల్లో వివిధ ఎన్నికల్లో కమ్యూనిటీ ఆధారిత కూటములలో భాగంగా ఎన్నికైనారు. కమ్యూనిస్టు గుర్తింపును బాహాటపరచకుండా దశాబ్దాలుగా తీసుకుంటున్న జాగ్రత్త నుంచి బయటకు రావాలి. అది పార్టీ వృద్ధిని వెనక్కు లాగుతున్నది, చురుకుదనం తగ్గిస్తున్నది, పార్టీ చొరవను చంపుతున్నదని ఆయన చెప్పారు.

2025 మార్చిలో 'యుగల్/కాటో ఇన్‌స్టిట్యూట్ సర్వే ప్రకారం 30ఏళ్లలోపు వయోజనుల్లో 62శాతం సోషలిజం కోరుకుంటున్నారని, 34శాతం కమ్యూనిజాన్ని ఇష్టపడుతున్నారని సిమ్స్ పేర్కొన్నారు. సోషలిస్టు ఉద్యమం పునరాగమనాన్ని ఇది సూచిస్తున్నదన్నారు. 'జన్ జీ లవ్స్ కమ్యూనిజం' అన్న ఒక యువ కమ్యూనిస్టు ఇన్‌స్టాగ్రాం పోస్టును ఉదహరించారు. కో–ఛైర్ రోసన్న కాంబ్రాన్ రాజకీయ సమీక్షను ముగిస్తూ, ప్రజా ఉద్యమాలు, సిపియుఎస్‌ఎ ప్రధాన పోరాటాల మధ్యలో ఉన్నాయని, వాటి పురోగతికి అవకాశాలున్నాయని చెప్పారు. 'మనం ఇతర సంఘాలు, సంస్థలతో కలిసి పనిచేస్తూనే,వాస్తవానికి మనం ఎవరో వారికి తెలిసేటట్లు చేయాలి. మన తక్షణ సర్కిల్‌కు ఆవల సంబంధాలు కలిగి ఉండటం వల్ల మనపై దాడులు జరిగినపుడు పార్టీకి మిత్రులు ఉంటారని ఆమె చెప్పారు.

### డెమొక్రటిక్ సోషలిస్టులు

న్యూయార్క్ : డెమొక్రటిక్ సోషలిస్ట్స్ ఆఫ్ అమెరికా (డిఎస్‌ఎ) ఇటీవల ''కార్మికులు మరింతకు అర్హులు'' అనే కొత్త వేదికను ఆమోదించారు. హౌస్ స్పీకర్ మైక్ జాక్సన్ దీన్ని పదేపదే ఖండిస్తూ, డెమొక్రటిక్ సోషలిస్టుల ''ఈ తాత్విక యుద్ధాన్ని ప్రపంచ చరిత్రలో మహాదేశమైన అమెరికాను కమ్యూనిజం వైపు తీసుకెళ్లే మరణమృదంగ చీకటి రహదారిలోకి'' తీసుకెళ్లకుండా నిరోధించాలని అక్కసు వెళ్లగక్కారు. ఇంకా పలువురు ఈ వేదికను 'రాజ్యాంగ వ్యతిరేకం', 'అమెరికా వ్యతిరేకం', 'అవమానకరం', 'ఖండనార్హం'గా ఖండించారు. అధ్యక్ష పదవికి బెర్నీసాండర్స్ తొలిసారి పోటీపడిన తదుపరి దశాబ్దంలో, ముఖ్యంగా న్యూయార్క్ సిటీ మేయర్‌గా జొహ్రాన్ మమ్దానీ ఎన్నికైన నాటి నుంచీ అమెరికాలో రాజకీయ చర్చ మారిన తీరును ఇది వెల్లడిస్తున్నది.

నేడు అమెరికాలో శ్రామికశక్తిలో కనీసం మూడోవంతు వారి 'ఇష్టం ప్రకారం' ఉద్యోగం చేస్తున్నారు. దీని అర్థం వారికి ఎటువంటి చట్టబద్ధ రక్షణలేదు. ఉద్యోగులకు వేతనంపై విరామ దినం ఇవ్వాలని యజమానులను లీగల్‌గా ఆదేశించని దేశం అభివృద్ధి చెందిన ప్రపంచంలో ఇదొక్కటే. వైద్య అత్యవసరాలు వైద్యబీమా ఉన్న అమెరికన్‌లను సైతం అప్పుల్లోకి నెడుతాయి. కాలేజీ చదువుకు వెళ్లటమంటే విద్యారుణంతో అప్పులపాలు కావటమే. ఉద్యోగ మార్కెట్ మారటం అంటే తక్కువ వేతనాలతో కూడిన మధ్యస్థాయి ఉద్యోగాలు పొందటమే. పిల్లల పెంపకం బహుఖర్చుతో కూడినదైనందున అనేకమంది దంపతులు పిల్లలు వద్దనుకుంటారు లేదా ఎక్కువ పిల్లల్ని కోరుకోరు. అమెరికన్‌లలో చాలామందికి సొంత ఇల్లు లేదు, ఆ సంఖ్య పెరుగుతోంది. దాంతో అద్దె పెరుగుదల కొనసాగుతోంది. ''వర్కర్స్ మరింతకు అర్హులు'' వేదిక ప్రకటించిన అనేక చర్యలు ఈ సమస్యలను నేరుగా ప్రస్తావిస్తున్నాయి. కార్మిక అనుకూల సంస్కరణలు సాధించటాన్ని కష్టతరం చేస్తున్న రాజకీయ వ్యవస్థలోని పలు అంశాలను కూడా డిఎస్‌ఎ వేదిక విమర్శిస్తున్నది. సోషలిజం నిర్మిస్తున్న సోవియట్ యూనియన్ కూలిపోయిన అనంతరం, పెట్టుబడిదారీవిధానం అంతాన్ని కోరుకునేవారుకూడా సోషలిజం భావనను ముందుకు తీసుకెళ్లటంలో ఇబ్బంది పడుతున్నారు.

### డెమొక్రటిక్ పార్టీ నైరాశ్యం

వైట్ హౌస్‌ను డోనాల్డ్ ట్రంప్‌కు రెండవసారి అప్పగించిన తర్వాత డెమొక్రాట్లు ఎప్పటివలె రెండేళ్లుగా సాకులు వెదకటం, ఇతరులను నిందించటంలోనే ఉన్నారు. కాలేజీ క్యాంపస్‌లో ఉన్న ప్రగతిశీల లెఫ్ట్, లాభరహిత గ్రూపులు మితవాదానికి వ్యతిరేకంగా తమవంతు కృషి చేస్తున్నారు. బెర్నీ సాండర్స్, ఆయన వెనుకనున్న ఉద్యమం డెమొక్రటిక్ రాజకీయాలు ముందుకు తీసుకెళ్లే మార్గాలు చూపుతున్నాయి. విభజనవాద, అస్తిత్వవాద రాజకీయాలు, ఇతరులను నిందించే రాజకీయాలు పక్కనబెట్టి ప్రజల జీవన సమస్యలను ముందు పెట్టాలని కోరుతున్నారు. అయితే వ్యవస్థాగత డెమొక్రాట్లు వారిని జాత్యహంకారులుగా, సెక్సీయిస్ట్ 'బెర్నీ బ్రదర్స్'గా నిందిస్తున్నారు. డెమొక్రటిక్ పార్టీ అధికారం కొరకు అతివాదులు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారు. న్యూయార్క్‌లో ఇటీవల కాలం లో సోషలిస్టులు అనేక పదవులకు ఎన్నికైనారు. అలెగ్జాండ్రియా ఒకాసియో–కోర్టెజ్, జొహ్రాన్ మమ్దానీ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకులుగా ఆవిర్భవించారు.

న్యూయార్క్ మేయర్‌గా గత సంవత్సరం జొహ్రాన్ మమ్దానీ ఎన్నిక, ఏడునెలల తర్వాత స్థిరపడిన అభ్యర్థులపై మరికొందరు సోషలిస్టుల ఎన్నికతో డెమొక్రటిక్ ఓటర్లలో ఏదో మార్పు జరుగుతున్నట్లు వెల్లడైంది. మిచిగన్ నుంచి సెనేట్ సీటుకోసం జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ఇజ్రాయెల్ లాబీ బలపరిచిన, ధనం వెచ్చించిన హాలే స్టీవెన్స్‌పై వామపక్ష డెమొక్రాట్ అబ్దుల్ ఎల్–సయీద్ విజయం గత విజయాలకన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. అతను రాజకీయాలకు కొత్త, మహిళలకు సంబంధించి పలు ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా ఓటర్లు మార్పుకు ఓటు చేశారు. బయటివారు ధనం వెచ్చించటంలో శ్రీమతి స్టీవెన్స్ 9–1 ఆధిక్యతలో ఉన్నప్పటికీ స్వల్పమెజారిటీతో అయినా సయీద్ గెలుపొందటం నవంబర్ ఎన్నికల పోరాటానికి సవాలు విసురుతున్నది. సెనేట్‌లో ఇది రిపబ్లికన్ సీటు. ఇది ట్రంప్ రెండు సార్లు గెలుచుకున్న రాష్ట్రం. 2024 ఎన్నికల్లో సోషలిస్టు అభ్యర్థి జమాల్ బౌమన్ ప్రత్యర్థి డబ్బు దెబ్బకు ఓడిపోయారు. ప్రముఖ డెమొక్రటిక్ పార్టీ నాయకులు చాలామంది ప్రత్యక్షంగా, పరోక్షంగా స్టీవెన్స్‌ను బలపరిచినా ఎల్–సయీద్ విజేత కావటం పెద్ద విశేషం. ఎల్–సయీద్ అభ్యర్థిత్వానికి చరిత్ర సృష్టించే స్వభావం ఉంది. అతను అరబ్ అమెరికన్. ఇస్లాం ఫోబియా, అరబ్ వ్యతిరేక జాత్యహంకారం పెచ్చరిల్లుతున్న సమయంలో సయీద్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నిక కాగలిగితే అమెరికా సెనేట్‌లో అతను తొలి ముస్లిం అవుతాడు. రిపబ్లికన్లు జాత్యహంకారం రెచ్చగొట్టేందుకుగాను ప్రస్తావన మాత్రంగా సయీద్ ముస్లిం మూలాన్ని ప్రచారంలో పెడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపించే కొలదీ రెండు ప్రచారాలు బలంగా వినబడతాయి. ఒకటి, 'వామపక్షవాదుల ఓటమి తథ్యం'. రెండు, 'ప్రత్యర్థులు పిచ్చిగా డబ్బు వెదజల్లుతారు'. అయితే సయీద్ ప్రైమరీ ఎన్నిక కొన్నిసార్లు డబ్బు పనిచేయదని రుజువు చేసింది.

## రైళ్లు రద్దు చేసినా..
# ఢిల్లీ దద్దరిల్లడం పక్కా




- నల్సార్ విద్యార్థులపై చర్య అప్రజాస్వామికం
- సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ
- వరంగల్‌లో ఘనంగా ముగిసిన సిపిఐ పాదయాత్ర

**ప్రజాపక్షం/వరంగల్ :** మండిపోతున్న అధిక ధరలు తగ్గించాలని, యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, రైతులకు చట్టబద్ధ కనీస మద్దతు ధర ఇవ్వాలని చెప్పి, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని చెప్పి డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీల మైదానంలో తలపెట్టిన ధర్నాకు, కేరళ రాష్ట్ర సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక రైలును డబ్బులు చెల్లించి ఏర్పాటు చేసుకొని సిద్ధమవుతున్న తరుణంలో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గిన రైల్వే శాఖ సిపిఐకి కేటాయించిన ప్రత్యేక రైలును రద్దు చేయడం దారుణమని బిజెపి ఎన్ని కుట్రలు చేసిన సెప్టెంబర్ 1న ఢిల్లీలో ఎర్రజెండాలతో దద్దరిల్లడం ఖాయమని డాక్టర్ కె.నారాయణ అన్నారు. గత వారం రోజుల పాటు వరంగల్ జిల్లావ్యాప్తంగా కొనసాగిన సిపిఐ పాదయాత్ర శుక్రవారం వరంగల్ శివనగర్‌లో ముగిసింది. ఈ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి ముగింపు బహిరంగ సభ నిర్వహించారు. తొలుత ఖమ్మం రోడ్డులోని ఏకశిలా నగర్ నుండి శివనగర వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎస్‌కె బాష్ మియా అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ నల్సార్ విద్యార్థులపై చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి బెదిరింపులకు తావులేదని అన్నారు. నల్సార్ లా యూనివర్శిటీ స్నాతకోత్సవానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించవద్దని పేర్కొంటూ ఆ వర్సిటీ విద్యార్థులు వీసీకి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. వారిపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్ర చర్యలు చేపట్టిందని అన్నారు. 2026 బ్యాచ్‌కు చెందిన నల్సార్ న్యాయశాస్త్ర పట్టభద్రులను ఎవరినీ లాయర్లుగా నమోదు చేసుకోవద్దని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు గురువారం ఆదేశాలు జారీ చేసిందని, ఇది అప్రజాస్వామికం అన్నారు. కేవలం అభిప్రాయాన్ని వ్యక్తపరిచినంత మాత్రాన 2026 బ్యాచ్‌కు చెందిన నల్సార్ న్యాయశాస్త్ర పట్టభద్రులందరినీ లాయర్లుగా నమోదు చేసుకోవద్దని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) ఆదేశాలు జారీ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ వీరులు, అయోధ్య రామ మందిర కానుకల దొంగలు బిజెపి నాయకులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు టి వెంకట్రాములు, మేకల రవి, పంజాల రమేష్, వల్లి ఉల్లా ఖాద్రి, జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, గన్నారపు రమేష్, సంగీ ఏలేందర్, కందిక చేన్నకెశవులు, బుస్స రవీందర్, వీరగోని శంకరయ్య, జిల్లా సమితి సభ్యులు దామేర కృష్ణ, ఆరెల్లి రవి, తాళ్ళపల్లి రహేళ, ఓర్సు రాజు, యండి అక్బర్ పాషా, చింతకింది కమారస్వామి, పరికిరాల రమేష్, సుంకరి భవాని, తాళ్లపల్లి జాన్ పాల్, సాంబమూర్తి, చిట్యాల సువర్ణ, చిరంజీవి, శ్వేత, జన్ను, రాజు, రాచర్ల రాజేందర్, సఫినా, రాజాలు, సునీత, శాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఏమున్నది గర్వకారణం..
# దేశ సంపదను దోచిపెట్టడం తప్పు!

- నీట్ చోరీ.. రామాలయం చోరీ.. కార్పొరేట్ చోరీ
- నరేంద్ర మోదీ పాలనకు చరమగీతం పలికేది కమ్యూనిస్టులే
- ముగిసిన సిపిఐ జనచైతన్య ప్రచార యాత్ర ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** దేశంలో బిజెపి ప్రభుత్వం చోరీల పాలన చేస్తోందని, దేశానికి వచ్చిన గర్వకారణం ఏమీ లేదనది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6న ప్రారంభమైన సిపిఐ జనచైతన్య ప్రచార యాత్ర ఎనిమిది రోజులపాటు నియోజకవర్గంలో సుదీర్ఘంగా నిర్వహించి అనంతరం శుక్రవారం ముగింపు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి అధ్యక్షత జరిగిన ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని వ్యవస్థలను బిజెపి నరేంద్ర మోదీ చోరీ చేస్తోందని, నీట్ ఎగ్జాం లీక్ చేసి విద్యార్థుల మేధస్సును చోరీ చేసిందని, విద్యారంగాన్ని వారి చేతుల్లోకి తీసుకుని వారికి అనుకూలమైన వారికి నీట్ పేపర్లు అమ్ముకుంటున్నారని, అందుకే కాక్‌రోచ్ ఉద్యమం పుట్టుకొచ్చిందని, రామాలయంలో భక్తుల డబ్బులు చోరీ చేసి రామునికే ద్రోహం చేసిందని, మరోవైపు కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తూ మోదీ పాలనలో శ్రీరాముని భక్తులం అని చెప్పుకునే బిజెపి నరేంద్ర మోదీ పాలనలో శ్రీరామునికి రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మోదీ పాలనలో ప్రభుత్వ సంస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఏమున్నది మోదీ పాలనలో గర్వకారణ అంబానీ అదానీ కార్పోరేట్ ఆధిపత్య తప్ప, ఏమున్నది గర్వకారణం 90శాతం సంపద 100మంది చేతుల్లోకి పోతే ఏమున్నది గర్వకారణం కేంద్రంలోని మోదీ పాలనలో అని వివరిస్తూ ఇక మోదీ పాలనకు కమ్యూనిస్టులే చరమగీతం పాడుతారని కోనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఇక బిజెపి రోజులు లెక్క పెట్టుకోవాలని మోదీకి శంకరగిరి మాన్యాలు తప్పవని అన్నారు. మొన్న రైతులు నిన్న విద్యార్థులే మోదీకి బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో కమ్యూనిస్టులు నరేంద్ర మోడీకి బుద్ధి చెప్తారని అందుకోసం మార్పురావాలి అనే నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర చేస్తోందని, సెప్టెంబర్ 1న ఢిల్లీలో సిపిఐ గర్జించబోతోందని బిజెపికి ఇక ఓటమి తథ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన సవ్యంగా చేయాలని ప్రజలకు అన్యాయం చేస్తే ఒకవైపు మద్దతిస్తూనే మరోవైపు పోరాడుతామని ప్రజలకు ఎవరు అన్యాయం చేసిన సిపిఐ ఊరుకోదని తస్మాత్ జాగ్రత్త అని ఒక వైపు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పాలన జాగ్రత్త అని అన్నారు. సెప్టెంబరు ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇక బిజెపి పాలన అంతం కాక తప్పదని హెచ్చరించారు. ఈ ముగింపు సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, సిపిఐ నేతలు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న, తండా సందీప్, వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్, చొప్పరి శేఖర్, బైస స్వామి, మాలోత్ రవీందర్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, కేదాసు రమేష్, భానోత్ లింగ్య నాయక్, ఎండి మహమూద్, జలగం ప్రవీణ్, కూరాకుల పాల్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో
# మోదీ పతనం ఖాయం



- ప్రజాస్వామ్యం, లౌకిక, రాజ్యాంగ విలువల పునరుద్ధరణ కోసం సెప్టెంబర్ 1న ఢిల్లీ నడిబొడ్డులో సిపిఐ బహిరంగ సభ
- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో దేశప్రజానీకం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వారి గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సిపిఐ జన చైతన్య పాదయాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ దేశంలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత మోడీ సర్కార్ విధానాలపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, మోదీ సర్కార్ తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా గొప్ప రైతు ఉద్యమంతో మోదీ సర్కార్ రైతు చట్టాలు వెనక్కి తీసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అదేవిధంగా మొన్న ఢిల్లీలో విద్యార్థులు నిర్వహించిన జెన్‌జీ ఉద్యమం సక్సెస్ అయిందని, నీట్ ప్రశ్నపత్రాల లీకేజ్ వ్యవహారంలో సంబంధిత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కూడా దేశ ప్రజల విజయమని వారు అభివర్ణించారు. యూపిఎ I గవర్నమెంట్‌లో కమ్యూనిస్టుల మద్దతుతో రూపొందించిన జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, ఆటవీ హక్కుల చట్టాలు ప్రజలకు ఉపయోగపడే చట్టాలు కానీ, 2025లో మోడీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో ఈ విబి జి రామ్ జి అనే పథకాన్ని తీసుకొస్తూ రాష్ట్రాలు కూడా 40%శాతం నిధులు భరించాలని నిబంధనలు పెట్టి ఆ చట్టాన్ని నిర్వీరం చేయడానికే అని వారు ఘాటుగా విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల్లో వారికి ఓట్లు కావాలి, సీట్లు కావాలి కానీ ఈ ప్రాంత అభివృద్ధిలో కేంద్ర భాగస్వామ్యం లేకుండా చేస్తున్నారని వారు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తానని 2014 ఎన్నికల ముందు పాలమూరు సాక్షిగా ప్రకటించి, ఇప్పుడు న్యాయ సమస్యలు ఉన్నాయనే నెపంతో జాతీయ హోదా ఇవ్వకుండా, నిధులు కేటాయించకుండా తాత్సారం చేస్తుందని వారు కేంద్ర ప్రభుత్వ విధానాలపై దుయ్యబట్టారు. ఢిల్లీ ఉద్యమంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పందిస్తూ నిరసనలు ప్రజాస్వామ్య హక్కు అని చెపుతూనే, మరోపక్క బిజెపి విద్యార్థులపై నిర్బంధాలు అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు ఆరోపించారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు జన చైతన్య పాదయాత్రలు నిర్వహించామని, రాజ్యాంగ విలువల పునరుద్ధరణ కోసం సెప్టెంబర్ 1న ఢిల్లీ నడిబొడ్డులో సిపిఐ ఆధ్వర్యంలో జరిగే మహా ర్యాలీ, గొప్ప బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ప్రజానీకాన్ని సమీకరించి నిర్వహిస్తున్నారని వారు అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనరసింహ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి బి.పరమేశ్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్, రాము, కృష్ణ యాదవ్, గోవర్ధన్, అల్వాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శంకర్ నాయక్, భాష, మహేష్, సత్యనారాయణ రెడ్డి, భార్గవి, ఆంజనేయులు, ఇందిరా, సువర్ణ, జంగయ్య, దేవానందు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, శ్రీను, లక్ష్మణ్, కోటకథ నరసింహా, గంటల శీను, అంజమ్మ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తప్పితే సహించేది లేదు

- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తాం
- హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తాం : టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరైనా సరే పార్టీ క్రమశిక్షణను తప్పి బహిరంగంగా మాట్లాడితే సహించేదిలేదని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని, ఇప్పటికే ఈ అంశం హైకమాండ్ దృష్టిలో ఉందని ఆయన తెలిపారు. రాజగోపాల్ రెడ్డి తనకు మంచి మిత్రుడేనని, ఆయన ఆవేదనను అర్థం చేసుకున్నామని, అయితే పార్టీ క్రమశిక్షణ విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్‌లో నామినేటెడ్ చైర్మన్ పదవుల భర్తీలో సమర్థతకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. పాతవారికి 60 శాతం, కొత్తవారికి 40 శాతం పదవులు దక్కేలా కసరత్తు జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీయే మొదటి ప్రాధాన్యత అని, ఎవరైనా పార్టీ క్రమశిక్షణను దాటి మాట్లాడితే ఉపేక్షించేదిలేదని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతాయని, ప్రభుత్వ ప్రధాన నిర్ణయాల్లో పార్టీ పాత్ర కూడా ఉంటుందని ఆయన చెప్పారు.

**రాష్ట్ర అప్పుల పాపం కెసిఆర్‌దే...** రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. 2018 నుంచి అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సిఎం రిలీఫ్ ఫండ్ విడుదల జరుగుతున్నదని తెలిపారు. కెసిఆర్ హయాంలో చేసిన అప్పుల ప్రభావాన్ని మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్**

NIT No. 17/DB/EE-II/Bowenpally Circle/MMC/2026-27 తేది: 12.08.2026

**పని పేరు:** 1. కమ్యూనిటీ హాల్ పనులు (ఎస్‌డిఎఫ్ స్కీమ్ క్రింద) - 4 పనులు, **అంచనా విలువ :** రూ.128.30లక్షలు, **ప్రారంభ తేది & సమయం:** 14.08.2026 సా.4:00గం.లకు, **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 21.08.2026 సా.4:00గం.ల వరకు, ఇఇ **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-3, ఎంఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-3, ఎంఎంసి.

DIPR R.O. No. : 7935-PP/CL/ADVT/2026-27, Date: 14-08-2026

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్**

టెండర్ల ఆహ్వాన ప్రకటన

Lr.No: EE-III/GWMC/CTN/09/e-proc/2026-27, తేదీ: 14-08-2026

వివిధ నిధుల కింద **రూ.3.60లక్షల** విలువైన (05) పనుల కోసం, ఆన్‌లైన్ టెండర్ ప్లాట్‌ఫారం "tender.telangana.gov.in" ద్వారా నమోదిత కాంట్రాక్టర్లు / ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ ప్రక్రియ షెడ్యూల్

**పునఃప్రకటించిన పనులు** :: 05 పనులు, రూ. 3.60 లక్షలు, **డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ** :: 17-08-2026 ఉ.11.00 గం.ల నుండి, **డౌన్‌లోడ్ చివరి తేదీ** :: 19-08-2026 సా.4.00 గం.ల వరకు, **బిడ్ల (సాంకేతిక) ప్రారంభం** :: 19-08-2026 సా.4.30 గం.లకు.

మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.inలో చూడవచ్చు. డౌన్‌లోడ్ ప్రక్రియ 17-08-2026 ఉ.11.00 గం.ల నుండి ప్రారంభమవుతుంది. **సంప్రదించవలసిన వివరాలు:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నక్కలగుట్ట సర్కిల్, GWMC. సెల్ నం. 9100900774. ఇమెయిల్: ee3gwmc@gmail.com

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్

DIPR R.O. No. : 7957-PP/CL/ADVT/2026-27, Date: 14-08-2026

**GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

సూపరింటెండింగ్ ఇంజనీర్ (SWM&Tr)

"Notice Inviting Sealed Quotations" No. 01/SE(SWM)/GHMC/2026-27, Date: 13.08.2026

| క్ర.సం. | పని పరిధి | కొటేషన్ల స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం | | కార్యాలయ పేరు & చిరునామా, సెల్ నెం. |
|---|---|---|---|---|
| 1 | 8 అంగుళాలు, 1 అడుగు మరియు 1.5 అడుగుల పరిమాణంలో పర్యావరణ అనుకూల మట్టి గణేశ విగ్రహాల సరఫరా కోసం సీల్ కొటేషన్ల ఆహ్వానం. | నోటిఫికేషన్ విడుదల | 14/08/2026 @ 10.30 AM | మరిన్ని వివరాలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (SWM&Tr), జిహెచ్ఎంసి, 4వ అంతస్తు, జిహెచ్ఎంసి ఆఫీస్ కాంప్లెక్స్, ట్యాంక్‌బండ్, హైదరాబాద్ నుండి పొందవచ్చు. ఇమెయిల్ ఐడి: eeswmc@gmail.com సంప్రదించవలసిన నెం. 8179221424 |
| | | కొటేషన్ల సమర్పణకు ఆఖరి తేదీ | 20/08/2026 @3.00 PM | |
| | | సీల్ కవర్ కొటేషన్ల ప్రారంభం | 20/08/2026 @3.30 PM | |

మరిన్ని వివరాలకు @ http://www.ghmc.gov.inలో చూడవచ్చు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (SWM&Tr), జిహెచ్ఎంసి

DIPR R.O. No. : 7916-PP/CL/ADVT/2026-27, Date: 14-08-2026

**GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

NIT No. Q8/EE/Cir-40/Engg/SBZ/GHMC-2026-27 తేది: 14.08.2026

| క్ర.సం. | క్రింద పేర్కొన్న అంశాలకు సంబంధించి తయారీదారులు, ఫ్యాబ్రికేటర్లు, సంబంధిత సంస్థలు, డీలర్లు మరియు ఏజెన్సీల నుండి కొటేషన్లు ఆహ్వానించబడుతున్నాయి. | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్, ప్రారంభ తేది / బిడ్ సమర్పణకు ఆఖరి తేదీ & సమయం | కార్యాలయ పేరు & చిరునామా, సెల్ నెం. |
|---|---|---|---|
| 1 | GHMC, SBZ పరిధిలోని కవాడిగూడ సర్కిల్-40లో, జాబితాలో పేర్కొన్న నాన్-SSR (Non-SSR) అంశాలకు సంబంధించి కొటేషన్లు ఆహ్వానించబడుతున్నాయి. | 17.08.2026 11:00 AM<br>19.08.2026 3:00 PM | సీల్ చేసిన కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం (డివిజన్-40, GHMC, 3వ అంతస్తు, కవాడిగూడ సర్కిల్-40 కార్యాలయం, దోమల్‌గూడ మీ-సేవ దగ్గర) వద్ద 19.08.2026న మధ్యాహ్నం 3:00 గంటలలోపు లేదా అంతకు ముందే సమర్పించవచ్చు. సెల్: 7995007437. |

పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు నిర్దేశాలను GHMC వెబ్‌సైట్ (https://ghmc.gov.in/) నుండి పొందవచ్చు.

టు, నోటీసు బోర్డు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నం. 40, GHMC.

DIPR R.O. No. : 7965-PP/CL/ADVT/2026-27, Date: 14-08-2026

# సీమాంధ్ర నేతల కనుసన్నల్లో పాలన

- సంచలన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గురువారం చేసిన వ్యాఖ్యలు సంచలనం రెకిత్తిస్తున్నాయి. స్వపక్షంలో విపక్షంగా ఆయన తీరు ఉండడంతో కాంగ్రెస్ నాయకులు అయోమయంలో పడ్డారు. ఫైర్ బ్రాండ్‌గా తెలంగాణలో పేరున్న రాజగోపాల్‌రెడ్డి గత కొన్ని రోజులుగా పరోక్షంగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తూ, ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలపై స్పష్టతనిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా.. ప్రభుత్వాన్ని ఎక్కడా విమర్శించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన వచ్చింది కదా... ప్రజాపాలనలో తెలంగాణ ఉద్యమకారులను, ఏళ్ళ తరబడి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న నాయకులకు సరైన గౌరవం దక్కడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీమాంధ్ర పాలకుల, మీడియా చెప్పుచేతుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీగానీ, ప్రభుత్వాన్ని గానీ నడపొద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమం నడిచిందే.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం గుర్తు చేశారు. అదే ఆత్మగౌరవాన్ని నిలుపుకునేలా ప్రజాపాలన జరగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితది. ఇతర పార్టీ నుండి వారి అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారినే అణచివేస్తాం, అగౌరవపరుస్తాం, అవమానిస్తాం అనేది మంచి పద్ధతి కాదు అని చెప్పానని తెలిపారు.

# ‘జాతీయ ఉపాధ్యాయ పురస్కారం 2026’కు ఆరుగురు ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ‘జాతీయ ఉపాధ్యాయ పురస్కారం 2026’ అందుకున్న రాష్ట్ర ఉపాధ్యాయులను పాఠశాల విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ అభినందించారు. గూగుల్ మీట్ వర్చువల్ మోడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ఫైనల్ ఇంటర్వ్యూకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆరుగురు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఇంటర్వ్యూ చేశారు. **ఉపాధ్యాయులు:** స్కూల్ అసిస్టెంట్ ధర్మపురి వెంకటేశ్వర్లు (జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్, జంకాపూర్, కుమురంభీంఆసిఫాబాద్), హెడ్‌మాస్టర్ షేక్ తజ్ బాబు (జెడ్పీ హైస్కూల్, దర్గా హుస్సేన్ షావలి, రాయిదుర్గ్ మండలం, రంగారెడ్డి జిల్లా), ఉపాధ్యాయురాలు పెండోటా రూపా రాణి(తెలంగాణ. ఇన్నోవేటివ్ గణిత బోధన, ఐసిటి), సెకండరీ గ్రేడ్ టీచర్ బొంపెల్లి భవాని(ఎం.పి.పి.ఎస్.గర్ల్స్, గంధారి, కామారెడ్డి జిల్లా), సెకండరీ గ్రేడ్ టీచర్ మాదరి ఎల్లన్న (ఎం.పి.పి.ఎస్.వనలపహాడ్, భైంసా, నిర్మల్ జిల్లా), హెచ్‌టీచర్ చందూరిరాజిరెడ్డి (ఎం.పి.పి.ఎస్. గుల్లకోట, ఎండపల్లి మండలం, జగిత్యాల జిల్లా).





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు,ప్లేట్లు పంపిణీ

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, శ్రీ చిట్కుల లక్ష్మి రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్లేట్స్, క్రీడా దుస్తులు,ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ పంజా బిక్షపతి ముదిరాజ్,పాలకవర్గ సభ్యులు,మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు చిట్కుల వెంకట్ రెడ్డి, రంగు గణేష్, తప్పెడ శ్రీనివాస్, వెంకటేష్, ఎరుకల నరసింహులు, మేడ్చల్ రామస్వామి, సర్వింగ్ గౌడ్, చంద్రయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు విద్యార్థులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించి వారిని వ్యాధి నుంచి దూరం చేయడానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి లయన్స్ క్లబ్ స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పరంగా బాధితులను గుర్తించి మందులు ఇవ్వడంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000 అందజేస్తున్నట్లు తెలిపారు. దీనికితోడు ఎన్‌జిఓలు, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందజేయడం వల్ల రోగుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఇతర వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, సీహెచ్‌వోలు నాందేవ్, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, క్షయ వ్యాధి సమన్వయకర్త సురేందర్, సాయిరెడ్డి, ఎస్‌టీఎస్‌లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో సురక్షిత ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



**ప్రజాపక్షం/వాంకిడి :** ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యంలో 108 అంబులెన్స్ లోనే గర్భిణి సురక్షితంగా ప్రసవించింది. వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన సేండే స్వరూపకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిబ్బంది బాధితురాలిని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో అంబులెన్స్‌ను రోడ్డుపక్కన నిలిపి అత్యవసర పరిస్థితుల్లో ఈఎంటీ ప్రవీణ్ యాదవ్ చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున ఆమె రెండో కాన్పులో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం తర్వాత తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ ప్రవీణ్ యాదవ్, పైలట్ రమేష్ తెలిపారు. అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సురక్షిత ప్రసవం చేయించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అప్రమత్తంగా వ్యవహరించి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడిన సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## వన్యప్రాణుల రక్షణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్ ఎఫ్ఆర్ఓ గోవింద్ చంద్ సర్దార్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వన్యప్రాణులు, అడవుల రక్షణ కోసం అటవీ శాఖ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సామూహిక గస్తీ నిర్వహించాలని ఆసిఫాబాద్ ఎఫ్ఆర్ఓ గోవింద్ చంద్ సర్దార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అక్రమ కలప రవాణా, విద్యుత్ ఉచ్చులు, వేటకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వేట సమాచారాన్ని ప్రజలు వెంటనే అధికారులకు అందించి సహకరించాలన్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ తీగలు తగిలి ఎఫ్‌బీఓ బానోతు నవీన్ మృతి చెందడం బాధాకరమంటూ సిబ్బందితో కలిసి సంతాపం తెలిపి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లాలో ప్రస్తుతం 2,403 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తెలిపారు. ఇందులో మార్క్ ఫెడ్ వద్ద 1,855 మెట్రిక్ టన్నులు, రిటైలర్ల వద్ద 548 మెట్రిక్ టన్నులు ఉన్నాయని వెల్లడించారు. ఆగస్టు 7 నుంచి రైతులు ఎఫ్ ఎస్ ఎస్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు యాప్ వినియోగంపై రిటైలర్ కేంద్రాల వాలంటీర్లు, రైతు వేదికల ఎఈఓ లు అవగాహన కల్పిస్తున్నారని, యాప్ వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి సహాయం అందిస్తున్నామని దేవ్ కుమార్ పేర్కొన్నారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి , నిర్మలా జగ్గారెడ్డి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డిలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించేందకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,దామోధర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతి రోజు సమీక్షిస్తున్నానని చెప్పారు. సంగారెడ్డి ఐబి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,మాజీ ప్రదాన మంత్రులు ,జవహార్‌లాల్ నెహ్రూ ,రాజకీగాంధీ ల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సిఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల అంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ ,నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్ ,షఫీ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా...

# సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/బోథ్ :** సిపిఐ జాతీయ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రల్లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలో బోథ్ సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ లింగంపెల్లి నరేష్ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కామ్రేడ్ ఎస్.విలాస్, సిపిఐ ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిర్ర దేవేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ భారతల గోవర్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలు బోథ్ మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో పాదయాత్ర నిర్వహిస్తూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక, విద్యార్థి, యువత, మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు బోథ్ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

**బి.జె.పి.హామీలను నెరవేర్చాలి:** కామ్రేడ్ ఎస్. విలాస్ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ఎస్. విలాస్ మాట్లాడుతూ, 2014 ఎన్నికల సమయంలో బి. జె.పి. ఇచ్చిన హామీలను నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. జిల్లా నాయకులు కళ్లేపల్లి గంగయ్య, ఎం.డి. మున్సిప్, ఏ.ఐ.టీ.యూ.సి. జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, సి.పి.ఐ.బోథ్ నియోజకవర్గ మండల నాయకులు ఎం.ఆర్. రెడ్డి,హైమద్, ఎస్.భోజా రెడ్డి, ఒడిశెలా భోజన్న, కె. మహేందర్, కె.రవి ఆశన్న,బాబు,ప్రసాద్, రవి,ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే లక్ష్యంగా బాసర ఎత్తిపోతల కమిటీ ఏర్పాటు

ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ప్రజాపక్షం/ముథోల్ :** బాసర ఎత్తిపోతల పథకం పరిధిలోని రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు,సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ముథోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ముఖ్య మార్గదర్శకత్వంలోప్రత్యేకంగా బాసర ఎత్తిపోతల కమిటీని ఏర్పాటు చేశారు.ఈ నూతన కమిటీ చైర్మన్‌గా పోగుల రాజేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా MD అస్గర్, వైస్ చైర్మన్‌గా నానం విజయ్,కోశాధికారిగా శ్రీగుసుల రాజు బాధ్యతలు చేపట్టనున్నారు.వీరితో పాటు పథకం పరిధిలోని మరికొందరు ప్రతినిధులు కమిటీలో భాగస్వాములై, ఎత్తిపోతల పథకం అభివృద్ధి మరియు రైతుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయనున్నారు.ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతీ రైతుకూ సాగునీరు సక్రమంగా అందేలా చూడటం, నీటి పంపిణీలో సరైన సమన్వయం పాటించడం,కాలువల నిరంతర నిర్వహణ,మరమ్మతులు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ఈ



కమిటీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది.రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రతి రైతుకూ సమానంగా సాగునీరు అందేలా చర్యలు చేపడుతూ,ఎత్తిపోతల పథకం సజావుగా కొనసాగేందుకు కమిటీ పనిచేస్తుంది.ఎమ్మెల్యేపవర్ రామారావు పటేల్ అండదండలతో, చైర్మన్ పోగుల రాజేశ్వర్ నేతృత్వంలో కమిటీ రైతుల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగనుంది.

## జడ్‌పి పాఠశాలలో తీవ్ర నీటి సమస్య

అధికారుల తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిఎం శ్రీ పథకం కింద నల్లాలు, నీటి సౌకర్యం కోసం లక్షలాది రూపాయల నిధులు ఖర్చు చేసినప్పటికీ అవి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నల్లాలు పనిచేయకపోవడంతో బాలబాలికలు మరుగుదొడ్లకు వెళ్లేందుకు చేతిపంపు (బోరింగ్) వద్ద నుంచి బకెట్లతో నీరు మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించాలని, పిఎం శ్రీ నిధుల వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నేడు అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు లబ్ధిదారులకు ముఖ్య అందించనున్న కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడిడ కన్వెన్షన్ హాల్‌ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్దసంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రేనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్‌డీఓ సాయన్న, సివిల్ సప్లయి డిఎం ప్రవీన్ తదితరులున్నారు.

## జిజిహెచ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆస్పత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. అనేకచోట్ల డ్రైనేజీ పైపులైన్ల లీకేజీలుండటం, ఆస్పత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండటం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదముంటుందన్నారు. ఆస్పత్రిలోపలి భాగంతో పాటు బయట ప్రాంగణంలోనూ ఏ ఒక్కచోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఓపెన్ డ్రైనేజీలపై పైకప్పు నిర్మించాలని, మురుగుజలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, అధికారులున్నారు.

# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

తక్షణమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్

బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం

**ప్రజాపక్షం/నిర్మల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదనే తీవ్ర భయంతో ముఖ్యమంత్రి, మంత్రులు "దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని బిజెఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలనను పూర్తిగా పక్కనబెట్టి అవినీతి మాయంలో కూరుకుపోయిన ఈ ప్రభుత్వం,నేడు నిర్వహిస్తున్న క్యాబినెట్ సమావేశం కేవలం దోచుకున్న డబ్బుల పంపిణీ కోసమేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన సహచర మంత్రులపై వస్తున్న తీవ్ర అవినీతి ఆరోపణలపై ఈ రోజు క్యాబినెట్ మీటింగ్‌లో మిగతా మంత్రులు ధైర్యంగా నిలదీయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు, జిల్లా మరియు మండలపరిషత్‌లు, జిహెచ్ఎంసి ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే వాయిదా వేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న కీలక శాఖల్లో వసూళ్లు, కమిషన్ల ఆరోపణలు తీవ్రస్థాయికి చేరాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ అనే కంపెనీకి సుమారు 200 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేవలం 7 కోట్లకే ఎలా కేటాయించారో సిఎం రేవంత్ రెడ్డి వెంటనే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్లు గంజి రాజు,శ్రీరామోజీ నరేష్,అర్జున్,ఈశ్వర్,సాత్విక్ పాల్గొన్నారు.



## దేవాపూర్ గ్రామంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ప్రజాపక్షం/తలమడుగు :** మండలంలోని దేవాపూర్ గ్రామంలో శుక్రవారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని, వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోరండ్ల సంతోష్, ఉపసర్పంచ్ మేకల శ్రీరామ్, శానం శ్రీనివాస్, అడెపు శ్రీనివాస్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో పురుగుల అన్నం

**ప్రజాపక్షం/మందమర్రి :** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పురుగుల భోజనం పెడుతుండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ యువసేన రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులు మాయ రమేష్, తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుండగా, ఇక్కడి మోడల్ స్కూల్‌లో మాత్రం పురుగులతో కూడిన భోజనం వడ్డిస్తుండటంతో విద్యార్థులు అర్థాకలితో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల పథకం అభాసుపాలవుతోందని మండిపడ్డారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు పాఠశాల ప్రారంభం నుంచే ఉపాధ్యాయులకు చెబుతున్నా పట్టించుకోకపోవడంతో వారు ఇళ్ల నుంచే తినుబండారాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన నిర్వాహకులు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పేదల పక్షాన నిరంతర పోరాటాలు

సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య

**ప్రజాపక్షం/దండేపల్లి :** సిపిఐ(ఎం) పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య స్పష్టం చేశారు. శుక్రవారం దండేపల్లి మండలంలోని కర్ణపేట్, శ్యామ్‌గూడెం, మండల కేంద్రానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో సిపిఎంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపడుతున్న పోరాటాలు, ప్రజాహిత కార్యక్రమాలు నచ్చి పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సిపిఐలో పనిచేసిన పెరుక రాజేశం, కర్ణపేట్ మాజీ సర్పంచ్ మారినేని రాజేశ్వరి, మూడ్తె మహేష్, రాధాబాయ్, నిరటి కమల ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన సుమారు 50 మంది సిపిఎంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడేంకి చందు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికారపు అశోక్, నాయకులు రాజులింగ్, జీతం జాడి, రేణుక, మాశ్రం పుణ్యబాయ్, మెుశ్రం మీరాబాయి, అమరావతి తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు వేయకుంటే... పాదయాత్ర, రాస్తారోకో నిర్వహిస్తాం

మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గత మూడు సంవత్సరాలుగా తీరని కోరికలు చల్మెడ, నందగోకుల్ గ్రామాల రోడ్డు దుస్థితి నెలకొందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె పరిశీలించారు. కమాన్ నుండి కంకర రోడ్డు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకున్న నాథుడు లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో 13 కోట్ల రూపాయలతో రోడ్డును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని, పనులు ప్రారంభించే సమయంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో పనులు నిలిపివేయడం జరిగిందని, నేటి ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు పనులు జరగడం లేదని ఆమె విమర్శించారు. వారం రోజుల్లో ఈ రోడ్డు పనులు ప్రారంభించక పోతే రాస్తారోక, ధర్నా, పాదయాత్ర వంటి కార్యక్రమాలను రెండు గ్రామాల ప్రజలతో కలిసి నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఈ రోడ్డు విషయాని పూర్తిగా మర్చిపోయారు అన్నారు. ఈ రోడ్డు పనులు చెయ్యాలంటే కమిషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సంపత్, నర్సింలు, అబ్దుల్ అజిత్, అందె కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 17న ఐటిఐ విద్యార్థులకు 'అప్రెంటిస్ మేళా'

ప్రిన్సిపాల్ వై.రమేష్

**ప్రజాపక్షం/జన్నారం :** జిల్లా ప్రభుత్వ ఐటిఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసి) ఉత్తీర్ణులైన అభ్యర్థుల కోసం ఈనెల 17న జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ కంపెనీల్లో అప్రెంటిస్, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ మేళా చక్కటి వేదిక అన్నారు. ఇందులో రేన్ మద్రాస్, ఎల్అండ్‌టీ కన్‌స్ట్రక్షన్స్, శక్తి హార్మోన్స్, సిఐఎం టెక్నాలజీ, వోయిత్ టర్బో, ఆదర్శ్ ఆటోమొబైల్స్, ఎంటిఎఆర్ వంటి పలు ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని వివరించారు. ఐటీఐ, ఏటీసీ పూర్తి చేసిన విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కార్పొరేట్ శక్తులకు బిజెపి సర్కార్ ఊడిగం

● ప్రాథమిక హక్కులు హరించివేయబడుతున్నాయి ● నర్మాల ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి ● సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి





**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల/జగిత్యాల :** ఆనాడు కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడికే భూమి కావాలని పంచితే బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గంభీరావుపేట మండలం నర్మాల ప్రాజెక్టును రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ కార్యదర్శి మంద సుదర్శన్, గుంటి వేణుతో కలిసి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి సందర్శించారు. అనంతరం నర్మాల ప్రాజెక్టు నుండి ముస్తాబాద్ వరకు సిపిఐ ప్రజా చైతన్య యాత్రను సిపిఐ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి గుంటి వేణు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్నారు.12 సంవత్సరాల నుండి మోడీ పాలనలో ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయన్నారు. కార్మికులు పోరాడి 29 చట్టాలు సాధించుకుంటే ఆ చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా విభజించారని మండిపడ్డారు. సమ్మె హక్కులను హరించి వేస్తున్నారన్నారు. మతోన్మాద విధానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవహారంలో ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తే సుప్రీం కోర్టు ప్రశ్నించిందని ఇప్పటికైనా దేశ ప్రజలకు నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చనిపోయిన కుటుంబాలను ఇప్పటివరకు పరామర్శించలేదని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ ధరలు అడ్డు అదుపు లేకుండా పెరిగాయని అన్నారు. సమన్యాయం జరగడం లేదని బడుగు, బలహీన ఎస్సీ ఎస్టి మైనారిటీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.నర్మాల ప్రాజెక్టు నైజాం కాలంలో నిర్మించబడిన ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టును పట్టించుకున్న నాథుడే లేడని సగం వరకు పూడిక నిండిపోయి నీటి స్టోరేజ్ తగ్గిపోయిందని అన్నారు. వెంటనే పూడికను తీయాలని కుడి ఎడమ ఆప్రాన్లను మరమ్మత్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 500 కోట్ల బడ్జెట్ కేటాయించి ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది, అధునాతన ప్రాజెక్టుగా మార్చాలని కోరారు. పురాతన పద్ధతి నుండి అధునాతన పద్ధతిగా మారిస్తేనే నర్మాల ప్రాజెక్టు సజీవంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు సజీవంగా ఉండేందుకు సిపిఐ పార్టీ పక్షాన నిరంతరం పోరాడుతామన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లయ్య, బుద్దయ్య, నరసయ్య, రాకేష్, ప్రవళిక పాల్గొన్నారు.

గత 12 సంవత్సరాలుగా కేంద్రం లో అధికారంలో మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం చాడ పర్యటించారు.వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభు త్వం పూర్తిగా నిర్వీర్యం చేసి లక్షలాది ఎకరాల భూములను కార్పోరేట్ సంస్థలకు మాల్, మార్ట్‌లు, సూపర్ బజార్‌ల పేరిట లీజులకు ఇచ్చి రైతు నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే రైతులపై లాఠీ చార్జీలు, కాల్పులు జరుపుతూ ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతుకను నొక్కుతూ బిజెపి ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు.ప్రజా సేవకులు అసెంబ్లీ, పార్లమెంట్‌లకు ఎన్నిక కావడంలేదని డబ్బున్న భక్షకులే ఎన్నికై దేశాన్ని దోచుకుంటున్నారన్నారు.6,256 మంది ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు న మోదు కావడమే దీనికి ఉదాహరణ అని చెప్పవచ్చునన్నారు.రాజన్న సిరిసిల్లా జిల్లా సిపిఐ కార్యదర్శి మంద సుదర్శన్, జగిత్యాల జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యుడు వెన్న మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ అక్రమాలిక్‌ఉన్నారు.

## నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం

కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు.సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవపూర్‌కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్టపాలు చేసే విధంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02–01–2023న లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, వేధింపులకు ఉద్దేశించినదిగా లోకాయుక్త పేర్కొంటూ 22–12–2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు. తప్పుడు, నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని కూడా వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13ఏ కింద రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.లోకాయుక్త ఆదేశాల మేరకు రూ.10,000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.అధికారులపై తప్పుడు వార్తలు, నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఎవరినీ ఉపేక్షించబోమని,అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## నిర్లక్ష్యం ఎవరిదో మా పాలిట శాపం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొన్నిచోట్ల హౌసింగ్ అధికారుల చిన్నపాటి నిర్లక్ష్యానికి నిరుపేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన డోన్పాల్ అరుణ కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆర్థిక ఇబ్బందులతో నిర్మించుకోకపోవడంతో కొన్ని రోజుల అనంతరం అధికారులు సంప్రదించి వారి ఇచ్చిన సూచనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టామని, కానీ బేస్మెంట్ లెవెల్ వచ్చినప్పటికీ కూడా మొదటి విడత బిల్లు రాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు అరుణ ఆందోళన చెందుతూ అధికారులను వేడుకుంటుంది.తమకు బిల్లు రాకపోవడానికి కొందరు రాజకీయ నేతలు అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన కారణంగా కనిపిస్తుందని బాధితురాలు అరుణ భర్త సురేష్ ఆరోపించారు.నిర్లక్ష్యం ఎవరిదో ఏమోగానీ ఇందిరమ్మ ఇంటి బిల్లు రాక మాకు శాపంగా మారిందని అరుణ కన్నీరు మున్నీరవుతుంది.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోన్న బిజెపి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందె స్వామి




**ప్రజాపక్షం/గంగాధర :** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిగిరుమామిడి మాజీ జడ్పిటిసీ అందె స్వామి విమర్శించారు. శుక్రవారం గంగాధర మండల కేంద్రంలోని మధురానగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సిపిఐ ప్రచార జాతా సభలో ఆయన మాట్లాడారు. మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. విద్య, వైద్యాన్ని పేదలకు అందించడం లేదని, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కూడా హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయకుండా రైతాంగాన్ని విస్మరిస్తుంది మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు వెంటనే ఇవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో బిజేపి ప్రభుత్వ విధానాలపై మరిన్ని పోరాటాలు చేస్తామని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా 9రోజులుగా నిర్వహించిన ఈ ప్రచార జాతాకు సిపిఐ గంగాధర మండల కార్యదర్శి ఎస్.కె.మౌలానా ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కోఆర్డినేటర్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి , నాగెల్లి లక్ష్మారెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, ఏఐవైఎఫ్ నాయకులు బామండ్లపెల్లి యుగేందర్, సంతోష్ చారి, సిపిఐ నాయకులు బాకం ఆంజనేయులు, రమేశ్, బీర్ల స్వాతి, స్వప్న పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే బెదిరింపులా?

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** అత్త సర్పంచ్ కాగా ఆమె స్థానంలో అల్లుడు పెత్తనం చెలాయిస్తున్నాడని అధికారులకు ఫిర్యాదు చేసి ప్రశ్నిస్తే చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు అన్నారు.ఈ మెరకు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వాల్గొండ గ్రామ సర్పంచ్ వసంత అల్లుడు తనను చంపేస్తాను అంటూ బహిరంగంగానే మాట్లాడుతూ బెదిరిస్తున్నాడని, తనకు ప్రాణహాని ఉందంటూ తాను పోలీస్ స్టేషన్ను ఆశ్రయించానని స్పందించిన పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి కేసులు కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని ఇలా బహిరంగంగా బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరుతున్నానని అన్నారు.

## విద్యార్థులకు సురక్షిత ప్రయాణం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని సెక్టర్2లోని సింగరేణి స్కూల్ కు గోదావరిఖని ఆర్టీసీ డిపో స్పాన్సర్ చేసిన నూతన స్కూల్ బస్సును ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. విద్యార్థుల రవాణా సౌకర్యం, భద్రత కోసం ఈ బస్ ఉపయోగపడుతుందని అన్నారు. గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ స్కూల్ బస్సును అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ1 జీఎం డి.లలిత్ కుమార్,స్థానిక కార్పొరేటర్ కాల్వల పద్మావతిలు పాల్గొన్నారు.



## సిరిసిల్ల జిల్లాలో ఎరువులకు కొరత లేదు

కలెక్టర్ గరిమ అగ్రవాల్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడే.. రైతుకు రాచబాట

- రైతులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి
- ఆరుతడి పంటలతో అధిక లాభాలు
- కలెక్టర్ చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లాలో రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. పంటల మార్పిడితో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పెట్టుబడిని తగ్గించుకుని అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రత్యామ్నాయ పంటల సాగు రైతుల సన్నద్ధతపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆరుతడి పంటల సాగు రైతులకు అవగాహన కార్యక్రమాలు.. జిల్లాలో చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికపై పలు సూచనలు చేశారు. ఆగస్టు 16 నుంచి 31వ తేదీ వరకు మొక్కజొన్న, ఉలవలు, అలసంద, పొద్దుతిరుగుడు, నువ్వులు, కూరగాయలు తదితర ఆరుతడి పంటలను సాగు చేసుకునేందుకు అనువైన సమయమని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. గత ఏడాది జిల్లాలో 6,130 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు కాగా, ఈ వానాకాలంలో ఇప్పటివరకు 19,135 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయడం శుభపరిణామమని కలెక్టర్ అన్నారు.తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి, అధిక ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలి అని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పించి, ఆరుతడి మరియు ప్రత్యామ్నాయ పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆమె ఆదేశించారు. రైతులకు నేల స్వభావం, నీటి లభ్యత, పంటల సాగు సమయం, మార్కెట్ అవకాశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 31 వరకు ఎర్లీ రబీ సీజన్‌లో భాగంగా వేరుశనగ, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న వంటి పంటలను కూడా రైతులు అధికంగా సాగు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చు. నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంట నష్టాల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు. రైతుల ఆదాయం పెరగాలంటే వ్యవసాయంలో పంటల వైవిధ్యం ఎంతో అవసరం" అని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకుని అధిక లాభాలు అందించే పంటల సాగుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేదు

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం వంజరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం చేయూతనిస్తూ పెన్షన్లు అందిస్తోందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పెన్షన్ల రూపంలో సుమారు రూ.47 కోట్ల మేర నిధులు అందుతున్నాయని, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా కేవలం రూ.40 లక్షలు మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనేక నిబంధనలు విధించారని వారు విమర్శించారు. యూరియా, డీఏపీ, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతుల పెట్టుబడి ఖర్చులు పెరిగాయని, అయితే పెట్టుబడి సాయం విషయంలో మాత్రం అనేక నిబంధనలు విధిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేదని, కక్ష సాధింపు తన విధానం కాదని స్పష్టం చేశారు. వంజరుపల్లి గ్రామ రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, సర్పంచ్ అదరవేని గంగమల్లయ్య, ఉపసర్పంచ్ బొల్లె తిరుపతి భీమవ్వ, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, ఎంపీడీవో రమాదేవి, ఎంఆర్ఓ హకీం, మాజీ పాక్స్ చైర్మన్ సదాశివరావు, మండల సర్పంచుల ఫోరం కట్ట రాజేందర్, మాజీ ఎంపీపీ మహేష్, సర్పంచులు ప్రకాశ్, వంశీ, కుడుకుల లక్ష్మ ణ్, అంకం సతీష్, నరేష్, గంగారం, డీసీసీ ఉపాధ్యక్షులు డీలర్ రవి, నాయకులు తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ శంకర్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు,పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పోలీస్ పేరేడ్ మైదానంలో పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వేడుకలకు సంబంధించిన వేదిక, పరేడ్ నిర్వహణ, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రజాప్రతినిధులు, ప్రెస్, అధికారులు తదితరులు కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు.ఎస్పీ వెంట ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రవి, ఆర్ఐలు మధుకర్, సురేష్, తహసీల్దార్ మహేష్ తదితరులు ఉన్నారు.



## తహసీల్దార్, ఎంపిడిఒకు బిఆర్ఎస్ వినతి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు చేయుత పథకంలో భాగంగా వృద్ధాప్య ,బీడీ కార్మికుల పెన్షన్లు పునరుద్ధరణ చేయాలని బిఆర్ఎస్ యూత్ నాయకులు ఆవారి చందు కోరారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ , విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ అబ్దుల్ మాజీద్,ఎంపీడీవో రవీందర్ రావు లకు వేరువేరుగా వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ నాయకుడు అవారి చందు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటివరకు నెరవేరలేదని ఆరోపించారు . ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయిందని అన్నారు.వారికి ప్రభుత్వం అందించే పింఛన్ కనీస అవసరాలకు కొంతమేర ఉపయోగపడుతుందని,అలాంటి పింఛన్ను కూడా నిలిపివేయడం సరికాదన్నారు.ఇలాంటి సమయంలో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేయడం పేదలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీడీల,వృద్ధాప్య పెన్షన్లు కూడా అప్లికేషన్లు తీసుకొని వాటిని కూడా అర్హులకు అందేలా చొరవ తీసుకోవాలని అన్నారు. తెలంగాణ మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న 2500 కు కూడా అర్హుల నుండి దరఖాస్తు తీసుకొని పథకం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కసాని గంగాధర్,దొంగల రాజు,కోమల్ల జలంధర్, బొడ్ల గంగాధర్,ఆవుల సాయి, చింతకుంట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

ఉద్యానవనాధికారి శ్యాం ప్రసాద్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలంలోని ఆయిల్‌పామ్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సందర్శించి, రెండో మరియు మూడో సంవత్సరం ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి తోటల నిర్వహణ, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై సాంకేతిక సూచనలు అందించారు. ఆయిల్‌పామ్ తోటల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మరింత మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా లభిస్తున్న మంచి ఆదాయంతో రైతులు వరి మరియు ఇతర సంప్రదాయ పంటల నుంచి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ రైతులకు మొక్కలపై సబ్సిడీ, నాలుగు సంవత్సరాల నిర్వహణకు ఆర్థిక సహాయం, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ అందిస్తూ పంటల వైవిధ్యీకరణకు ప్రోత్సాహం అందిస్తోందని వివరించారు.ఈ ప్రభుత్వ సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ మార్పులు ,అనిశ్చిత వర్షపాతం వంటి పరిస్థితులను తట్టుకుని దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించగల పంటగా ఆయిల్‌పామ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయిల్‌పామ్‌కు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని,ఇతర పంటల మాదిరిగా మార్కెట్ గ్లట్ సమస్య తలెత్తే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, కోతులు మరియు అడవి పందుల బెడద, దొంగతనాలు, మధ్యవర్తుల సమస్యలు వంటి అనేక ఇబ్బందులను అధిగమించేందుకు ఆయిల్‌పామ్ సాగు రైతులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఆయిల్‌పామ్ సాగులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మార్కెట్ అవకాశాలు, దీర్ఘకాలిక ఆదాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఎటువంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఆయిల్‌పామ్ సాగును చేపట్టి పంటల వైవిధ్యీకరణలో భాగస్వాములు కావాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ అధికారులు నిరంతరం అందిస్తూ,ఆయిల్‌పామ్ సాగులో రైతులకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.రాముతో ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

## గరుడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

మున్సిపల్ చైర్మన్ జిందం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గరుడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించి అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు త్వరతగతిన వైద్యం అందించే విధంగా అధునాతన వైద్య పరికరాలు యాజమాన్యం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ హాస్పిటల్ లో స్త్రీల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవ లు అందిస్తూ నమ్మకమైన హాస్పిటల్ గా సమాజంలో మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవం–2026 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పతకాలను ప్రకటించింది. పురస్కారం వరించనున్న వారిలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం.అశోక్, రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్ ఫైటర్ టి.నర్సింహా చారి ఉన్నారు.

# తెలంగాణ ధిక్కార స్వరం కాళోజీ

## కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించిన సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ



**ప్రజాపక్షం/హనుమకొండ :** తన కలంతో తెలంగాణ గొంతుకై నిలిచిన ప్రజాకవి, ధిక్కార స్వరం కాళోజీ అని, దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం ప్రాంతం వాడే దోపిడి చేస్తే పాతర వేస్తం అనే కాళోజీ కవితలను నిజం చేసి పాలకుల పని తీరును గమనించి ప్రజలు అధికార మార్పిడి చేశారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించిన సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజీ దుస్తులను, వారు రాసిన కవితల పుస్తకాలను, కళా కళాక్షేత్రాన్ని పరిశీలించి, కాళోజీ విగ్రహంకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా హనుమకొండ (వరంగల్ ట్రైసిటీ ప్రాంతం)లో నిర్మించిన బహుళ ప్రయోజన సాంస్కృతిక కేంద్రమని అన్నారు. కాళోజీ కవితల్లో ప్రధానమైన కవితల్లో ఒకటి దోపిడి చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం దోస్తుగా ఉండే వారితో మేమును దోస్తే చేస్తం ప్రాణమిస్తం ఎంతకు అంత అన్న ధోరణితో బ్రతుకును సాగిస్తం అనే కవితను ప్రస్తావిస్తూ తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుతో 2014 అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను మరిచిపోవడం, ముఖ్యంగా తెలంగాణ కవుల్లో ముఖ్యుడైన కాళోజీ నారాయణ రావు కళాక్షేత్రంకు శిలాఫలకం వేసి మరిచిపోవడం దారుణమని, ప్రజాకంఠక పాలన కొనసాగించడం ద్వారా అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ఎ స్టాలిన్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ల్యాదల్ల శరత్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సమగ్ర సంక్షేమ చట్టం

## తెలంగాణ రాష్ట్ర హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట మహాసభలో ఎస్.బాల్‌రాజ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సివిల్ సప్లయ్, ఎస్‌డబ్ల్యుసి, సిడబ్ల్యుసి, గిరిజన కార్పొరేషన్, రైల్వే గూడ్స్ షెడ్లు, ఆర్‌టిసి పోర్టర్లు, ఫ్రూట్ మార్కెట్లు, రైస్‌మిల్లులు, ట్రాన్స్‌పోర్ట్, లిక్కర్ గోడౌన్‌లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో లక్షలాది మంది హమాలీలు పనిచేస్తూ తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు అనేక కార్మిక చట్టాలు అమలు కాకపోవడంతో ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినా నష్టపరిహారం అందని పరిస్థితి నెలకొందన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్ వంటి చట్టాలను హమాలీలకు సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**నూతన నాయకత్వం ఎన్నిక..**

తెలంగాణ రాష్ట్ర హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జి.మునీశ్వర్, అధ్యక్షుడిగా వై.ఓమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శిగా ఎం.ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం.దేవేందర్, బాల్‌రాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్, బైరి రాజన్న, లక్ష్మీ నర్సయ్య, మచ్చ సందీప్, కిలా రాజేష్, కార్తిక్ తదితరులను ఎన్నుకున్నారు. మహాసభలో గుంపెల్లి మునీశ్వర్, వై. ఓమయ్య, ఆకుల శ్రీనివాస్, జి.రాజు, ఆర్.యాకయ్య, ఎం. దేవేందర్, ఎన్.రాజేష్, దానం శేఖర్, మధు, పి.జగన్, ఎదురు బోయిన సాంబయ్య, శ్రీను, దోమకొండ రవి, పిట్లం కృష్ణ, మహిపాల్, ఎల్లారెడ్డి సాయిలు, బాన్సువాడ సాయిలు, బైరి రాజన్న, తిప్పలి సత్తన్న, పి.శ్రీనివాస్, పి.రాజేష్ పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు

## సెప్టెంబర్ మొదటి వారంలో పనులు ప్రారంభం : మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గోదావరి పుష్కరాలు–2027ను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, ఇందుకోసం రూ.1000 కోట్లు కేటాయించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, కేబినెట్ సబ్‌కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పుష్కరాలకు సంబంధించిన అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించాలని, అందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన గోదావరి పుష్కరాలు–2027 కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్1 ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని, అయితే వేగం పేరుతో నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

**రోడ్ల కనెక్టివిటీకి ప్రాధాన్యం..**

పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా రోడ్ల అనుసంధానం లోపించినట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక నిధులతో పనులు చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కరాల ఏర్పాట్లలో భాగస్వాములను చేయాలని తెలిపారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించి వారి సేవలను సమన్వయం చేయాలని సూచించారు. కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కరాల ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

# రాజకీయ ఎజెండాలోకి ఫీజుల నియంత్రణ అంశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో 'ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని 'తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్'(టిపిఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 'ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం' అంశంలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఉద్యమించాలని, త్వరలోనే జిల్లాల వారీగా బస్సు యాత్రలు చేపట్టాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. ప్రైవేటు పాఠశాల వద్ద తల్లిదండ్రులతో గేట్ మీటింగ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో టిపిపి ఆధ్వర్యంలో ''ప్రైవేటు స్కూల్ ఫీజు నియంత్రణ, ప్రభుత్వ విద్య బలోపేతం'' అంశంపైన శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆకునూరి మురళీ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ అంశాన్ని రాజకీయ ఎజెండాలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాశాఖకు రాష్ట్ర ప్రభుత్వం 18 శాతం నిధులను కేటాయిస్తే రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆరుట్ల టిపిఎస్ తరహా మారుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూనే, ప్రతి నియోజకవర్గంలో 'ఇంటిగ్రేటేడ్' స్కూల్స్ ఏర్పాటు చేస్తే ఉపయోగమని, కానీ కేవలం ఇంటిగ్రేటేడ్ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా ఉపయోగం ఉండబోదని మురళీ తెలిపారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎం.వి.రెడ్డి మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చంపాలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలన్నారు. ఎం.వి.ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్‌రెడ్డి, ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ ప్రీతి, ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ నాయకులు సూర్యవెంకటయ్య, తల్లిదండ్రుల కమిటీ నాయకులు భాగ్యలక్ష్మి, ఇందిర, డిబిఎఫ్ నాయకులు శంకర్, ఎస్‌డిఎఫ్ నాయకులు లక్ష్మీ నారాయణ, సామాజిక కార్యకర్తలు సృజన యాదవ్, నిర్మల, రుబీన, డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ నియంత్రణ అంశంపై సిఎంతో చర్చించాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

No.G2/1020/2026 తేది: 17.07.2026
Gaz. No.118/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

(భూసేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11 మరియు సెక్షన్ 10-ఎ ప్రకారం మినహాయింపు పొందిన ప్రాజెక్టులకు)
(తెలంగాణ RFCTLARR నియమాలు, 2014 - రూల్ 6(12) ప్రకారం)

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వము ప్యాకేజి నెం. 30 అచ్చంపేట బ్రాంచి కెనాల్ డిఎల్ యొక్క 14 టి.ఇ. మైనర్ సబ్‌మైనర్ 2 ఎల్ ప్రజా ప్రయోజన ప్రాజెక్టు (పబ్లిక్ పర్పస్) అమలుకై నాగర్ కర్నూల్ జిల్లా, ఉప్పునుంతల మండలము, వెల్టూరు గ్రామ పరిదిలోని మొత్తం **విస్తీర్ణం 6.16 గుంటలు** భూమిని భూసేకరణ చేయుటకు ఉద్దేశించినది.
భూసేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 (RFCTLARR Act, 2013) G.O.Ms.No. 51, నీటిపారుదల శాఖ, తేది.25.07.2017 ద్వారా ఈ ప్రాజెక్టును చాప్టర్ -II (Social Impact Assessment) మరియు చాప్టర్ -III (Food Security) నిబంధనల నుండి మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినది.
పై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు RFCTLARR Act, 2013 లోని సెక్షన్ 11(1) ప్రకారం, జిల్లా కలెక్టర్ నాగర్నూల్ జిల్లా తన ప్రొసీడింగ్స్ నెం........................ తేది....................... ద్వారా భూసేకరణ ప్రక్రియను ప్రాంభించుటకు ఆదేశించినారు.
అదేవిధంగా, సెక్షన్ 43(1) ప్రకారము అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి గాను మరియు, తెలంగాణ ప్రభుత్వము G.O.Ms.No. 139 ప్రకారము ప్రత్యేక ఉప కలెక్టర్ (ఎస్టిసి) గారిని భూసేకరణ అధికారిగా నియమించడమైనది. కావున, క్రింద షెడ్యూలులో పేర్కొన్న భూమిని పై ప్రజా ప్రయోజన ప్రాజెక్టు కొరకు భూసేకరణ చేయుటకు ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

షెడ్యూల్

గ్రామము: వెల్టూర్ మండలం: ఉప్పునుంతల జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | | | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 249 | పట్టా | మెట్ట | 1.12 | బూరమ్ సాయి కుమార్ తండ్రి బుచ్చయ్య (0.16)<br>వెండి రాజేష్ రెడ్డి తండ్రి మాధవ రెడ్డి (0.36)<br>అంతటి వెంకటేష్ తండ్రి దాశ్<br>బూరం సాయికుమార్ తండ్రి బుచ్చయ్య<br>ఇటికాల మణిరాం రెడ్డి తండ్రి ఇ. మధుసుదన్ రెడ్డి<br>ఏమిరెడ్డి రాకేష్ కుమార్ తండ్రి జైపాల్ రెడ్డి | 229 | 244 /1 | 248 | 250 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 250 | పట్టా | మెట్ట | 2.00 | గంట సాయిబాబు తండ్రి లక్ష్మ య్య (0.30)<br>బూరమ్ నరేష్ తండ్రి తిరుపతయ్య (0.10)<br>బూరమ్ సిద్దు తండ్రి అంజయ్య (0.07)<br>బూరమ్ రేణమ్మ భర్త బుచ్చయ్య (0.07)<br>బూరమ్ ఈశ్వరయ్య తండ్రి రాములు (0.16)<br>బూరమ్ తిరుపతయ్య తండ్రి విశ్లేష్ (0.10)<br>గంట అభిలాష్ తండ్రి జి. సాయిబాబు<br>బూరమ్ విశ్లేష్ తండ్రి తిరుపతయ్య | 228 | 251 | 249 | 254 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 254 | పట్టా | మెట్ట | 0.20 | కందుల విక్రమ్ రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.10)<br>మద్ది వెంకటరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి (0.10)<br>మద్ది శ్రీనివాస్ రెడ్డి తండ్రి చిన్న కృష్ణారెడ్డి<br>కందుల సంతోష్ రెడ్డి తండ్రి కె. శ్రీనివాస్<br>కందుల శశిపాల్ రెడ్డి తండ్రి కె. రంగారెడ్డి | 201 | 253 | 250 | 255 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 202 | లావుణి పట్టా | మెట్ట | 0.04 | కలకొండ బాల్ లింగమ్మ భర్త బక్కయ్య (0.04)<br>గుద్దటి బాలయ్య తండ్రి యల్లయ్య | 203 | 202 /3 | 228 | 201 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 201 | పట్టా | మెట్ట | 1.21 | గంట అలివేల భర్త వీరయ్య (0.08)<br>గంట ఈదమయ్య తండ్రి జంగయ్య (0.08)<br>గంట రాములు తండ్రి జంగయ్య (0.08)<br>గంట తిరుపతయ్య తండ్రి జంగయ్య (0.08)<br>గంట సురేష్ తండ్రి పర్వతాలు (0.29)<br>గంట లక్ష్మ మ్మ భర్త తిరుపతయ్య<br>జి. తిరుపతయ్య తండ్రి లక్ష్మ య్య<br>గంట మణెమ్మ భర్త వెంకటయ్య<br>గంట సునిల్ తండ్రి తిరుపతయ్య | 203 | 254 | 202 /1 | 200 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 200 | పట్టా | మెట్ట | 0.15 | గంట యాదయ్య తండ్రి రాములు (0.12)<br>గంట శేఖర్ తండ్రి రాములు (0.03)<br>గంట కృష్ణయ్య తండ్రి ఇదన్న<br>గంట గోపమ్మ భర్త కృష్ణయ్య<br>గంట జంగయ్య తండ్రి లక్ష్మ య్య<br>గంట సాయిబాబు తండ్రి లక్ష్మ య్య<br>గంట అలివేల భర్త వీరయ్య<br>జబ్బు వరలక్ష్మి భర్త జె. వెంకటేష్<br>గంట లక్ష్మ ణ్ కుమార్ యాదవ్ తండ్రి గంట రాములు | 196 | 258 | 201 | 199 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 196 | పట్టా | మెట్ట | 0.24 | గంట వెంకటయ్య తండ్రి లింగయ్య (0.05)<br>గంట పార్వతమ్మ భర్త శ్రీనివాసులు (0.10)<br>గంట రమేష్ తండ్రి చిన్న జంగయ్య (0.09)<br>గంట ఎల్లయ్య తండ్రి చిన్న లింగయ్య<br>గంట లక్ష్మ య్య తండ్రి పెద్ద జంగయ్య<br>గంట బుచ్చయ్య తండ్రి చిన్న లింగయ్య<br>ఇదమయ్య తండ్రి చిన్న లింగయ్య<br>గంట శ్రీను తండ్రి ఎల్లయ్య<br>సమీన భర్త హకీం పాష | 195 | 200 | 204 | 197 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 6.16 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, గారి ఎదుట ఆభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO NO. 677/LA/PP/Advt/Pub/2026-27



తెలంగాణ ప్రభుత్వము
ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ)
యూనిట్ -I, నాగర్ కర్నూల్ జిల్లా

No.G2/183/2026 తేది. 23.06.2026
Gaz. No.128/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని పాపగల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 9.262 గుంటలు** భూమి మహత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ -46 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 9.262 గు.** భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -46 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామముః పాపగల్ మండలం: తాడూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | | | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 87/6 | లావుణి పట్టా | మెట్ట | 1.05 | మేకల బాలకృష్ణమ్మ భర్త పుల్లయ్య (0.13)<br>జోగు విజయ భర్త లక్ష్మి కాంతయ్య (0.17)<br>రొడ్డ శంకరమ్మ భర్త బాల్ నాగయ్య (0.15)<br>కె. బాలయ్య తండ్రి బుచ్చయ్య<br>కోట్ల ఈశ్వరయ్య తండ్రి బాలయ్య<br>కోదుపర్తి రాములు తండ్రి బాలయ్య<br>మంగలి రమేష్ తండ్రి పుల్లయ్య<br>అమీన బేగం భర్త సయ్యద్ జాఫర్<br>మహంకాలి ఎల్లయ్య తండ్రి యం.వెంకటయ్య<br>ఎర్రోల్ల నాగమ్మ భర్త శ్రీనివాసులు<br>జి. నీలాంబరి భర్త కిరణ్ గుంటేతి | 87/ 9 | 87/ 5 | 385 | 87/ 8 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 87/8 | లావుణి పట్టా | మెట్ట | 0.34 | సయ్యద్ పరీద్ తండ్రి అజీజ్ (0.16)<br>మహమ్మద్ జంగీర్ తండ్రి పెద్ద సలార్ (0.18)<br>వంగ రామకృష్ణయ్య గౌడు తండ్రి పుల్లయ్యగౌడు<br>రాణిపేట వెంకటయ్య తండ్రి మైసయ్య<br>యండి ఖాజామైనుద్దీన్ తండ్రి సలార్<br>మణేమ్మ భర్త రాములు<br>బాలకిష్టమ్మ భర్త నర్సింహ్మా | 87/ 16 | 87/ 7 | 87/ 6 | 67 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 67 | పట్టా | మెట్ట | 1.02 | జి. సుధాకర్ రెడ్డి తండ్రి చిన్న రెడ్డి (1.02)<br>గంగిరెడ్డి సుధారాణి భర్త జి. సుధాకర్ రెడ్డి | 87/ 17 | 63, 62 | 87/ 8 | 87/ 22 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 87/ 22 | లావుణి పట్టా | మెట్ట | 0.32 | వలాపుల శ్రీశైలం తండ్రి పెంటయ్య (0.14)<br>తిరుమని రంగయ్య గౌడు తండ్రి మల్లయ్య (0.18) | 4 | 58, 57 | 67 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 87/ 23 | లావుణి పట్టా | మెట్ట | 0.06 1/2 | యం. జహీర్ తండ్రి యండి. జహంగీర్ (0.06 1/2) | 73 | 87/ 22 | 87/ 21 | 87/ 24 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 87/ 24 | లావుణి పట్టా | మెట్ట | 0.10 | కటికె యశోధ భర్త ఎల్లోజి (0.10) | 73 | 87/ 22 | 87/ 23 | 87/ 25 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 87/ 25 | లావుణి పట్టా | మెట్ట | 0.08 | యండి. అమీరుద్దీన్ తండ్రి సయ్యద్ అబ్బాస్ (0.08) | 73 | 87/ 22 | 87/ 24 | 87/ 26 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 87/ 26 | లావుణి పట్టా | మెట్ట | 0.07 | బొల్లపోగు బొందయ్య తండ్రి బక్కయ్య (0.07) | 73 | 87/ 22 | 87/ 25 | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 68 | పట్టా | మెట్ట | 1.02 1/2 | మేకల మల్లమ్మ భర్త బక్క బాలయ్య (0.10)<br>సందడి సత్యనారాయణ రెడ్డి తండ్రి సుదర్శన్ 38 (0.10)<br>గర్రాల మల్లయ్య తండ్రి ఉషన్న (0.05)<br>గుర్రాల బాలయ్య తండ్రి ఉషన్న (0.05)<br>బి. భర్త బాల్ రాంరెడ్డి (0.04)<br>సందడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి జాన్ రెడ్డి (0.04)<br>సందడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి సీతారాం రెడ్డి (0.04 1/2)<br>సందడి శిశుపాల్ రెడ్డి తండ్రి జాన్ రెడ్డి<br>మ్యాకల ఒక్క బాలయ్య తండ్రి ఎర్ర బీరయ్య<br>బి. కవిత రాణి భర్త బి. లక్ష్మ ణ్ రావు | 87/ 37 | 87/ 22 | 87/ 26 | 69 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | గడ్డమీది వెంకటమ్మ భర్త నారాయణ రెడ్డి (0.23 1/2)<br>మహేశ్వరం మంగమ్మ భర్త నరసిహ్మా<br>మహేశ్వరం రాములు తండ్రి | | | | | | | | |
| 10 | 50 | పట్టా | మెట్ట | 0.23 1/2 | బాలకిష్టయ్య<br>అన్నెపురెడ్డి శిరీష భర్త ఎ.సురెందర్ రెడ్డి<br>అన్నెపురెడ్డి సుధాకర్ రెడ్డి తండ్రి హన్మంతు రెడ్డి<br>అన్నుపురెడ్డి చైతన్య తండ్రి ఎ.రాజశేఖర్‌రెడ్డి | 69 | 51 | 87/ 22 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 49 | పట్టా | మెట్ట | 0.23 1/2 | గడ్డమీది వెంకటమ్మ భర్త నారాయణ రెడ్డి(0.23 1/2)<br>కొర్పోల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>పాండు రంగారెడ్డి తండ్రి నారాయణ రెడ్డి | 48 | 48 | 50 | 24 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 48 | పట్టా | మెట్ట | 0.20 1/2 | బి. అప్పలనాయుడు తండ్రి పెద్దాబ్బాయి(0.20 1/2)<br>నెలవెట్ట లోహిత్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి | 44 | 49 | 47 | 43 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 43 | పట్టా | మెట్ట | 1.21 | బొల్లెపోగు బాలకృష్ణయ్య తండ్రి మధారయ్య (0.15)<br>బి. అప్పలనాయుడు తండ్రి పెద్దబ్బాయి(0.30)<br>కోడుపర్తి రాములు తండ్రి బాలయ్య (0.16)<br>జోగులక్ష్మి భర్త రాములు<br>జోగు విజయ భర్త లక్ష్మి కాంతయ్య<br>బొల్లెపోగు హుసేనయ్య తండ్రి బి.బాలకిష్టయ్య<br>బొల్లెపోగు వసంత భర్త బి.హుసేనయ్య<br>దోమల సత్యనారాయణ తండ్రి డి.పరమేశ్వర్<br>సరిత రెడ్డి కొత్త భర్త మనోహర్ రెడ్డి | 42 | 24 | 44 | 25 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 43 | పట్టా | మెట్ట | 0.21 1/2 | జోగు విజయకుమార్ తండ్రి రాములు (0.21 1/2)<br>శ్రీశైలం తండ్రి రాములు<br>జోగు సాలమ్మ భర్త రాములు<br>కట్ట అల్వాల్ రెడ్డి తండ్రి కె.జంగిరెడ్డి<br>బాసాని నరసింహ్మారెడ్డి తండ్రి మి.మనోహర్ రెడ్డి<br>బొడ్డిరెడ్డి భగవాన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>రాజ అభిలాష్ సల్వాజి తండ్రి హన్మంతురావు | 77 | 43 | 45 | 25 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 25 | లావుణి పట్టా | మెట్ట | 0.01 | గుమ్మకొండ లక్ష్మ య్య తండ్రి పెంటయ్య(0.01)<br>గుమ్మకొండ మల్లయ్య తండ్రి బాల్‌రాం | 26 | 24 | 42 | 26 | లేవు | లేవు | లేవు | లేవు |
| 16 | 41 | పట్టా | మెట్ట | 0.01 1/2 | కావలి బాల్ రాజు తండ్రి హన్మయ్య(0.01 1/2)<br>శక్తి అరుణ భర్త సత్యనారాయణ<br>శక్తి రాజు తండ్రి నారయ్య<br>వరికుప్పల అఖిల భర్త అల్లాజి<br>యండి. ఖాజ బేగం భర్త యండి. జలీల్<br>జి. శ్రీధర్ రెడ్డి తండ్రి జి. యాది రెడ్డి<br>వరికుప్పల శిరీష భర్త వి.వెంకటేష్ | 40 | 42 | 42 | 39 | లేవు | లేవు | లేవు | లేవు |
| 17 | 26 | పట్టా | మెట్ట | 0.07 | బి. అప్పలనాయుడు తండ్రి పెద్దబ్బాయి(0.07)<br>మర్రి మధుసుధన్ రెడ్డి తండ్రి మర్రి నారాయణ రెడ్డి<br>మర్రి పాపిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>మర్రి కవితా భర్త పాపిరెడ్డి<br>మర్రి రామేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>యండి. సలీం పాష తండ్రి యండి. జలీల్<br>ఫారీన్ బేగం భర్త యండి. సలీం పాష<br>జి. శ్రీధర్ రెడ్డి తండ్రి జి. యాది రెడ్డి<br>గుమ్మకొండ సరస్వతమ్మ భర్త జి. యాదిరెడ్డి | 39 | 27 | 41 | 30, 32 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము : 9.26 1/2 | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO NO. 692/LA/PP/Advt/Pub/2026-27



తెలంగాణ ప్రభుత్వము
ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ)
యూనిట్ -I, నాగర్ కర్నూల్ జిల్లా

No.G2/182/2026 తేది: 23.06.2026
Gaz. No.127/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని వసంతపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 3.19 గుంటలు** భూమి మహత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -24 (MINOR-2R) సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 3.19 గు.** భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -24 (MINOR-2R) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: వసంతపూర్ మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | | | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 14 | పట్టా | మెట్ట | 1.05 | కావలి మామాళ్ళ బాలయ్య తండ్రి లక్ష్మ య్య (0.15)<br>మామిళ్ళ మల్లేష్ తండ్రి హన్మంతు (0.11)<br>మామిళ్ళ రమేష్ తండ్రి హన్మంతు (0.19)<br>బద్దిపల్లి భార్గవి భర్త నర్సింహ్మా రెడ్డి | VB | 16 | VB | 13 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 16 | పట్టా | మెట్ట | 1.14 | మామిళ్ళ హన్మంతు తండ్రి లక్ష్మ య్య (0.08)<br>కావలి మామాళ్ళ గోవిందు తండ్రి లక్ష్మ య్య (0.24)<br>మామిళ్ళ శ్రీశైలం తండ్రి లక్ష్మ య్య (0.12)<br>మల్లెకేడి బాల్రాజు తండ్రి నర్సోజి (0.06)<br>రోడ్డు (0.04)<br>కావలి మామాళ్ళ బాలయ్య తండ్రి లక్ష్మ య్య<br>మామిళ్ళ మాదవి భర్త మల్లేష్<br>మామిళ్ళ లింగమ్మ భర్త రమేష్ | 13 | 17 | 15 | 18 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 18 | పట్టా | మెట్ట | 1.00 | మామిళ్ళ నర్సింహులు తండ్రి రాములు (0.24)<br>మామిళ్ళ పరుషరాములు తండ్రి మల్లయ్య (0.08)<br>మామిళ్ళ రాజు తండ్రి రాములు (0.07)<br>శంకరయ్య తండ్రి బాలయ్య (0.01)<br>మామిళ్ళ అల్లోజి తండ్రి రాములు<br>మావిళ్ళ వెంకటయ్య తండ్రి రాములు<br>మామిళ్ళ రాజు గార్డియాన్ కమలమ్మ భర్త పరుషరాములు<br>మామిళ్ళ నిరంజన్ తండ్రి సుల్తాన్<br>మామిళ్ళ సివంజనేయులు తండ్రి లక్ష్మ య్య<br>మామిళ్ళ బాలమ్మ భర్త మల్లయ్య<br>మామిళ్ళ ఆంజనేయులు తండ్రి లక్ష్మ య్య | 12 | 26 | 17 | 19 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము : ఎ. 3.19 గుం | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేనివారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO NO. 693/LA/PP/Advt/Pub/2026-27

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

No.G2/857/2026 తేది: 23.06.2026.
Gaz. No. 106/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

**ఫారం. 6, ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని బల్మూర్ గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్ యొక్క బండు నిర్మణ నిమిత్తము బల్మూర్ గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.72.35 గుంటలు / సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్ యొక్క బండు నిర్మణ నిమిత్తము నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్ -1 నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 72.35 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉమమహేశ్వర రిజర్వాయర్ యొక్క బండు నిర్మణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: బల్మూర్ | మండలం: బల్మూర్ | జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 228 | పట్టా | తరి | 1.28 | తోడుగంటి శ్రీధారాచారి తండ్రి పాపయ్య (0.30) టి. శశిదర్ చారి తండ్రి పాపయ్య (0.38) | 227 | 229 | 223 | 230 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 454 | పట్టా | మెట్ట | 2.06 | వంజ కాశిరెడ్డి తండ్రి రాజ లింగయ్య (0.25) తలకంటి దామోదర్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి (0.02) తలకంటి నారాయణ రెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.04) తలకంటి నారాయణమ్మ భర్త అంబయ్య (0.02) జగత్ పల్లి భగవాన్ రెడ్డి తండ్రి బక్కయ్య (0.05) తలకంటి మాధవ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.01) తలకంటి శ్యాంసుందర్ తండ్రి వెంకటరెడ్డి (0.01/2) తలకంటి సుధాకర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (0.01) తలకంటి రఘుమా రెడ్డి తండ్రి బిచ్చి రెడ్డి (0.09) జగత్ పల్లి వెంకటరెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.10) జగత్ పల్లి పర్వత రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.01/2) జగత్ పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.01) గుండాల ఉమదేవి భర్త తిరుపతయ్య(0.16) జగత్ పల్లి జయమ్మ భర్త కృష్టా రెడ్డి(0.05) జగత్పల్లి జంగమ్మ భర్త జగత్పల్లి వెంకటనారాయణ రెడ్డి (0.03) కల్లు విమలమ్మ భర్త వెంకటరెడ్డి (0.10) | 456 | 453 | 455 | 452 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 455 | పట్టా | తరి | 2.26 | కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.21) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.21) కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.22) కల్లు విజయ భర్త రాజేశ్వర్ రెడ్డి (0.21) కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కల్లు తిరుపతిరెడ్డి (0.21) | 458 | 446 | 237 | 456 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 456 | పట్టా | తరి | 1.03 | మిట్ట కడుపుల చిన్న నర్సింహ్మా తండ్రిసాయిలు (0.21) మిట్టకడుపుల నర్సింహ్మా తండ్రి సాయిలు(0.22) | 457 | 454 | 455 | 452 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 453 | పట్టా | తరి | 1.26 | కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.13) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.13) కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.14) కల్లు విజయ భర్త రాజేశ్వర్ రెడ్డి (0.14) కె. విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి కె. తిరుపతిరెడ్డి(0.13) | 454 | 448 | 455 | 452 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 442 | పట్టా | మెట్ట | 1.39 | మిట్టకడుపుల చిన్న నర్సింహ్మా తండ్రి సాయిలు (0.20) మిట్టకడుపుల నర్సింహ్మా తండ్రి సాయిలు(0.20) తాడెం నర్సహ్మా భర్త విష్ణు (0.39) | 449 | 439 | 443 | 440 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 443 | పట్టా | తరి | 1.36 | తలకంటి జంగమ్మ భర్త రఘుమారెడ్డి (1.36) | 449 | 437 | 444 | 442 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 388 | పట్టా | మెట్ట | 2.26 | కుమ్మరి గాలేన్న తండ్రి కాశన్న (0.15) కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.15) కుమ్మరి నారయ్య తండ్రి బాలయ్య (0.15) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.15) కల్లు జైపాల్రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.15) కల్లు విజయ భర్త రాజేశ్వరెడ్డి (0.15) కె విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి తిర్పతిరెడ్డి (0.16) | 439 | 387 | 389 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 223 | పట్టా | మెట్ట | 7.33 | యండి. నడిపి హుసేన్ తండ్రి బాలేసాబ్ (0.38) మహ్మద్ వలీ తండ్రి మహబూబ్ అలీ(0.19) యండి. లాల్ అహ్మద్ తండ్రి హుసేన్ (0.30) యండి. ఇబ్రహీం తండ్రి హుసేన్ (0.27) వడ్డె హుసేన్ తండ్రి రాములు (1.03) వడ్డె సత్యనారాయణ తండ్రి రాములు (1.02) యండి ఖాజా పాష తండ్రి నిరంజన్ (0.19) యండి. సుల్తాన్ తండ్రి మహబూబ్ అలీ (0.19) యండి. అబ్బాస్ తండ్రి మహబూబ్ అలీ (0.19) గౌసీయా బేగం భర్త బారీమామ్ (0.17) అసియా బేగం భర్త యండి. ఖదీర్ (1.00) | 224 | 229 | 221 | 227 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 224 | పట్టా | మెట్ట | 1.01 | కాగుల మల్లయ్య తండ్రి రాజన్న (1.01) | 218 | 223 | 219 | 225 /3 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 448 | పట్టా | తరి | 0.14 | కల్లు శంకరమ్మ భర్త నారాయణ రెడ్డి (0.02) కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.02) కల్లు రాజేశ్వర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి (0.02) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.02) కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.02) కల్లు ఇందిర భర్త సురేందర్ రెడ్డి (0.02) కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కల్లు తిరుపతిరెడ్డి (0.02) | 453 | 447 | 455 | 452 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 449 | పట్టా | మెట్ట | 7.08 | మిట్ట కడుపుల చిన్న నర్సింహ్మా తండ్రి సాయిలు (2.16) మిట్టకడుపుల నర్సింహ్మా తండ్రి సాయిలు (2.16) మాధవరం శరత్ బాబు తండ్రి వెంకటేశ్వర్‌రావు (1.08) మాధవరం సుకుమార్ రావు తండ్రి వసంతరావు (1.08) | 452 | 443 | 447 | 450 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 452 | పట్టా | మెట్ట | 1.26 | మాధవరం అర్జున్ రావు తండ్రి కేశవరావు (0.33) మాధవరం ప్రకాష్ రావు తండ్రి జగన్నాధరావు (0.33) | 464 | 449 | 457 | 451 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 457 | పట్టా | తరి | 0.02 | శ్రావణ్ కుమార్ రెడ్డి తండ్రి శ్యాంసుందర్‌రెడ్డి (0.02) | 459 | 456 | 458 | 452 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 389 | పట్టా | మెట్ట | 1.35 | జగత్పల్లి వెంకట్‌రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.25) జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.25) జగత్పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.25) | 439 | 393 | 391 | 388 | లేవు | లేవు | లేవు | లేవు |
| 16 | 439 | పట్టా | మెట్ట | 5.36 | కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.08) కల్లు కళావతమ్మ భర్త మోహన్రెడ్డి (0.08) కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.16) కల్లు రాజేశ్వర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి(0.02) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.08) కల్లు ఇదిర భర్త సురేందర్ రెడ్డి (0.02) కె విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి తిర్పతి రెడ్డి (0.08) కల్లు రాజేందర్‌రెడ్డి తండ్రి తిర్పతిరెడ్డి(0.08) కల్లు అరుంధతి భర్త జైపాల్రెడ్డి (0.08) కె అరుణ భర్త సుకుమార్ రెడ్డి (0.08) కల్లు రాణి భర్త విష్ణువర్ధన్ రెడ్డి (0.15) జగత్పల్లి భగవాన్ రెడ్డి తండ్రి బక్కయ్య(0.30) జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.10) జగత్పల్లి సుదర్శన్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి(0.10) జగత్పల్లి వెంకట్ రెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.20) జగత్పల్లి పర్వతే రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.20) జగత్పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.15) జగత్పల్లి జయమ్మ భర్త కృష్టారెడ్డి (0.30) జగత్పల్లి సునీత భర్త శ్రీనివాస్ రెడ్డి (0.10) | 441 | 388 | 437 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 17 | 458 | పట్టా | తరి | 1.38 | కల్లు కళావతమ్మ భర్త మోహన్ రెడ్డి (0.03) శ్రావణ్ కుమార్ రెడ్డి తండ్రి శ్యాంసుందర్‌రెడ్డి (1.11) కల్లు విమలమ్మ భర్త వెంకట్ రెడ్డి (0.05) కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.02) కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి(0.03) కల్లు విజయ భర్త రాజేశ్వర్ రెడ్డి (0.02) కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కల్లు తిరుపతి 38 (0.05) కల్లు అరుంధతి భర్త కల్లు జైపాల్ రెడ్డి (0.04) కె. అరుణ భర్త కె. సుకుమార్ రెడ్డి (0.03) | 460 | 455 | 237 | 457 | లేవు | లేవు | లేవు | లేవు |
| 18 | 441 | పట్టా | మెట్ట | 0.05 | మిట్ట కడుపుల చిన్న నర్సింహ్మా తండ్రి సాయిలు (0.02) మిట్ట కడుపుల నర్సింహ్మా తండ్రి సాయిలు (0.01) తాడెం నర్సమ్మ భర్త తాడెం విష్ణు (0.02) | 449 | 439 | 442 | 440 | లేవు | లేవు | లేవు | లేవు |
| 19 | 437 | పట్టా | తరి | 0.14 | జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.02) జగత్పల్లి సుదర్శన్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి(0.02) జగత్పల్లి ఇంద్రసేన రెడ్డి తండ్రి బాల్ రెడ్డి(0.01) జగత్పల్లి బుచ్చి రెడ్డి తండ్రి చిన్న వెంకటనారాయణ రెడ్డి (0.04) జగత్ పల్లి జంగమ్మ భర్త జగత్పల్లి వెంకటనారాయణ రెడ్డి (0.04) జగత్పల్లి సునీత భర్త జగత్పల్లి శ్రీనివాస్ (0.01) | 443 | 438 | 436 | 439 | లేవు | లేవు | లేవు | లేవు |
| 20 | 171 | పట్టా | తరి | 0.26 | మల్లెకేడి రాంచందర్ జి తండ్రి రామోజి (0.26) | 172 | 232 | 173 | 170 | లేవు | లేవు | లేవు | లేవు |
| 21 | 172 | పట్టా | తరి | 0.01 | కేతావత్ రాజేందర్ తండ్రి బాషా (0.01) | 175 | 171 | 173 | 170 | లేవు | లేవు | లేవు | లేవు |
| 22 | 338 | భూధాన్ పట్టా | మెట్ట | 1.13 | మల్లయ్య తండ్రి కాశన్న (0.24) కేతావత్ హన్మంతు తండ్రి సందర్పిడి (0.12) కేతావత్ శంకర్ తండ్రి రుప్ల(0.17) | 339 | 337 | 311 | 335 | లేవు | లేవు | లేవు | లేవు |
| 23 | 335 | పట్టా | మెట్ట | 2.14 | ఎడ్పుల సురేష్ తండ్రి పుల్లయ్య (0.22) కేతావత్ జయరాం తండ్రి గోర్య (0.11) కేతావత్ సోంట్లు తండ్రి గోర్య (0.12) కేతావత్ రాజు తండ్రి గోర్య (0.12) కేతావత్ ఠాకూర్ తండ్రి గోర్య (0.12) ఎడ్పుల అనీల్ తండ్రి రాములు (0.25) | 340 | 336 | 338 | 334 | లేవు | లేవు | లేవు | లేవు |
| 24 | 333 | లావుణి పట్టా | మెట్ట | 1.12 | కాట్రాజు పోశమ్మ భర్త చింతపల్లి కాశన్న(1.12) | 342 | 333 | 334 | 357 | లేవు | లేవు | లేవు | లేవు |
| 25 | 357 | లావుణి పట్టా | మెట్ట | 6.07 | కట్రాజు పర్వతాలు తండ్రి పెద్ద లింగయ్య(0.34) కట్రాజు నిరంజనమ్మ భర్త మల్లయ్య (0.34) ఉడుతనూరి వీరమ్మ భర్త కాశన్న (0.34) కట్రాజు సాయిలమ్మ భర్త ముత్యాలు (0.34) కట్రాజు బాలయ్య తండ్రి లింగయ్య (0.12) ఉడుతనూరి లింగయ్య తండ్రి చంద్రయ్య(0.33) నిమ్మల బాలయ్య తండ్రి లింగయ్య(0.34) నిమ్మల అలివేలు భర్త ఈశ్వర్ (0.32) | 356 | 360 | 334 | 358 | లేవు | లేవు | లేవు | లేవు |
| 26 | 358 | లావుణి పట్టా | మెట్ట | 7.09 | ఉడతనూరి కాశమ్మ భర్త పోశన్న (0.32) కాట్రాజు నర్సమ్మ భర్త లింగయ్య (0.32) ఉడతనూరి సాయిలు తండ్రి కాశన్న (0.32) రాయ పోశమ్మ భర్త స్వామి (0.32) కాట్రాజు వెంకటేష్ తండ్రి సలేశ్వరం (0.32) కాట్రాజు వెంకటమ్మ భర్త మశన్న (0.32) కాట్రాజు శ్రీశైలం తండ్రి సలేశ్వరం (0.32) కట్రాజు వెంకటయ్య తండ్రి ఉశన్న (0.32) ఉడుతనూరి అలివేలమ్మ భర్త మల్లయ్య (0.33) | 355 | 359 | 357 | 367 | లేవు | లేవు | లేవు | లేవు |
| 27 | 367 | పట్టా | మెట్ట | 5.12 | కుంచాల్ శ్రీనివాసులు తండ్రి రాములు (0.27) తలకంటి శ్యాంసుందర్రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి (0.19) పడాల భాలస్వామి తండ్రి రాములు (0.28) ఆడెపు లక్ష్మ మ్మ భర్త లక్ష్మ య్య (0.27) ఔట రంగయ్య తండ్రి చెన్నయ్య (0.27) వేములు తీర్పతయ్య తండ్రి చెన్నయ్య (0.28) గుల్ల రమేష్ తండ్రి పెద్ద లక్ష్మ య్య (0.28) బండారొల్లు శోభ భర్త నిరంజన్ (0.28) | 364 | 366 | 358 | 368 | లేవు | లేవు | లేవు | లేవు |
| 28 | 368 | పట్టా | మెట్ట | 4.20 | గుంటి అరుణ భర్త లక్ష్మ య్య (0.23) కుంచాల్ శ్రీనివాసులు తండ్రి రాములు (0.23) తలకంటి శ్యాంసుందర్ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి (0.13) కుంచాల్ దశరథం తండ్రి శ్రీను (0.23) పడాల భాలస్వామి తండ్రి రాములు (0.23) ఆడెపు లక్ష్మ మ్మ భర్త లక్ష్మ య్య (0.27) ఔట రంగయ్య తండ్రి చెన్నయ్య (0.23) వేములు తిర్పతయ్య తండ్రి చెన్నయ్య (0.24) వేముల పర్వతాలు తండ్రి చెన్నయ్య (0.01) | 369 | 363 | 367 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము : 72.36 | | | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సెక్షన్ 26 (3) ననుసరించి నిర్దేశిత నష్టపరిహరము సంబందిత భూ నిర్వాసితులు మరియు అధికారుల సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవడం జరిగినది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్ కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్ -1 నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO. 660 /LA/PP/Advt/Pub/2026-27

# ఎర్రకోటకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ:** దేశం ఒకపక్క స్వాతంత్ర్య దిన వేడుకలకు సిద్ధమవుతుంటే... మరోపక్క ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు, ఎర్రకోట, హైకోర్ట్ సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అధికారులకు శుక్రవారం ఒక ఈమెయిల్ వచ్చింది. దీనిలో ఢిల్లీలోని కోర్టులు, రైళ్లలో పేలుళ్లకు పాల్పడతామని హెచ్చరించారు. ఆగస్టు 15న ఈ పేలుళ్ల జరుపుతామని మెయిల్‌లో ఉంది. హైకోర్టును మధ్యాహ్నం 2.11 గంటలకు పేల్చేస్తామని అందులో పేర్కొన్నారు. ఢిల్లీని ఖలిస్థాన్‌లో భాగంగా చేయాలనే లక్ష్యంతో ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో పేర్కొన్నారు. సిక్కులకు న్యాయం చేయడంలో ఢిల్లీ హైకోర్టు విఫలమైనట్లు, అందులోనూ 1984లో జరిగిన సిక్కు అల్లర్ల కేసులో బాధిత సిక్కులకు కోర్టు న్యాయం చేయలేకపోయిందని, అందుకే ఢిల్లీ హైకోర్టును పేల్చుస్తామని మెయిల్‌లో వివరించారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3ని పేల్చేస్తామన్నారు. జామ్‌నగర్ హౌజ్, ఝుండేవాలన్ బిల్డింగ్ వంటివాటికి కూడా బాంబు హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకటించారు. బాంబు బెదిరింపుల ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గట్టి నిఘా, బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిపోయే రూట్లలో తనిఖీలు చేపడుతున్నారు. రద్దీ ప్రదేశాల్లో కూడా తనిఖీలు చేపట్టారు. హైకోర్టు, ఎయిర్‌పోర్టులలో భద్రతను మరింతకట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో శనివారం మోదీ అధ్వర్యంలో జరగనున్న స్వాతంత్ర్య వేడుకలకు ఎర్రకోట ముస్తాబవుతోంది. భారీ భద్రత ఏర్పాటు చేశారు.

# సొరంగంలోకి నీరు...ఏడుగురి మృతి



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో జల విద్యుత్ ప్రాజెక్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న టన్నెల్‌లోకి ఒక్కసారిగా నీరు, బురద చేరింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మరణించగా, 14 మందికి గాయాలయ్యాయని అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో ముగ్గురు కార్మికులు గల్లంతయ్యారని, వారి కోసం గాలిస్తున్నామని అన్నారు. మాయాపూర్ (పిపల్‌కోటి) వద్ద ఉన్న ఒక సొరంగంలో ఈ ఘటన జరిగిందని, కొండచరియలు విరిగిపడటం, భూమి కుంగిపోవడంతో టన్నెల్‌లోకి సగభాగం శిథిలాలు, నీటితో నిండి పోయిందని అన్నారు. సొరంగంలో సగం భాగం శిథిలాలు, నీటితో నిండి పోవడంతో కార్మికులు అందులో చిక్కుకుపోయారు. గురువారం ఈ ఘటన జరిగిన సమయంలో టన్నెల్‌లో సుమారు 22మంది కార్మికులు ఉన్నారని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి ఎన్.కె.జోషి తెలిపారు. గాయపడిన వారిని గోపేశ్వర్ జిల్లా ఆస్పత్రికి తరలించారని అన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఇండోటిబెటర్ బోర్డర్ పోలీస్, పోలీసులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# విజయ్ ప్రభుత్వానికి 'సుప్రీం'లో ఊరట

**చెన్నై:** కరూర్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలిస్తూ తమిళనాడు సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయానికి సుప్రీంకోర్టు మద్దతు లభించింది. ఈ నియామకాలు చెల్లవు అంటూ ఇటీవల మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. ఈ మేరకు జస్టిస్ జేబీ పర్ది వాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్ అధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... తమిళనాడులో గత ఏడాది సెప్టెంబరు 27న కరూర్ పట్టణంలో తొక్కిసలాట జరిగింది. టీవీకే అధినేత విజయ్ నిర్వహించిన బహిరంగ సభ సందర్భంగా జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మృతి చెందారు. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన విజయ్... కరూర్ బాధితులైన పలువురి కుటుంబాలకు ప్రభుత్య ఉద్యోగాలు ఇచ్చారు. జులై 10న ఆయన నియామక పత్రాలు అందజేశారు. అయితే, ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రమాద మతులకు ఏ ప్రాతిపదికన ప్రభుత్య ఉద్యోగం ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారి ఉద్యోగ నియామకాల్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు... ప్రభుత్వ ఆదేశాలు చెల్లవని పేర్కొంది. ఈ ఉద్యోగ నియామకాల్ని రద్దు చేసింది. ఇలా చేస్తే, ఇదేతరహా విజ్ఞాపనలు ఇంకా పెరుగుతాయని పేర్కొంది. ఇలా పరిహారం కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం చెల్లదని, ఎందరో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని హైకోర్టు పేర్కొంది. ఉద్యోగాలు అర్హతతో సాధించుకోవాలని సూచించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, ఆర్.శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. తాము కల్పించిన ప్రభుత్వ ఉద్యోగాల్ని హైకోర్టు రద్దు చేయడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు... మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. ''మీరు ప్రభుత్వ పాలసీనే ప్రశ్నిస్తారా... కుటుంబానికి ఆదాయం అందించే వ్యక్తి మరణిస్తే వారి కొడుకుకు లేదా కూతురుకు ఉపాధి కింద ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వకూడదా'' అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# భారత్ సహనాన్ని బలహీనత అనుకోవద్దు : అజిత్ దోవల్

**న్యూఢిల్లీ:** భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఎన్ఎస్ఏ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చెపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ దోవల్ ఈ సిరీస్‌లో కీలక వివరాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాం. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్కైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రాఆర్డినరి
పబ్లిషడ్ ఆథారిటి

No.G2/40/2026 తేది: 07.07.2026.
Gaz.No.140/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**

**(Declaration) రూడీ ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిర్మాణ నిమిత్తము కొండనాగుల గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 10.00 గుంటలు/ సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 10.00 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: కొండనాగుల | మండలం: బల్మూర్ | జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 124 | పట్టా | మెట్ట | 0.08 | మండల మల్లయ్య తండ్రి బుచ్చయ్య(0.08) కె. సుక్కమ్మ భర్త చంద్రయ్య కె. పద్మమ్మ భర్త పుల్లయ్య జి. చంద్రమ్మ భర్త కాశన్న గంధం మహేష్ తండ్రి ఖాసీం గంధం నరేందర్ తండ్రి పర్వతాలు మండల చిన్నమ్మ భర్త కృష్ణయ్య మండల శ్రీను తండ్రి వెంకటయ్య మండల ముసలయ్య తండ్రి వెంకటయ్య మండల చిన్న బాలయ్య తండ్రి వెంకటయ్య మండల వెంకయ్య తండ్రి బుర్రయ్య మండల బాలస్వామి తండ్రి బూరయ్య మండల పెద్ద బాలయ్య తండ్రి వెంకటయ్య | 62 | 125 | 157 | 122 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 157 | పట్టా | మెట్ట | 2.13 | మండల కృష్ణయ్య తండ్రి బూరయ్య (0.17) మండల బాలస్వామి తండ్రి బూరయ్య (0.18) మండల వెంకటయ్య తండ్రి బూరయ్య (0.18) మండల మల్లయ్య తండ్రి బుచ్చయ్య (0.36) మండల శ్రీను తండ్రి వెంకటయ్య (0.04) గాజుల పెంటయ్య తండ్రి లక్ష్మ య్య గాజుల గణేష్ తండ్రి కోటయ్య గాజుల మల్లయ్య తండ్రి ఉసేన్ మండల ముసలయ్య తండ్రి వెంకటయ్య మండల చిన్న బాలయ్య తండ్రి వెంకటయ్య మండల వెంకయ్య తండ్రి బుర్రయ్య మండల చిన్నమ్మ భర్త కృష్ణయ్య పెర్మల వెంకటయ్య తండ్రి కాశయ్య మండల పెద్ద బాలయ్య తండ్రి వెంకటయ్య | 61 | 156 | 158 | 124 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 125 | పట్టా | మెట్ట | 1.33 | గంధం లింగయ్య తండ్రి (0.34) లండసాని జగన్ తండ్రి అంతయ్య (0.39) లగిశెట్టి రాజమ్మ భర్త వెంకటయ్య పొల్కంపల్లి లక్ష్మ మ్మ భర్త శాయిలు యం.డి. ఖాసీం తండ్రి అబ్దుల్ వాహెబ్ మహ్మద్ ఖాజాఖలిలోద్దీన్ తండ్రి జమిరోద్దీన్ సల్వారి మల్లమ్మ భర్త రాంచంద్రయ్య కిన్నెర జానకమ్మ భర్త శంకరయ్య తిరుపతమ్మ భర్త పెద్ద వెంకటయ్య బాలమ్మ భర్త వెంకటయ్య ఇమ్మడి ఎల్లమ్మ భర్త వెంకటయ్య గందం శ్రీశైలం తండ్రి రాములు గంధం పవన్ జైన్ తండ్రి రాములు ఇమ్మడి బాలకాశమ్మ భర్త బక్కయ్య ఇమ్మడి బాలయ్య తండ్రి చెన్నయ్య | 124 | 123 | 156 | 121 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 156 | పట్టా | మెట్ట | 0.06 | పోల్కంపల్లి లక్ష్మ మ్మ భర్త గాజుల సాయిలు (0.06) మహ్మద్ వాహిదుద్దీన్ తండ్రి అబ్దుల్ వాహిద్ మహ్మద్ జహిరోద్దీన్ తండ్రి తాహెరొద్దీన్ మహ్మద్ ఖాజాఖలిలోద్దీన్ తండ్రి జమిరోద్దీన్ కస్తూరి సందీప్ తండ్రి పాండు కస్తూరి సిద్దార్థ్ కుమార్ తండ్రి చంద్రశేఖర్ కె.కళావతి భర్త వేణుగోపాల్ కస్తూరి శరత్ కుమార్ తండ్రి శ్రీనివాసులు మందాల వెంకటయ్య తండ్రి నారాయణ ఇమ్మడి బాలకాశయ్య తండ్రి బక్కయ్య ఇమ్మడి బాలయ్య తండ్రి చెన్నయ్య లండసాని జగన్ తండ్రి అంతయ్య | 157 | 155 | 160 | 125 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 126 | పట్టా | మెట్ట | 3.02 | శ్రీపతిరావు తండ్రి లక్ష్మ ణరావు (3.02) దేవినేని జితేందర్ రావు తండ్రి శ్రీపతిరావు యం. విమల భర్త రవీందర్ రెడ్డి పి. మంజుల భర్త చిన్న సాయిరెడ్డి | 125 | 127 | 154 | 121 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 127 | పట్టా | మెట్ట | 2.16 | చెర్క సావిత్రి భర్త బాల్ రాజు (1.08) బెస్త లింగం తండ్రి భుజంగం (1.08) చింత భాస్కర్రెడ్డి తండ్రి లింగారెడ్డి యం. విమల భర్త రవీందర్ రెడ్డి | 126 | 135 | 154 | 128 | టేకు | 20 | పైప్ లైన్ | 1 |
| 7 | 154 | పట్టా | మెట్ట | 0.02 | బెస్త లింగం తండ్రి భుజంగం (0.02) అంబటి లింగయ్య తండ్రి లక్ష్మ య్య దేవినేని జయ భర్త శ్రీపతిరావు చింత రత్నమ్మ భర్త భాస్కర్ రెడ్డి | 155 | 135 | 140 | 127 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము : 10.00 | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

Sd/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసే), యూనిట్ -I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
Sd/- అదనపు కలెక్టరు నాగర్ కర్నూల్
Sd/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO. 667/LA/PP/Advt/Pub/2026-27

## మధ్యప్రాచ్యం దిశగా అమెరికా యుద్ధ నౌక



వాషింగ్టన్: అమెరికా నౌకాదళానికి చెందిన 'యుఎస్ఎస్ జార్జ్ వాషింగ్టన్' యుద్ధ విమాన వాహక నౌక మధ్యప్రాచ్యం వైపు బయలుదేరింది. సుదీర్ఘకాలంగా అక్కడ మోహరించిన 'యుఎస్ఎస్ అబ్రహాం లింకన్'లో సరఫరా కొరత, సిబ్బంది మానసిక ఆరోగ్య సమస్యలపై నివేదికలు వెలువడిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. జార్జ్ వాషింగ్టన్ గత వారం వియత్నాంలోని దా నాంగ్ నుంచి బయలుదేరి, సింగపూర్ జలసంధి, మలక్కా జలసంధి మీదుగా హిందూ మహాసముద్రం వైపు ప్రయాణిస్తోంది. ఇది లింకన్ స్థానాన్ని భర్తీ చేయనున్నట్లు సమాచారం. లింకన్ గత నవంబర్‌లో శాన్ డియాగో నుంచి బయలుదేరి, జనవరిలో మధ్యప్రాచ్యానికి చేరుకుంది. ఇరాన్‌తో అమెరికా యుద్ధానికి మద్దతుగా పనిచేస్తున్న ఈ నౌక వరుసగా 240 రోజులకు పైగా సముద్రంలో ఉండి రికార్డు సృష్టించింది. యుద్ధ పరిస్థితుల కారణంగా మధ్యప్రాచ్యంలోని సంప్రదాయ సరఫరా కేంద్రాలకు అంతరాయం ఏర్పడటంతో ఆహారం, పరిశుభ్రత, తపాలా సరఫరాల్లో కొరత ఏర్పడిందని నౌకాదళం అంగీకరించింది. లింకన్‌లో సిబ్బంది మానసిక ఆరోగ్యంపై ఆందోళనలు కూడా వ్యక్తమయ్యాయి. ఆత్మహత్య ఆలోచనలు లేదా ప్రయత్నాలు పెరిగినట్లు ఆధారాలు లేవని నౌకాదళం చెప్పింది. అయితే దీనికి సంబంధించిన గణాంకాలను వెల్లడించలేదు. ఆగస్టు ప్రారంభంలో ఓ నావికుడు నౌక నుంచి సముద్రంలో పడిపోగా, సిబ్బంది వెంటనే రక్షించి చికిత్స అందించారు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు నౌకలో పరిస్థితులపై దర్యాప్తు, పారదర్శకత కోరుతున్నారు. అయితే రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఈ సమస్యలపై వచ్చిన నివేదికలను ఖండిస్తూ, సిబ్బందికి అవసరమైన సహాయం అందిస్తున్నామని చెప్పారు. సుదీర్ఘ మోహరింపులు సిబ్బంది సంక్షేమంతో పాటు నౌకల నిర్వహణపై కూడా ఒత్తిడిని పెంచుతున్నాయి.

## పాలస్తీనీయుల ఇళ్ల ముట్టడి

# వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెలీల దుశ్చర్య

ఖుసా: ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో స్థిరపడిన ఇజ్రాయెలీలు అనుహ్యంగా పాలస్తీనీయుల ఇళ్లను ముట్టడించడం ప్రపంచ వ్యాప్తంగా అలజడి సృష్టించింది. ఖుసా పట్టణ శివారులో మూడు పాలస్తీనీ ఇళ్లను ఇజ్రాయెలీ సెట్లర్లు ఐదు రోజుల పాటు చుట్టుముట్టారు. కుటుంబాలు ఇళ్ల నుంచి సురక్షితంగా బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీనితో ఆహారం, నీరు లేక, ఆ ఇళ్లలోని వారు అల్లాడిపోయారు. తమ ఇళ్లకు విద్యుత్ సరఫరాలను కూడా నిలిపివేశారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. కాగా, ఈ ఘటనపై అమెరికా తీవ్రంగా స్పందించింది. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని 'ఉగ్రవాదుల'గా భావించాల్సి అమెరికా రాయబారి మైక్ హకబీ అభివర్ణించారు. పాలస్తీనీ సాయుధ గ్రూపులకు ఉపయోగించే పదాన్ని ఇజ్రాయెలీ సెట్లర్లకు అమెరికా అధికారి ఉపయోగించడం అసాధారణమైన పరిణామంగా ఎపి న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెలీ స్థిరనివాస విధానానికి గతంలో గట్టి మద్దతు ఇచ్చిన నేపథ్యంలో హకబీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇజ్రాయెలీ సైన్యం కూడా ముట్టడిని చట్టవిరుద్ధమైన, ఖండించాల్సిన, ఆమోదయోగ్యం కాని చర్యగా పేర్కొంది. ఖుసాను మూసివేసిన సైనిక ప్రాంతంగా ప్రకటించింది, రెండు అక్రమ స్థిరనివాస కేంద్రాలను తొలగించింది. అయితే సెట్లర్లు మళ్లీ అక్కడికి వచ్చి సైనికులతో ఘర్షణకు దిగారు. స్థానికుల ప్రకారం, సైన్యం వెళ్లిన తర్వాత వారు తిరిగి వస్తున్నారు. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెలీ సెట్లర్ల హింస ఇటీవలి సంవత్సరాల్లో పెరిగింది.



ఐక్యరాజ్యసమితి ప్రకారం 2026లో ఇప్పటివరకు ఖుస్రాలోనే అత్యధిక సెట్లర్ల దాడులు నమోదయ్యాయి. మార్చిలో 25 ఏళ్ల పాలస్తీనీయుడు కాల్పుల్లో మరణించగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. పాలస్తీనా అధికారుల ప్రకారం ఈ ఏడాది స్థిరనివాసులు, ఇజ్రాయెలీ సైనికుల దాడుల్లో 87 మంది పాలస్తీనీయులు మరణించారు. 1,476 స్థిరనివాసుల దాడులు నమోదయ్యాయి. వెస్ట్ బ్యాంక్‌లో సుమారు 28 లక్షల మంది పాలస్తీనీయులు, 5.6 లక్షలకు పైగా ఇజ్రాయెలీ స్థిరనివాసులు నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో శాంతి చర్చలు దశాబ్దానికి పైగా జరగలేదు.

## క్లాక్టన్ ఉప ఎన్నికలో ఫరాజ్ విజయం

లండన్: బ్రిటన్‌లో జరిగిన క్లాక్టన్ ఉప ఎన్నికల్లో వలస వ్యతిరేక రిఫార్మ్ యుకె పార్టీ నేత నైజెల్ ఫరాజ్ 63 శాతం ఓట్లతో విజయం సాధించారు. ఈ విజయంతో ఆయన గత నెల రాజీనామా చేసిన పార్లమెంట్ స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. 'కౌంట్ బినోఫేస్' పేరుతో పోటీ చేసిన ప్రముఖ హాస్యనటుడు జాన్ హార్వే 27 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. చెత్త డబ్బా ఆకారపు హెల్మెట్‌తో ప్రచారం చేసిన బినోఫేస్‌కు ఇది ఎనిమిదో ఎన్నిక. ఇదే అత్యుత్తమ ఫలితం. ప్రధాన రాజకీయ పార్టీలు ఫరాజ్ ఉప ఎన్నికను రాజకీయ స్టంట్‌గా అభివర్ణించి పోటీకి దూరంగా నిలిచాయి. దీంతో 34 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓటింగ్ జరిగిన రోజు ఈ ఏడాదిలో బ్రిటన్‌లో అత్యంత వేడి రోజుగా నమోదైంది. ఫలితంగా పోలింగ్ 44 శాతానికి పరిమితమైంది. ఈ ఫరాజ్ విజయం సాధించినప్పటికీ, ఆయనపై ఉన్న కేసు విచారణ ముగియదు. 2024లో క్రిప్టోకరెన్సీ బిలియనీర్ క్రిస్టోఫర్ హార్బోర్న్ నుంచి అందుకున్న 50 లక్షల పౌండ్ల బహుమతిని వెల్లడించలేదన్న ఆరోపణపై పార్లమెంటరీ ప్రమాణాల పర్యవేక్షణ సంస్థ విచారణ కొనసాగించనుంది. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణయితే, ఆయన మరోసారి పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయే అవకాశం ఉంది.

## రెచ్చగొడుతున్న అమెరికా–దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు



పాంగ్యాన్: అమెరికా–దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా తీవ్రంగా వ్యతిరేకించింది. సోమవారం ప్రారంభం కానున్న 'ఉల్చి ఫ్రీడం షీల్డ్' విన్యాసాలు గత ఏడాదికంటే మరింత రెచ్చగొట్టే విధంగా, యుద్ధానికి సన్నాహకంగా ఉన్నాయని ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆరోపించింది. ఈ నేపథ్యంలో తమ భద్రతకు ముప్పు ఏర్పడితే చట్టబద్ధమైన ఆత్మరక్షణ హక్కును నిర్ణయాత్మకంగా వినియోగిస్తామని హెచ్చరించింది. అమెరికా, దక్షిణ కొరియా మాత్రం ఈ విన్యాసాలు రక్షణాత్మకమైనవేనని, ఉత్తర కొరియా నుంచి ఎదురయ్యే ముప్పులను ఎదుర్కొనే సైనిక సన్నద్ధతను పెంచడమే తమ లక్ష్యమని చెబుతున్నాయి. గత వారం ఉత్తర కొరియా తూర్పు తీరంలో రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు దాని పొరుగు దేశాలు గుర్తించాయి. ఈ ప్రయోగాలపై ప్యాంగ్యాంగ్ అధికారికంగా స్పందించలేదు. అయితే, అమెరికా–దక్షిణ కొరియా విన్యాసాలను నిరసించేందుకు లేదా తన ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు ఈ పరీక్షలు నిర్వహించి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా–దక్షిణ కొరియా సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా గతంలో కూడా ఆయుధ పరీక్షలకు కారణంగా చూపింది. 2019లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు విఫలమైన తర్వాత కిమ్ జోంగ్ ఉన్ అణ్వాయుధ, క్షిపణి సామర్థ్యాలను మరింత పెంచడంపై దృష్టి పెట్టారు. అదే సమయంలో రష్యాతో సైనిక సంబంధాలను బలోపేతం చేసిన ఉత్తర కొరియా, ఉక్రేన్ యుద్ధంలో రష్యాకు సైనికులు, మందుగుండు సామగ్రిని అందిస్తోంది. చైనాతోనూ సంబంధాలను మరింత విస్తరించేందుకు కిమ్ ప్రయత్నిస్తున్నారు..

## యుద్ధ విమాన వాహక నౌకల్లో మళ్లీ 'కాటాపల్ట్' వ్యవస్థ

●నౌకాదళానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశం

వాషింగ్టన్: నౌకాదళంలోని అత్యాధునిక ఫోర్డ్ తరగతి విమాన వాహక నౌకల్లో యుద్ధ విమానాలను ప్రయోగించేందుకు ఉపయోగిస్తున్న విద్యుదయస్కాంత వ్యవస్థను తొలగించి, పాత ఆవిరి ఆధారిత కాటాపల్ట్ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. ఈ మేరకు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి, రక్షణ శాఖ, నౌకాదళం రెండు నెలల్లోగా ఈ మార్పులకు సంబంధించిన ప్రణాళికలను సమర్పించాలి. విద్యుదయస్కాంత ఆయుధ లిఫ్టులను కూడా మార్చాలని ట్రంప్ ఆదేశించారు. ఈ మార్పు వల్ల అమెరికా నౌకాదళానికి భారీగా ఖర్చు పెరిగే అవకాశం ఉంది. కొత్త విద్యుదయస్కాంత వ్యవస్థతో పోలిస్తే ఆవిరి కాటాపల్ట్‌లను నిర్వహించేందుకు ఎక్కువ మంది సిబ్బంది అవసరం. నిర్వహణ కష్టతరం. ప్రస్తుతం నౌకాదళం యుద్ధ నౌకల్లో సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్న సమయంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏడాది ప్రారంభంలో నౌకాదళంలో సుమారు 20,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ట్రంప్‌కు ఈ సాంకేతికతపై మొదటి నుంచే అభ్యంతరాలు ఉన్నాయి. 2017లోనే ఆయన



విద్యుదయస్కాంత కాటాపల్ట్‌కు తగిన శక్తి లేదని విమర్శించి, పాత ఆవిరి వ్యవస్థను ఉపయోగించాలని అన్నారు. అయితే చైనా కొత్త విమాన వాహక నౌకల్లో ఇదే విద్యుదయస్కాంత సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఫ్రాన్స్ కూడా తన కొత్త విమాన వాహక నౌకలో ఈ వ్యవస్థను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ట్రంప్ ఆదేశాల ప్రకారం మార్పులు మొదట 'యూఎస్ఎస్ డోరిస్ మిల్లర్'లో చేపట్టాలి. అయితే దాని కాటాపల్ట్, విమానాలను ఆపే వ్యవస్థల నిర్మాణం ఇప్పటికే సగం పూర్తయిందని వాటి తయారీ సంస్థ జనరల్ అటామిక్స్ తెలిపింది. ఇప్పుడు డిజైన్ మార్చడం వల్ల భారీ వ్యయం, ఆలస్యం, సాంకేతిక సమన్వయ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇఎంఎఎల్ఎస్ వ్యవస్థతో విమానాలను అధిక వేగంతో ప్రయోగించవచ్చు. దాన్ని నిర్వహించేందుకు సిబ్బంది సంఖ్య కూడా గణనీయంగా తగ్గుతుంది. యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌లో కాటాపల్ట్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సుమారు 12 మంది నుంచి ఇద్దరికి తగ్గించారు. తాజా నిర్ణయం ఈ ఆధునికీకరణకు అడ్డుకట్ట వేసే చర్యగా కనిపిస్తోంది..

## 40 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి, డాక్యుమెంట్ల వివరాలు, మొబైల్ నెంబర్, ఆధార్, ఓటర్ ఐడి, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు వివరాలు కూడా సేకరించనున్నారు. లద్దాక్, జమ్మకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో సెప్టెంబరు ఒకటి నుంచి 30వ తేదీ వరకు జనాభా లెక్కల సమాచారాన్ని సేకరించనున్నారు. దేశంలోని మిగితా ప్రాంతాల్లో వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ జరగనుంది. తొలిసారి కులం వివరాలను సేకరించనున్నారు. గత ఏడాది ఏప్రిల్ 30న ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ భేటీలో కుల వివరాల సేకరణ కూడా చేపట్టాలని నిర్ణయించారు. జనాభా లెక్కల ప్రక్రియ డిజిటల్ విధానంలో జరగనుంది. జనాభా లెక్కల నిర్వహణ కోసం కేంద్రం సుమారు రూ.11 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

### కుల గణన విధానంపై సందేహాలున్నాయి : కాంగ్రెస్

కుల గణన విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కాంగ్రెస్ శుక్రవారం తీవ్ర సందేహాలు వ్యక్తం చేసింది. ప్రజలు చెప్పిన వివరాలను యథాతథంగా నమోదు చే యడం తప్ప, ముందుగా సిద్ధం చేసిన కులాల జాబితాను ఉపయోగించకపోవడం ఈ ప్రక్రియ పట్ల అనుమానాలకు తావిస్తోందని పే ర్కొంది. బీహార్, తెలంగాణ రాష్ట్రా ల్లో నిర్వహించిన కుల సర్వేల మాదిరిగానే ముందుగా సిద్ధం చేసిన రాష్ట్రాల వారీ జాబితాతో కులానికి సంబంధించిన ప్రశ్నను అడిగి... తగిన సమాధానాన్ని టిక్ చేసే పద్ధతిని అనుసరిస్తారని ఆశించామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ తెలిపారు. 'దురదష్టవశాత్తు అలా జరగలేదు. ఇది ప్రభుత్వ ఉద్దేశంపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోంది' అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టిఎంసి నుంచి 15 టిఎంసిలకు పెంచడంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్‌టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును లబ్ధిదారుల విజ్ఞప్తుల మేరకు మరో 3 నెలలు పాటు అక్టోబర్ 31వ తేదీ వరకు పొడిగించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ ఇవ్వాలని, ఐటిఐలు, ఎటిసిలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని, 86 యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయంతీసుకుంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. దాదాపు మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన తీర్మాణాలను సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపి రఘురామిరెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించినట్లే ఈ ఏడాది కూడా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0ను డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించాలని ప్రాథమికంగా మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, జి.వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. గత ఏడాది 'తెలంగాణ రైజింగ్–2047 విజన్'ను ఆవిష్కరించినట్లే ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు, వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబం

## ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్

ధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించిందన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుండగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, కొత్తగా కుటుంబీకుల పేర్లను కూడా నమోదు చేసిందని, తద్వారా 62 లక్షల మందికి కొత్తగా లబ్ధి చేకూర్చిందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 3.42 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులున్నారని, వీరికి స్మార్ట్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు.

### మంత్రివర్గం మరిన్ని నిర్ణయాలు : ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్

వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. యాసంగి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి 81.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో 63.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం సేకరిస్తుంది. మిగతా 17.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ–వేలం ద్వారా విక్రయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇటీవల ముక్కజొన్న వేలంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రాబట్టుకున్న నేపథ్యంలో ఈ మిగులు ధాన్యానికి కూడా క్వింటాల్‌కు రూ.2389 బేసిక్ ప్రైస్ నిర్ణయించి ఈ వేలం ద్వారా ధాన్యం అమ్మాలని మంత్రివర్గం నిర్ణయించింది. వైఐఎస్‌యు పరిధిలోకి ఐటిఐలు, ఎటిసిలు, పాలిటెక్నిక్ కాలేజీలు రాష్ట్రంలోని ఐటిఐలు, ఎటిసిలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యు) పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న వీటన్నింటినీ ఇకపై శక్తి శాఖ పరిధిలోకి విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

### 86 యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు

ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల్లోనూ వీలైనంత తొందరగా స్థల సేకరణ చేసి, నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన చోట వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది.

### రూ.200 కోట్లతో 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్'

కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోరిక్షాలుండగా, వీటిని ఈవీ (విద్యుత్తు వాహనాలుగా) మార్చేందుకు రూ.200 కోట్లతో 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్' అమలుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1 లక్ష 50 వేలు సబ్సిడీ అందించాలని తీర్మానించింది. ప్రస్తుతం ఉన్న ఆటోకు విద్యుత్ కిట్ అమర్చుకోవటం లేదా పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త విద్యుత్ ఆటో కొనుగోలు చేసుకునేందుకు ఈ పథకం ద్వారా అవకాశం కల్పించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## విద్యార్థులే శిల్పులు

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తును కాపాడటానికి ప్రతిఒక్కరూ ఉమ్మడి, సమష్టి కృషితో సహకరించాలని రాష్ట్రపతి నొక్కిచెప్పారు. 'ప్రభుత్వ పరీక్షలు మన విద్యార్థులకు అవకాశాల ద్వారాలుగా మారతాయి. ఈ పరీక్షలను సంస్కరించడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ పరీక్షలలో అక్రమ పద్ధతుల వాడకాన్ని పూర్తిగా అరికట్టడం, పరీక్షా వ్యవస్థను యువతకు మరింత పారదర్శకంగా, మరింత సురక్షితంగా, మరింత విశ్వసనీయంగా మార్చడమే ఈ సంస్కరణల లక్ష్యాలు' అని ఆమె అన్నారు. యువ పౌరులలోని పారిశ్రామిక స్ఫూర్తిని హైలైట్ చేస్తూ, యువత ఉద్యోగాల కోసం వెతకడం కంటే ఉద్యోగాలను సృష్టించే సంస్కృతిని ఎక్కువగా అలవర్చుకుంటున్నారని ఆమె అన్నారు. యువత శారీరక, మానసిక క్షేమమే దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, వారిని ప్రోత్సహించే సమిష్టి బాధ్యత కుటుంబాలు, సమాజంపై ఉందని రాష్ట్రపతి అన్నారు. 'ఖేలో ఇండియా' ప్రతిష్ఠాత్మక కార్యక్రమం కింద యువత అభివృద్ధికి, దేశ నిర్మాణానికి క్రీడలు ఒక కీలక సాధనమన్నారు. భారత సాయుధ దళాల 'సాటిలేని శౌర్యాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు. కచ్చితమైన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లను అమలు చేయగల దేశ సామర్థ్యాన్ని ఆపరేషన్ సింధూర్ ప్రదర్శించిందని, ఉగ్రవాద శక్తులు, వారి వెనుక ఉన్నవారు ఎక్కడ దాక్కున్నా పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందనే గట్టి సందేశాన్ని పంపిందని ఆమె అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ వంటి చారిత్రక వేడుకలతో పాటు ఆ సైనిక చర్య వార్షికోత్సవాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇది మానవత్వానికి విరోధమైన శక్తులను అధిగమించే భారతదేశ సంప్రదాయాన్ని పునరుద్ఘాటించింది. ఉగ్రవాద వ్యతిరేక వైఖరితో పాటు తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రస్తావించారు. ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయాన్ని 'మన దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒక నిర్ణయాత్మక చర్య'గా ఆమె అభివర్ణించారు. దశాబ్దాల పోరాటం తర్వాత నక్సలిజం నిర్మూలన దేశానికి ఒక స్మారక విజయం అని ఆమె పేర్కొన్నారు. దేశ నాగరిక వారసత్వంపై రాష్ట్రపతి మాట్లాడుతూ గత సంవత్సరం 12 మరాఠా సైనిక కోటలను జాబితాలో చేర్చిన తరువాత, బుద్ధ భగవానుడి మొదటి ఉపన్యాసం జరిగిన ప్రదేశమైన సారనాథ్‌ను ఈ సంవత్సరం యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చినట్లు తెలిపారు. భారతదేశం గాఢమైన ఆధ్యాత్మిక స్మారక చిహ్నాలను, సైనిక బలం, స్థితిస్థాపకతకు చారిత్రక చిహ్నాలతో గర్వంగా సమతుల్యం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.

## పెంపు (మొదటి పేజీ తరువాయి)

కలిపి మొత్తం ఏడేళ్ల అదనపు వయోపరిమితి వర్తించనుంది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ (సర్వీసెస్‌ఎ) శుక్రవారం జీవో ఎంఎస్ నంబర్ 122 జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఆయా యూనిఫామ్డ్ సర్వీసుల నియామకాలకు అర్హత సాధించలేకపోతున్న అనేక మంది నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో పాల్గొనే అవకాశం లభించనుంది.

### నిరుద్యోగుల విజ్ఞప్తులపై నిర్ణయం

ప్రత్యక్ష నియామకాల్లో గరిష్ఠ వయోపరిమితిని సడలించాలని పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయి. ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించిన ప్రభుత్వం.. మరింత మంది యువతకు నియామక ప్రక్రియలో పోటీ పడే అవకాశం కల్పించేందుకు వయోపరిమితిని పెంచాలని నిర్ణయించింది.

### ఏ శాఖలకు వర్తింపు?

ఈ వయోపరిమితి పెంపు పోలీస్, ఫైర్, ప్రిజన్స్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్, ట్రాన్స్పోర్ట్, ఫారెస్ట్ శాఖల్లోని యూనిఫామ్డ్ సర్వీసుల పోస్టులకు వర్తిస్తుంది. ఇప్పటికే 2026 మే 18 నుంచి ఐదేళ్ల వయోసడలింపు అమల్లో ఉండగా.. తాజా నిర్ణయంతో దానికి మరో రెండేళ్లు అదనంగా కలిపారు. అంటే సంబంధిత నియామకాల్లో నిబంధనల ప్రకారం నిర్దేశించిన గరిష్ఠ వయోపరిమితికి మొత్తం ఏడేళ్ల వరకు అదనపు సడలింపు లభించనుంది. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో కానిస్టేబుల్, ఎస్ఐ తదితర యూనిఫామ్డ్ పోస్టుల నియామకాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ నిర్ణయం ప్రయోజనం చేకూర్చనుంది. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు, టీఎస్పీఎస్సీతో పాటు సంబంధిత శాఖలకు ప్రభుత్వం తాజా ఉత్తర్వులను పంపించింది. యువత విజ్ఞప్తులపై ప్రభుత్వం స్పందించి వయోపరిమితిని పెంచడంతో యూనిఫామ్డ్ సర్వీసుల ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

(మొదటి పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ నెక్లెస్ రోడ్ చౌరస్తాలో ఒకవైపు అంబేద్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, మరోవైపు పివి నరసింహారావు, మరోవైపు జ్యోతిబా పూలే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం గర్వకారణమన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువు ఒక్కటే మార్గమని చాటి చెప్పారని సిఎం పేర్కొన్నారు. తాను చదువుకోవడమే కాకుండా తన సతీమణి సావిత్రీబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. పూలే దంపతులు దశాబ్దాల క్రితం మరణించినప్పటికీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారంటే వారి ఆలోచనల గొప్పతనం అర్థమవుతుందన్నారు.

### విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

తమ ప్రభుత్వం పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని, కుల నిర్మూలన, సామాజిక చైతన్యం రావాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ స్థాయి నుంచే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి కోర్సుల సర్టిఫికెట్లు ఉంటేనే ఉద్యోగం వచ్చే రోజులు పోయాయని సిఎం అన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను కూడా నేర్పిస్తున్నామని, స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరన్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని, సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్న నేపథ్యంలో విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని సిఎం తెలిపారు. యంగ్ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సిరాజ్, నిక్హత్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో తాను కూడా అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనతో బిసిల లెక్క తేల్చాం

## సామాజిక చైతన్యం

సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సిఎం అన్నారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్‌సి వర్గీకరణ సమస్యను తమ ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారు. దేశంలో ఎవరూ ధైర్యం చేయని విధంగా బిసి కులగణన చేపట్టి బిసిల జనాభా లెక్కలు తేల్చామని రేవంత్‌రెడ్డి అన్నారు. బ్రిటిష్ పాలన తర్వాత బిసి కులగణన జరగలేదని, కానీ, తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని చెప్పారు. బిసిలు చదువుకుని రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలి గత ప్రభుత్వం బిసిలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పారని సిఎం విమర్శించారు. ''వాళ్ల పిల్లలు రాజ్యాలు ఏలాలి.. బిసిలు మాత్రం గొర్రెలు, బర్రెలు కాసుకోవాలా? ఇప్పటికీ చెప్పులు కుట్టుకోవాలా? ఈ సమాజం చదువుకోవద్దా? ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా?'' అని ప్రశ్నించారు. చదువు ఒక్కటే తలరాతలను మార్చగలదని, తెలంగాణను ప్రపంచ పటంలో మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి విద్యే ప్రధాన సాధనమన్నారు.

జ్యోతిబా పూలే స్ఫూర్తిని తీసుకుని విద్యార్థులు చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కావాలని సిఎం పిలుపునిచ్చారు. ''మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. మీకు నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, అవకాశాలు కల్పిస్తాం. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి'' అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది: భట్టి విక్రమార్క

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణబద్ధులై పని చేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సామాజిక అసమానతలను పారద్రోలి, అనగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ద్వారా బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఆయన ఉద్ఘాటించారు. బిసిల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ, గతంలో ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన (సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకునేది వారి మార్గంలో ప్రయాణించి, వారు చెప్పిన సిద్ధాంతాలను అమలు చేసేందుకు స్ఫూర్తి పొందడానికేనని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. ఆ మహానుభావుల స్ఫూర్తి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చాలా స్పష్టంగా కనిపిస్తోందని, వారి విగ్రహావిష్కరణలో పాలుపంచుకునే అవకాశం రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, బిసి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రికెట్ 'హెడ్‌కోచ్'గా లక్ష్మణ్‌కు ఛాన్స్..?



తాత్కాలిక కోచ్‌గా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధ్యక్షుడిగా విజయంతమైన వివిఎస్ లక్ష్మణ్‌కు మరో కీలక పదవి దక్కనుంది. భారత పురుషుల జట్టు హెడ్‌కోచ్ అయ్యేందుకు అన్ని అర్హతలున్న లక్ష్మణ్ బిసిసిఐలో పాగా వేయనున్నాడు. యువ క్రికెటర్లను తీర్చిదిద్దడంలో ఆరితేరిన భారత మాజీ ఆటగాడు బిసిసిఐ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ గా నియమితులయ్యే అవకాశముంది. త్వరలోనే బిసిసిఐ పలు పోస్టుల్లో భారీగా మార్పులు చేయనుంది. ఈ క్రమంలోనే.. సెప్టెంబర్‌లో లక్ష్మణ్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ బాధ్యతలు అప్పగించాలని భారత బోర్డు భావిస్తోందని సమాచారం. భారత పురుషుల జట్టు ప్రధాన కోచ్ పదవిపై అనాసక్తిగా ఉన్న వివిఎస్ లక్ష్మణ్‌కు బిసిసిఐ కీలక పదవి కట్టబెట్టనుంది. తనదైన క్రికెట్ బుర్రతో యువకుల్లో నైపుణ్యాలు పెంపొదిస్తున్న లక్ష్మణ్‌కు.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా నియమించాలని బిసిసిఐ యోచిస్తోంది. ఈ సెప్టెంబర్‌తో చీఫ్ సెలెకర్‌గా అజిత్ అగార్కర్ కాలపరిమితి ముగియనుంది. అలానే కోచ్ పనితీరు కూడా సంతృప్తికరంగా లేదు. ఈ పరిస్థితుల్లో టాలెంట్ హంట్, కుర్రాళ్లకు శిక్షణలో, సీఈఓ హెద్గా అనుభవమున్న లక్ష్మణ్ను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ప్రకటించాలని బీసీసీఐ అనుకుంటోంది. ఒకవేళ ఈ గనుక చేపడితే.. సీనియర్ జట్టు, సెలెక్టర్లు, కోచ్‌లో, సిఒఇ మధ్య సమన్వయకర్తగా మన తెలుగోడు వ్యవహరించున్నాడు.

సెప్టెంబర్‌లోనే ఎందుకంటే..

ఈ సెప్టెంబర్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి పలు హోదాల్లో కీలక మార్పులు చేయనుంది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుండడంతో పాటు వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కోసం స్క్వాడ్ ఎంపికపై కసరత్తు జరగాల్సిన సమయం వచ్చేసింది. దాంతో, ఒకవేళ ప్రపంచకప్ వరకూ అగార్కర్ను పొడిగిస్తే.. ఆటగాళ్ల ఎంపికలో వివిఎస్ లక్ష్మణ్ సాయం తీసుకోవాలనుకుంటోంది బిసిసిఐ. గంభీర్ నేతృత్వంలో ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో టీ20 సిరీస్‌లో వైట్వాష్ అయిన జట్టుతోనే.. జింబాబ్వేనే క్లీన్స్వీప్ చేయించాడు లక్ష్మణ్. అందుకని.. అతడికి డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా బాధ్యతలు అప్పగిస్తే.. వరల్డ్కప్ స్క్వాడ్ ఎంపిక సవ్యంగా, ప్రతిభే కొలమానంగా జరుగనుందని బిసిసిఐ భావిస్తోంది.

## టీమిండియా 600 టెస్ట్‌కు వాన ముప్పు



విజయంతో రికార్డు టెస్ట్‌ను చిరస్మరణీయంగా మలచుకోవాలని శుభ్మన్ గిల్ సేన భావిస్తోంది. అయితే.. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. సుదీర్ఘ ఫార్మాట్ లో భారత జట్టు చరిత్రాత్మక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఆరొందల టెస్ట్ ఆడబోతున్న టీమిండియా.. గాలే స్టేడియంలో శ్రీలంకను ఢీకొట్టనుంది. ఈ నేపథ్యంలో విజయంతో రికార్డు టెస్టును చిరస్మరణీయంగా మలచుకోవాలని శుభ్మన్ గిల్ సేన భావిస్తోంది. అయితే.. ఈ మ్యాచ్కు వర్షం ముప్పు ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. అదే జరిగితే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్( 2025–27)ర్యాంకింగ్‌లో ముందంజ వేయాలనుకుంటున్న భారత్‌కు నిరాశ తప్పదు. తొమ్మిదేళ్ల తర్వాత టెస్టు సిరీస్ కోసం శ్రీలంకకు వెళ్లింది భారత జట్టు. వామప్ మ్యాచ్‌లో అదిరే విజయంతో జోరుమీదున్న టీమిండియా అసలు పోరులోనూ దుమ్మురేపాలనుకుంటోంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో 600ల మ్యాచ్ ఆడుతున్న భారత్.. లంకన చిత్తు చేయాలనే పట్టుదలతో ఉంది. అయితే.. శుభ్మన్ గిల్ సేన ఉత్సాహంపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఇప్పటికే నెట్స్ ప్రాక్టీస్‌కు వాతావరణం అనుకూలించలేదు. ఆగస్టు 15న గాలేలో తొలి మ్యాచ్‌కు దాదాపు ఐదు రోజులు వర్షం ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మ్యాచ్ రోజుల్లో వాతావరణం చల్లగా ఉండడం, చిన్నపాటి జల్లులు పడే అవకాశముంది. ఇక ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియన్ నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండనున్నాయి. ఫలితంగా తేమ ప్రభావం అధికంగా ఉండనుంది.అక్యూవెదర్ వర్ష సూచన ప్రకారం.. 90 శాతం వర్షం, మంచు లేదంటే చల్లని గాలులతో నిండి ఉంటుంది. 5.6 మిల్లీమీటర్ల వర్షం పడేందుకు ఆస్కారముంది. అలానే.. 92 శాతం పొగమంచు కారణంగా 5 కిలోమీటర్ల వరకూ దారి మసకగా ఉండే అవకాశముంది. అలానే.. గంటకు 20 కిలోమీటర్ల వేగం నుంచి.. 43 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయని అంచనా. ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం.. కూడా వర్ష సూచన ఉన్నందున గాలే టెస్ట్‌కు పలుమార్లు అంతరాయం ఏర్పడనుంది. దాంతో.. విరాట్ కోహ్లీ సారథ్యంలో 2017లో లంకను క్లీన్స్వీప్ చేసిన టీమిండియా.. ఈసారి అదే ఫలితాన్ని రాబట్టే అవకాశాలు సన్నగిల్లే అవకాశముంది.


### కామెంటేటర్‌గా రహానే.. భారత్, శ్రీలంక సిరీస్‌తో అరంగేట్రం..!



యూరోపియన్ టి20 ప్రీమియర్ లీగ్ ఆడేందుకు సిద్ధమైన రహానే.. త్వరలోనే కామెంటేటర్‌గానూ అవతారం ఎత్తనున్నాడు. ఇన్నాళ్లు మైదానంలో తన మార్క్ ఆటతో అలరించిన అతడు.. ఇకపై మాటల హోరుతో అభిమానులతో టచ్‌లో ఉండనున్నాడు. భారత్, శ్రీలంక టెస్టు సిరీస్‌తోనే ఈ మాజీ కెప్టెన్ కొత్త ఇన్నింగ్స్ మొదలవ్వనుంది. రిటైర్మెంట్ అనంతరం శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు అజింక్యా రహానే. భారత జట్టును వీడినప్పటికీ క్రికెట్‌తోనే కొనసాగాలని భావించిన అతడు.. కామెంటేటర్‌గా రాణించాలని ఆశిస్తున్నాడు. అది కూడా భారత్, శ్రీలంక టెస్ట్ సిరీస్ తోనే కామెంటరీ బాక్స్‌లో రహానే సందడి చేయనున్నాడు. సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ కామెంటరీ ప్యానెల్లో చోటు దక్కించుకున్న మాజీ కెప్టెన్.. టీమిండియా ఆరొందల టెస్ట్ మ్యాచ్‌లో వ్యాఖ్యాతగా అరంగేట్రం చేయనున్నాడు. ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్‌లోకి స్వాగతం జింక్స్' అని రహానేకు తమ కామెంటరీ బోర్డులోకి ఆహ్వానించింది సోనీ స్పోర్ట్స్. తన సుదీర్ఘ కెరీర్‌లో రహానే టీమిండియా తరపున 85 టెస్ట్‌లు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడాడు. ఇక నుంచి నెలనెలా రూ.70 వేలు పింఛను రూపంలో రహానే అందుకోనున్నాడని బిసిసిఐ ధ్రువీకరించింది.


# సైన్స్

## ఘన పదార్థాలు సంపూర్ణం కావు!



ఈ ప్రతిపాదన విచిత్రంగా కనిపించినప్పటికీ, ముమ్మాటికీ నిజం. శాస్త్రవేత్తలను అనుసరించి, మనం ఘన పదార్థంగా అనుభవించే వస్తువులను అణు స్థాయిలో పరిశీలిస్తే, అవి సంపూర్ణంగా ఘనమైన నిర్మాణాలు కావని స్పష్టమవుతుంది. నిజానికి అణువులు చిన్న, గుండ్రని కణాలు కావు. అవి కేంద్రంలో న్యూక్లియస్, దాని చుట్టూ ఎలక్ట్రాన్ల సంభావ్యత మేఘాలతో కూడిన క్వాంటం వ్యవస్థలు. ఒక అణువు పరిమాణంలో అధిక భాగం ఖాళీ స్థలమే. న్యూక్లియస్ చాలా చిన్నదైనా ద్రవ్యరాశి ఎక్కువగా దానిలోనే ఉంటుంది. ఎలక్ట్రాన్లు సూర్యుని చుట్టూ గ్రహాలు తిరిగినట్లుగా నిర్దిష్ట కక్ష్యల్లో తిరగవు. క్వాంటం యాంత్రిక శాస్త్రం ప్రకారం, అవి సంభావ్యత పంపిణీలు రూపంలో ఉంటాయి. అంటే, ఒక నిర్దిష్ట స్థానం చెప్పడం సాధ్యం కాదు. కేవలం 'ఎక్కడ ఉండే అవకాశముంది' అనే గణిత వివరణ మాత్రమే ఇవ్వగలం. ఈ స్థాయిలో వాస్తవాన్ని కణాల ఘనత్వంతో కాకుండా, పరస్పర చర్యలు, క్షేత్రాల గుణాలతో నిర్వహించాల్సి ఉంటుంది. మనకు గోడ గట్టిగా అనిపించడానికి కారణం అణువుల మధ్య ఖాళీ లేకపోవడం కాదు. అసలు కారణం విద్యుదయస్కాంత బలాలు. అదనంగా, పౌలి నిషేధ సూత్రం వంటి క్వాంటం నియమాలు ఒకే స్థితిలో రెండు సమాన కణాలు ఉండకుండా నిరోధిస్తాయి. ఈ బలాల సమ్మిళిత ప్రభావమే గట్టితనంగా కనిపిస్తుంది. అందువల్ల ఘన ప్రపంచం కనిపించేది కాదు. లోతులో చూస్తే, వాస్తవం పదార్థాల కంటే శక్తి క్షేత్రాలు, బలాలు, సంభావ్యతల పరస్పర వ్యవస్థ. మన ఇంద్రియ అనుభవం ఆ సూక్ష్మ నియమాల ఉపరితల ప్రతిఫలనం మాత్రమే.

## స్థలంతో కాలానికి ముడి!



స్థలం మారితే కాలం మారుతుందనే భావన కొత్తది కాకపోయినా, ఈ రెంటినీ అనుసంధానించే ప్రయత్నాలు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నాయి. ఇక్కడ స్థలాన్ని, కాలాన్ని భౌతిక వ్యవస్థగా చూస్తారు. ఈ భావన ఆధునిక భౌతిక శాస్త్రంలో ఇప్పటికే కేంద్రీయ సూత్రం. ఐన్‌స్టీన్ సాపేక్షతా సిద్ధాంతం (1905 ప్రత్యేక సాపేక్షత, 1915 సాధారణ సాపేక్షత) స్థలం–కాలాన్ని ఒకే నాలుగుమానాల నిర్మాణంగా ప్రతిపాదించింది. ఇందులో దూరం, కాల వ్యవధి పరిశీలకుడి చలన స్థితి, గురుత్వక్షేత్రంపై ఆధారపడి మారుతాయి. కాబట్టి స్థలం మారితే కాలం స్పందిస్తుంది అనే భావన కొత్తది కాదు. అది సాపేక్షతా సిద్ధాంత మూల సూత్రం. అయితే, కొత్త ప్రతిపాదనలను అనుసరించి, కొన్ని ప్రత్యేక గణనాత్మక లేదా సిద్ధాంతాత్మక సందర్భాల్లో స్థలం–కాలాన్ని మరింత కట్టుదిట్టంగా ఏకీకరించే ఒక సరికొత్త మోడల్ సాధ్యమైందనే వార్త ఇప్పుడు బలంగా వినిపిస్తున్నది. ఉదాహరణకు, క్వాంటం గ్రావిటీ, లూప్ క్వాంటం గ్రావిటీ, స్ట్రింగ్ థియరీ, లేదా ఎమర్జెంట్ స్పేస్ టైమ్ వంటి రంగాల్లో స్థలం–కాలం స్వయంగా మరింత ప్రాథమిక నిర్మాణం నుంచి ఉద్భవించిందా అనే ప్రశ్న పరిశీలనలో ఉంది. ఇవి సాధారణ సాపేక్షత, క్వాంటం మెకానిక్స్ మధ్య ఉన్న సిద్ధాంత విరోధాలను తగ్గించే ప్రయత్నాలు. కొన్ని సందర్భాల్లో స్థలం–కాలాన్ని విడిగా పరిగణించడం వల్ల ఖాళీలు ఏర్పడ్డాయి అన్నది సాంకేతికంగా సరైనది. అధిక వేగాలు, బ్లాక్ హోల్స్ సమీప గురుత్వక్షేత్రాలు, ప్రారంభ విశ్వ పరిస్థితులు వంటి చోట్ల క్లాసికల్ అంచనాలు విఫలమవుతాయి. అందుకే గణితపరంగా సమగ్రంగా నిర్వచించిన స్పేస్‌టైమ్ జ్యామితి అవసరం అవుతుంది. ఈ కోణంలో చేసే అధ్యయనాలు ఇప్పటికిప్పుడే సాంకేతిక విప్లవంగా మారకపోవచ్చు. కానీ, శాస్త్ర పురోగతికి సరిగ్గా సరిపోతుంది. కీలక భౌతిక సిద్ధాంతాలు సాధారణంగా ప్రయోగశాల ఫలితాల కంటే ముందే వస్తాయి. సాధారణ సాపేక్షత ప్రకటించిన తర్వాత దశాబ్దాలకే జిపిఎస్ వంటి సాంకేతిక వ్యవస్థల్లో దాని సవరణలు అవసరమయ్యాయి. సిద్ధాంత ఖచ్చితత్వం సాంకేతిక ప్రయోజనాల కంటే ముందుగా వస్తుంది. సారాంశంగా చెప్పాలంటే, స్థలం–కాలం ఏకీకరణ కొత్త ప్రకటన కంటే, దీర్ఘకాలిక సిద్ధాంత వికాసంలో ఒక మెరుగుదల అయితే అది శాస్త్రానికి ఉపయోగకరం. విశ్వం మారలేదు... కానీ దానిని వివరిస్తున్న గణిత నిర్మాణం మరింత సమగ్రంగా మారితే, అది ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. శాస్త్ర పురోగతి సాధారణంగా ఇలా జరుగుతుంది.. ప్రచారంతో కాదు, సమీకరణల స్థిరత్వంతో.

## భౌతిక నియమాల సమతుల్యం



ఎన్నో అధ్యయనాలు.. పరిశోధనలతో మనిషి అద్భుతాలు సాధిస్తూ, ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు కనుగొంటున్న కొద్దీ, మరిన్ని సవాళ్లను విసురుతున్న విశ్వం గురించి ఎంత చెప్పినా తక్కువే. మనిషికి అంతుచిక్కని ప్రశ్నలు వేస్తున్న విశ్వం గురించి ఇప్పటి వరకూ ఉన్న సిద్ధాంతాల్లో అత్యధిక శాతం భౌతిక సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడినవే. మన విశ్వాన్ని నియంత్రించే మౌలిక భౌతిక నియమాలు అసాధారణంగా సున్నితమైన సమతుల్యంలో ఉన్నట్లు కనిపించడం ఆధునిక బ్రహ్మాండ శాస్త్రం మన ముందుంచుతున్న ఒక ఆశ్చర్యకరమైన సిద్ధాంతం. నిజానికి ఇది నిర్ధారిత సత్యం కాకపోయినప్పటికీ, ఆధునిక శాస్త్రం ఎదుర్కొంటున్న ఒక లోతైన, ఇంకా పరిష్కారం దొరకని సమస్యకు సంబంధించిన వివరణ. గురుత్వాకర్షణ బలం, అణు స్థాయి శక్తులు, విశ్వం ఆది దశలో విస్తరించిన వేగం వంటి మూల విలువల్లో ఏ సూక్ష్మమైన మార్పులు జరిగినా, మారినా విశ్వం ఇప్పటితో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉండేది. ఈ విలువల్లో స్వల్ప తేడా వచ్చినా నక్షత్రాలు ఏర్పడే అవకాశమే ఉండేది కాదు. చివరికి, జీవితం ఉద్భవించడానికి అవసరమైన ఏ అవకాశమూ మిగలేది కాదు. ఈ అసాధారణ సున్నితత్వాన్ని శాస్త్రంలో ఫైన్ ట్యూనింగ్ సమస్య అని పిలుస్తారు. దీనితో ఎదురయ్యే ప్రధాన ప్రశ్న చాలా సరళమైనదే అయినప్పటికీ చాలా తీవ్రమైనది. ప్రకృతి నియమాలు ఇలా ఖచ్చితంగా సరిపోయేలా ఎందుకు ఉన్నాయి? ఈ ప్రశ్నకు సమాధానం కనుగొనడానికి శాస్త్రవేత్తలు కొన్ని వివరణాత్మక ఆలోచనలను ప్రతిపాదించారు. ఇది శాస్త్రాన్ని ఒక కీలకమైన ప్రశ్న ఎదుట నిలబెడుతుంది: సంక్లిష్టత, నిర్మాణం, జీవితం అసలు ఎందుకు సాధ్యమయ్యాయి? ఈ ప్రశ్నకు సమాధానం ఇంకా మనకు తెలియదు. కానీ ఆ సమాధానం వెతకడమే శాస్త్రం యొక్క నిజమైన ఆత్మ.




## 'మస్తుగుందిరా యవ్వారం' అంటున్న హవీష్



యంగ్ హీరో హవీష్ 'నేను రెడీ' సినిమా ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్‌పై కోనేరు సత్యనారాయణ, నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్‌కు మంచి స్పందన రాగా, నర్గీస్ ఫక్రీ ప్రత్యేక పాత్రలో కనిపించిన ఈ పాటలో హవీష్, కావ్య థాపర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. అలాగే రెండో సింగిల్ 'మెరుపులే మెరుపులే' కూడా యూత్ను ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ మూడో సింగిల్ 'మస్తుగుందిరా యవ్వారం'ను విడుదల చేశారు. లైవ్లీ ఫోక్ బీట్స్‌ను క్యాచీ పాప్ సౌండ్స్‌తో కలిపి రూపొందించిన ఈ పాట మొదటి నుంచే ఎనర్జిటిక్ వైబ్‌ను క్రియేట్ చేస్తుంది. మిక్కీజే. మేయర్ స్వరపరిచిన ఈ పాటలో డ్రమ్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ఆధునిక సింథ్స్, హుక్స్‌ను చక్కగా మిక్స్ చేశారు. దీంతో పాటకు ఫుల్ ఎనర్జీతో కూడిన కమర్షియల్ టచ్ వచ్చింది.కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం యూత్ఫుల్‌గా, సరదాగా, ఫ్లర్టీగా సాగుతూ ప్రేమ, యవ్వనం, యాటిట్యూడ్ను ప్రజెంట్ చేస్తోంది. అనురాగ్ కులకర్ణి, మానసి ఎరబతినీ తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు.విజయ్ పోలాకి కొరియోగ్రఫీ పాటకు మరో హైలైట్‌గా నిలిచింది. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, శ్రీలక్ష్మి, వీటీవీ గణేష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిక్కీ జే. మేయర్ సంగీతం అందిస్తుండగా, నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్గా, విక్రాంత్ శ్రీనివాస్ కథ, స్క్రీన్‌లో అందించారు. వరంగల్‌లో జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో హవీష్ మాట్లాడుతూ థియేటర్లలో ఈ సాంగ్ అదిరిపోతుంది. ఇందులో బాలీవుడ్ హీరోయిన్ నర్గీస్ ఫక్రీ కూడా అద్భుతంగా చేశారు. మిక్కీ జే. మేయర్ పాటలన్నీ అద్భుతంగా చేశారు. ఇప్పటివరకు సినిమా చూసిన డిస్ట్రిబ్యూటర్లు, పాటల గురించి ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కిన, హీరోయిన్ కావ్య థాపర్, ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్ రెడ్డి, యష్ మాస్టర్ పాల్గొన్నారు.



# రీల్

## 'ఐ యామ్ గేమ్' వాయిదా సెప్టెంబర్ 3వ తేదీ ఖరారు


దుల్కర్ సల్మాన్ తాజా సినిమా 'ఐ యామ్ గేమ్' కొత్త విడుదల తేదీని ఖరారు చేశారు. తొలుత ఆగస్టు 20న ఓనం కానుకగా విడుదల చేయాలని ప్రకటించిన ఈ చిత్రం.. ఇప్పుడు రెండు వారాలు వాయిదా పడి సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దుల్కర్ సల్మాన్ వేఫెరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్‌కు నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్నారు. సజీర్ బాబా, ఇస్మాయిల్ అబూబకర్, బిలాల్ మొయిదు స్క్రీన్‌ప్లే అందించగా.. సజీర్ బాబా, ఆదర్శ్ సుకుమారన్, షబాస్ రషీద్ సంభాషణలు రాశారు.'ఐ యామ్ గేమ్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో విడుదలైన ట్రైలర్‌లో అదిరిపోయే విజువల్స్, హైఆక్టేన్ యాక్షన్, థ్రిల్లింగ్ ఛేజ్ ఆకట్టుకున్నాయి. దక్షిణ భారతదేశంలోని 100కు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన ఈ సినిమా. ఇది దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ సినిమా కావడం మరో ప్రత్యేకత. ఆంటోనీ వర్గీస్, తమిళ నటుడుదర్శకుడు మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారీ, సంయుక్త విశ్వనాథన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి అన్బరివ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. జీ మ్యూజిక్ ఈ సినిమా మ్యూజిక్ రైట్స్‌ను సొంతం చేసుకుంది. మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న 'ఐ యామ్ గేమ్'.. దుల్కర్ కెరీర్‌లో మరో భారీ చిత్రంగా నిలిచేందుకు సిద్ధమవుతోంది.




## 'శనార్థి' షూటింగ్ షురూ



రాజు వెడ్స్ రాంబాయి హీరో అఖిల్, తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగ దుర్గ హీరో హీరోయిన్‌లుగా తెరకెక్కుతున్న చిత్రం 'శనార్థి' షూటింగ్ రామానాయుడు స్టూడియోలో ప్రారంభమైంది. హీరో హీరోయిన్‌లపై దర్శకుడు వి వి వినాయక్ క్లాప్ కొట్టారు. అనంతరం హీరో హీరోయిన్‌లతో కలిసి దర్శకుడు సంపత్ నంది సినిమా టైటిల్ శనార్థి లోగోను ఆవిష్కరించారు. సంపత్ నంది టీమ్ వర్క్, శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు గణేష్ రాజ్ మాట్లాడుతూ సంపత్ నంది దగ్గర సహకారం వల్లే ఈ సినిమా జరుగుతోందని అన్నారు. సంపత్ నంది టీమ్‌లో రచయితగా పని చేశానని చెప్పారు. సంపత్ నంది మాట్లాడుతూ శనార్థి అంటే నమస్తే అని అర్థం అని తెలిపారు. చిరంజీవి శ్రీదేవి, వెంకటేష్ సౌందర్య, ప్రభాస్ అనుష్క జంటలాగా అఖిల్ రాజ్ నాగ దుర్గ జంట సక్సెస్ ఫుల్‌గా కొనసాగాలని అన్నారు. హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. హీరోయిన్ నాగ దుర్గా మాట్లాడుతూ వైవిధ్యమైన కథలో నేను కూడా భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ మంచి సంగీతం అందించేందుకు ఆస్కారం ఉన్న కథ అని అన్నారు.






ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
శనివారం
15-08-2026
www.prajapaksham.in

"దేశంలో నెలకొన్న ధరల సంక్షోభం, ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసం, నిరుద్యోగం పెరుగుదలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వైఫల్యాలే ప్రధాన కారణమని సిపిఐ నేతలు ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార జాతాలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలలో సిపిఐ నేతలు మాట్లాడారు."


జగిత్యాల జిల్లా కేంద్రంలో...


హైదరాబాద్ అంబర్‌పేటలో...


మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో...


కామారెడ్డి జిల్లా కేంద్రంలో...


మేడ్చల్ జిల్లా ఉప్పల్‌లో...


మేడ్చల్ జిల్లా షాపూర్‌లో...


యాదాద్రి జిల్లా తుర్కపల్లిలో...


జోగులాంబ గద్వాల్‌లో...


మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో...

# మోదీ పాలనకు చరమగీతం పాడాలి

**సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి**


కరీంనగర్ జిల్లా రామడుగులో...

ప్రజాపక్షం / విలేకరుల బృందం

మోదీ పాలనకు చరమగీతం పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి అని కోరుతూ జగిత్యాల జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చివరి రోజు శుక్రవారం సిపిఐ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కొత్త బస్టాండ్, తహసీల్ చౌరస్తాల మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్‌షోలో చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల పాలనలో దేశాన్ని అప్పులమయం చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడంలో విఫలమైందని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో నిరుద్యోగుల పరిస్థితి ఆచమ్యగోచరంగా తయారైందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల, రాజన్న సిరిసిల్లా జిల్లాల కార్యదర్శులు చెన్న విశ్వనాథం, మంద సుదర్శన్, నాయకులు సుతారి రాములు, వెన్న మహేష్, సురేష్, భూమేశ్వర్, హన్మంతు, శాంత, రాధ, ముక్రం ,శారద, అక్రం, ఉస్మాన్, పద్మ, జయశ్రీ, దేవదాసు, ధర్మయ్య పాల్గొన్నారు.

### బిజెపి ప్రభుత్వ వైఫల్యాలతోనే దేశంలో సంక్షోభం

దేశంలో నెలకొన్న సంక్షోభం, ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసం, నిరుద్యోగం పెరుగుదలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వైఫల్యాలే ప్రధాన కారణమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నరసింహ ఆరోపించారు. మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు హైదరాబాద్ జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన పాదయాత్రల ముగింపు కార్యక్రమం అంబర్‌పేటలో జరిగింది. శ్రీరమణ థియేటర్ నుంచి అలీ కేఫ్ చౌరస్తా వరకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రేమ్‌పావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, నాయకులు బి.వెంకటేశం, నేర్లకంటి శ్రీకాంత్, పడాల నళిని, కాంపల్లి శ్రీనివాస్, మహమ్మద్ సలీం, షంషుద్దీన్, ఉమర్ ఖాన్, కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్‌కుమార్, చెట్టుకింది శ్రీనివాస్, గ్యార నరేష్, ఇమ్రాన్ మహమూద్, కాశన్న, పి. కొమురెల్లి బాబు, వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్, కళ్యాణ్, కృష్ణ, నదీం, లెనిన్, ఉదయ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మతోన్మాద రాజకీయాలు దేశ ప్రజాస్వామ్యానికి, లౌకిక వ్యవస్థకు ప్రమాదకరం

మతోన్మాద రాజకీయాలు దేశ ప్రజాస్వామ్యానికి, లౌకిక వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ అన్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపోరు యాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో కలవేణ శంకర్ మాట్లాడుతూ మతం పేరుతో ప్రజలను విభజించి రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, కె.వీరభద్రయ్య, ఇప్పకాయల లింగయ్య, నాయకులులు కారుకూరి నగేష్, కళిందర్ అలీఖాన్, లింగం రవి, రేగుంట చంద్రకళ, ముస్కె సమ్మయ్య, ఎస్‌కె బాజీ సైదా, మిర్యాల రాజేశ్వరరావు, కొట్టే కిషన్‌రావు, దొడ్డిపట్ల రవీందర్, చిలక రామచందర్, ఇలవేణి సారంగపాణి, కొత్తపల్లి మహేష్, దేవి పోచన్న, వనం సత్యనారాయణ, మిట్టపల్లి పాల్ పాల్గొన్నారు.

### రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార యాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరిన సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు పనిహారం రంగాచారి విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ గారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న పేదలకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్.దశరథ్, జిల్లా సహాయ కార్యదర్శి. పి.బాలరాజ్, నాయకులు ప్రవీణ్, ఎల్లయ్య, సిద్ధిరాములు, దేవయ్య, నరసింహులు, దేవరాజు, హైదర్, జంపయ్య, శుక్రు, అహ్మదాబి, సురేష్, గంగాధర్, నరేష్, సమీర్, లక్ష్మి , మంజుల పాల్గొన్నారు




### పోరాటానికి సన్నద్ధం కావాలి

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించటం, రైతుల పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వటం, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించటం, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయటం తదితర ప్రజా సంబంధిత డిమాండ్ల పరిష్కారానికి పోరాటానికి సన్నద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వివిఎస్ బోస్ పిలుపునిచ్చారు. సిపిఐ పిలుపు మేరకు బద్లావ్ జరూరీ హై పేరిట ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మల్లాపూర్ డివిజన్‌లోని సుభాష్‌నగర్, గోకుల్‌నగర్, సూర్యానగర్, మల్లికార్జుననగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో సిపిఐ శ్రేణులు కరపత్రాలు పంచుతూ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జి.దామోదర్‌రెడ్డి, ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, నారా నర్సింహ, నర్సింగరావు, శ్రీనివాస్, యాకూబ్, శోభ, సచిన్, కందుకలే, తిరుపతి, నరేందర్, అక్షయ్, రాజు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, మహేష్ కుమార్, ఏదె సతీష్ కుమార్ పాల్గొన్నారు.

### కార్పొరేట్‌లకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్‌లకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను మారు స్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి.యూసఫ్, పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఆరోపించారు. సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి ఆధ్వర్యంలో సిపిఐ ప్రచారయాత్రలో భాగం గా షాపూర్‌నగర్ బస్‌స్టాప్ వద్ద జరిగిన ముగింపు సభలో వారు మాట్లాడారు. మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత జరిగిన సభలో హరినాథ్‌రావు, రాములు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు బాబు, నర్సింహారెడ్డి, బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, రమేష్, ప్రసాద్ నాయక్, భీమేష్, కనకయ్య, రమేష్, కిష్టయ్య, వీరయ్య, మజ్జి గౌరీ, పవన్ భీమేష్ పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం

ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యమని సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రారంభమై ముల్కలపల్లి, వాసాలమర్రి, గోపాలపురం, తిరుమలాపురం, గంధమల్ల, ఇబ్రహీంపురం, దత్తాయిపల్లి గ్రామాలలో జరిగింది. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు, నాయకులు కళ్లెం కృష్ణ, ఇంజ హేమలత, సిల్వర్ దుర్గయ్య, గుంటుపల్లి సత్తయ్య, వల్లపు భగవంతు, బొట్టు భూమయ్య, జిన్న రజిత, సిల్వర్ స్వరూప, శాగ జాను, గజ్వేల్ నటరాజ్, కన్నాయి మనోహర, ఇంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

కేందంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఐ జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో సిపిఐ జాత ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న, భరత్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు నాగార్జున, రాజు, వెంకటేశ్, నాగరాజు, వెంకటేశ్, ఆంజనేయులు, మస్తాన్, వెంకటరాములు, నారాయణ, ధర్మన్న, తిమ్మప్ప, మద్దిలేటి రఫీ, పరుష, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'బద్లావ్ జరూరీ హై' పాదయాత్ర ప్రచార కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం చెన్నూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు జెండా ఊపి యాత్రను ప్రారంభించగా, పట్టణంలోని పలు వార్డుల మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నేన్నెల సమ్మయ్య, నాయకులు ఇప్పకాయల లింగయ్య, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, మామిడి గోపి, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, బడికేల మదనయ్య, సుంకరి చందు, తాళ్లపల్లి వీరయ్య, సూత్రాల నారాయణ, అడ్లూరి మల్లయ్య, పాతాళ తిరుపతి, జక్కన బోయిన సమేందర్, జీలకర్ర మురళి, బైన శ్రీనివాస్, అంథోని దినేష్, ఎండి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు, కార్మిక, విద్యార్థి, నిరుద్యోగుల వ్యతిరేకి మోదీ

రైతుల, కార్మికుల, విద్యార్థుల, నిరుద్యోగుల వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ వారిని అన్ని విధాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నష్టం చేస్తున్నారని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడానికి సిపిఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జరుగుతున్న సిపిఐ ప్రచార జాతా రామడుగు, గోపాలరావుపేటలో జరిగింది. ప్రచార జాతాకు సిపిఐ మండల కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జాతాలో సిపిఐ నాయకులు పొనగంటి కేదారి, అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి , నాగెల్లి లక్ష్మారెడ్డి, రామడుగు మండల సిపిఐ కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి, గోడిషెల తిరుపతిగౌడ్, గంటె రాజేశం, బీర్ల పద్మ, కొట్టె అంజలి, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బామండ్లపెల్లి యుగేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ చారి, వేముల మల్లేశం, కనకయ్య, బాకం ఆంజనేయులు, రమేశ్, బీర్ల స్వాతి, స్వప్న, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# సుమిత్ సర్కార్ కన్నుమూత

**నేడు ఢిల్లీలో అంత్యక్రియలు**



**న్యూఢిల్లీ:** ప్రముఖ మార్క్సిస్టు మేధావి, చరిత్రకారుడు సుమిత్ సర్కార్ (87) కన్నుమూశారు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ న్యూఢిల్లీలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తుది శ్వాస విడిచారు. సుమిత్ సర్కార్ మృతికి రాజకీయ ప్రముఖులు సహా అనేక మంది నివాళులర్పించారు. సుమిత్ సర్కార్ అంత్యక్రియలు దిల్లీలోని గ్రీన్ పార్కులో శనివారం జరగనున్నాయి. సుమిత్ సర్కార్ పశ్చిమ బెంగాల్, కలకత్తాలో 1939లో జన్మించారు. అక్కడి ప్రెసిడెన్సీ కాలేజిలో చరిత్ర బీఏ (హానర్స్) పట్టా పొందారు. కలకత్తా యూనివర్సిటీ నుంచి మాస్టర్స్, పీహెచ్‌డీ చేశారు. ఆధునిక భారతదేశ చరిత్రకారుల్లో ఒకరిగా సర్కార్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దిల్లీ యూవర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. లండన్‌లోని ఫెల్లో ఆఫ్ వోల్ఫ్‌సన్ కాలేజిలోనూ సేవలు అందించారు. సర్కార్ రాసిన 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్, బెంగాల్ ఉద్యమానికి విప్లవాత్మక విశ్లేషణగా పరిగణిస్తారు. మోడరన్ ఇండియా, రైటింగ్ సోషల్ హిస్టరీ, బియాండ్ నేషలిస్ట్ ఫ్రేమ్స్ వంటి రచనలు ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి.

**సిపిఐ సంతాపం....** సుమిత్ సర్కార్ మృతికి సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంతాపం ప్రకటించారు. సర్కార్ స్కాలర్‌షిప్ ద్వారా కులం, వర్గం, లింగం, సామాన్య ప్రజల అనుభవాలన్నీ కూడా ఆధునిక భారతదేశ చరిత్రలో భాగమయ్యాయని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. 'సుమిత్ సర్కార్ ప్రగతిశీల మార్క్సిస్టు సిద్ధాంతాలతో, సీపీఐతో సుదీర్ఘకాలంగా ముడిపడి ఉన్నారు. ఆయనకున్న పాండిత్యం, చారిత్రక కథనాలపై విమర్శనాత్మక దక్పథం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం సామాజిక న్యాయంపై అచంచలమైన నిబద్ధత... దేశ మేధో జీవనాన్ని సుసంపన్నం చేశాయి. చరిత్రను హేతుబద్ధమైన, విమర్శనాత్మకమైన విధానంలో విశ్వేషించగల అవగాహన ఆయనకున్నది. సుమిత్ సర్కార్ తన రచనలతో భావితరాలను, విద్యార్థులను, చరిత్రకారులను, అభిదయ ఆలోచనపరులను తరాల పాటు ప్రభావితం చేయగలవు' అని డి.రాజా పేర్కొన్నారు. సుమిత్ సర్కార్ మరణానికి సిపిఐ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది.

# ప్రజా వ్యతిరేక విధానాలే
# బిజెపి ప్రభుత్వ పతనానికి నాంది

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి**



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** ప్రజా వ్యతిరేక విధానాలే బిజెపి ప్రభుత్వ పతనానికి నాందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగిన పాదయాత్ర ప్రచార యాత్ర ముగింపు సందర్భంగా కొల్లాపూరు నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా పల్లా వెంకట్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బదిలావు జరూరే నినాదంతో సిపిఐ ఉద్యమాన్ని ప్రారంభించిందని తెలిపారు. నెల రోజులుగా దేశ రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. గతంలో తమకు ఎదురులేదని భావించిన బిజెపి నాయకత్వం ప్రజలు నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు కూడా రాజకీయ మార్పునకు నాంది పలుకుతున్నాయన్నారు. యువత ఉద్యమాలు ప్రభుత్వాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. మహిళా బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి తీసుకురావడం పట్ల పల్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా మద్దతును కూడగట్టి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వాటిని కట్టడి చేయడానికి కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, మహిళలు, యువత సమస్యలపై సిపిఐ నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎస్ఎండి.ఫయాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. సభలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి కొత్త రామస్వామి, కోట్ర శేఖర్, కోట్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మద్యానికి బానిసైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పెండ్లి చంద్రశేఖర్ (45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన చంద్రశేఖర్ తరచూ భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. దీంతో ఆమె పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడిన కూడా అతని వైఖరిలో ఎలాంటి మార్పు లేకుండా పోయింది. అయితే ఈ నెల 12న ఉదయం పొలం దున్నడానికని భార్య లావణ్య వద్ద 2000 రూపాయలు తీసుకున్న చంద్రశేఖర్, ఆ డబ్బులతో మద్యం కొనుగోలు చేసి అదే రోజు ఉదయం 1150 నిమిషాల సమయంలో భార్యకు వీడియో కాల్ ద్వారా ఫోన్ చేసి తాగిన మైకంలో వ్యవసాయ పొలం కోసం ఉపయోగించే పురుగుల మందు తాగిన విషయాన్ని భార్యతో చెప్పడం జరిగింది. ఆమె వెంటనే స్థానికుల సహాయంతో వ్యవసాయ పొలం వద్దకు చేరుకుని చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స అందించిన వైద్యులు అతని పరిస్థితి గురువారం విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడం జరిగింది. కుటుంబ సభ్యులు వెంటనే అతని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున అతను మృతి చెందాడు. దీనిపై భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్టు స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ లోని ఎల్లాపూర్ గ్రామంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని దేశానికి వెన్నెముక కావాలని ఉద్దేశించారు. విద్యార్థులు మీ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని,మీరంతా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.స్థానికంగా ఉన్న నాయకులు సైతం పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షులు సునీల్, ఎల్లాపూర్ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రాకేష్ రెడ్డి,మండల అధ్యక్షులు అశోక్,మాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ, భిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి,66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్,మహిళా ఉపాధ్యక్షురాలు స్వాతి,మాజీ ఎంపిటిసి సుదర్శన్,సీనియర్ నాయకులు ప్రకాష్, మధుసూదన్ రెడ్డి, కుమారస్వామి,అశోక్,డివిజన్ ముఖ్య నాయకులు, నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఆర్ఓబి పనులు వేగవంతంగా పూర్తి: కలెక్టర్



**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేటలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.శుక్రవారం కాజీపేటలో కొనసాగుతున్న ఆర్ఓబీ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు.పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల జాప్యంలో అలసత్వాన్ని ఎంతమాత్రం సహించేది లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఆర్ఓబీ నిర్మాణ పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈఈ దేవిక, కాంట్రాక్టర్లు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు బ్యాకింగ్ సేవల్ని మరింత చేరువ చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** ప్రజలకు బ్యాకింగ్ సేవల్ని మరింత చేరువ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. వ్యవసాయ, పంట రుణాల లక్ష్యాలను సాధించాలని బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిసిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బ్యాంకింగ్ రంగం ద్వారా అమలు అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, రుణ లక్ష్యాలు, వ్యవసాయ రుణాల పంపిణీ, ప్రభుత్వ పథకాల పురోగతిపై క్షుణంగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల వారిగా నిర్దేశించిన రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ వ్యవసాయ, పంట రుణాల పంపిణీలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన సమయంలో రుణాలు అందేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డు, తదితర రుణ సదుపాయాలు అందేలా చూడాలన్నారు. స్వయం సహాయ సంఘాలలకు బ్యాంకల్ లింకేజీ ద్వారా ఆర్థిక సహకారం అందించి వారి జీవనోపాధి కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలనానరు. ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచానలి, అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకింగ్ సేవలు సక్రమంగా అందేలా చూడాలనానరు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రతిభ, డిఏఓ అంబికాసోని, డిఆర్‌డిఓ భాస్కర్, ఏపిడి నూరుద్దీన్, ఎస్సీ కార్పొరేట్ ఏడి మాధవిలత, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ అభివృద్ధికి రూ.25 కోట్లు

**రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ అభివృద్ధి**

**వరంగల్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు వచ్చేలా ఆధునిక స్కిల్ ట్రైనింగ్**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**ప్రజాపక్షం/హనుమకొండ:** ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఈ ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేలా రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు.ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రూ.25 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన స్కిల్స్‌ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత, నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించాలన్నారు.ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి, చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసరమైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, మాస్టర్ ప్లాన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఐటీఐలో గతంలో చదివి శిక్షణ పొందిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వారితో అనుసంధానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో, వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సంప్రదించి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని కోరారు.కళాశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని, ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేయడం కూడా అదే దిశలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ అందించి, స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,విజయలక్ష్మి సురేందర్,జక్కుల రవీందర్,బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు అంబేద్కర్ రాజు,గోల్కొండ సాంబయ్య,సృజన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణ, నియంత్రణకు కృషి: రాజారెడ్డి




**ప్రజాపక్షం/ వరంగల్ :** హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కృషి చేయాలని వరంగల్ జిల్లా వైద్యాధికారి రాజారెడ్డి అన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలపై సమీక్ష వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, ఎఆర్టి మెడికల్ ఆఫీసర్లు, ఐసిటిసి కౌన్సిలర్లు, ఎన్‌జిఓ ప్రతినిధులు, సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెచ్ఐవి పాజిటివ్‌గా గుర్తించబడిన ప్రతి కేసును తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేసి, నివేదికల్లో చూపించడంతో పాటు, సంబంధిత వ్యక్తులకు అవసరమైన ఎఆర్టి, కౌన్సిలింగ్, వైద్య ఇతర ఆరోగ్య సేవలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా హై రిస్క్ గ్రూప్ వ్యక్తులను గుర్తించి, వారు తప్పనిసరిగా హెచ్ఐవి స్క్రీనింగ్ చేయించుకునేలా ప్రేరేపించాలని, సంబంధిత ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హెచ్ఐవి వ్యాప్తి నివారణకు ముందస్తు గుర్తింపు, కౌన్సిలింగ్, చికిత్స, నిరంతర ఫాలోఅప్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ మధన్ మోహన్, నోడల్ అధికారి/ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ్ జోషి, వరంగల్ ప్రోగ్రాం అధికారి స్వప్న మాధురి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, డేటా మేనేజర్ కమలాకర్, ఎఆర్టి వైద్య అధికారులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ఎన్‌జిఓ ప్రతినిధులు, జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ యూనిట్, సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగులో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ప్రజాపక్షం/ములుగు:** మేరా యువ భారత్ సహకారంతో నవయుగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ములుగు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు గుణిశెట్టి సందీప్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ములుగు డిగ్రీ కళాశాల నుండి సాయిబాబా టెంపుల్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. యువత జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో పాటు యువతలో దేశభక్తి, జాతీయ ఐక్యత, జాతీయ పతాకంపై గౌరవాన్ని పెంపొందించడమే ర్యాలీ ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. తిరంగా మన గర్వం...దేశం మన బాధ్యత అనే సందేశంతో ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## ఖర్గేని అవమానించడం బిజెపి సంస్కృతికి నిదర్శనం

**అంబేద్కర్ జంక్షన్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిరసన ర్యాలీ**

**డిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎంపి,ఎమ్మెల్యేలు**



**ప్రజాపక్షం/హనుమకొండ:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పట్ల బీజేపీ నాయకులు వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేయడం బీజేపీకి తగదని అన్నారు.హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఖర్గేకు సంఘీభావంగా నిర్వహించిన సత్యాగ్రహ నిరసన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ కోల్పోతున్నామని గ్రహించిన బీజేపీ కుల, మతాలను రాజకీయాల్లోకి తీసుకొస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హిందువులకు మాత్రమే కాకుండా ముస్లింలు, క్రైస్తవులు సహా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అండగా ఉంటుందని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడమే కాంగ్రెస్ విధానమన్నారు.రేషన్ కార్డుల విషయంలో బీజేపీ ఎంపీలు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తప్పుబట్టారు. రేషన్ కార్డులపై ఎవరి ఫొటోలు ఉన్నాయనే అంశంపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్న బీజేపీ నాయకులు ముందుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమన్నారు. రాజకీయ నాయకులు పరస్పరం గౌరవించుకుంటూ ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు. గతంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మధ్య కూడా పరస్పర గౌరవం, సలహాలు తీసుకునే రాజకీయ సంస్కృతి ఉండేదని గుర్తుచేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి పాదయాత్రగా పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ, డీసీసీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మల్లన్నగండి నుండి నీటి విడుదల చేసిన కడియం**



**ప్రజాపక్షం/జనగామ :** అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గత 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఏం చేశాడో మీకు తెలుసు..రెండున్నర ఏళ్లలో తాను ఎన్ని కోట్ల పనులు చేశానో కూడా ప్రజలకు తెలుసునన్నారు. మల్లన్నగండి ద్వారా నీటి విడుదలతో రైతుల పంట పొలాలకు నీరందడంతో పాటు తాగునీటి సమస్య కూడా తీరుతుందన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్‌ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. మల్లన్నగండి నుండి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తాటికొండ గ్రామానికి తాను ఎమ్మెల్యే రెండున్నర ఏళ్ల కాలంలోనే 29 కోట్లతో వివిధ పనులు చేపట్టడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నుండి మల్లన్నగండి వరకు తాటికొండ, కొత్తపల్లి, కిష్టాజిగూడెం మీదుగా 15 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. తాటికొండలో 50లక్షల సిసి రోడ్డు, 50 ఇందిరమ్మ ఇళ్లు, 30లక్షలతో 3విఓ భవనాలు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. నీతి నిజాయితీలో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నానని, ప్రజల సహకారం ఉంటే మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తానన్నారు. తాటికొండ గ్రామ పరిధి వరకు బిటి రోడ్డు సిసి రోడ్డు, సడ్ డ్రైనేజీ కాల్వలు ఆరు మాసాల్లో పూర్తి చేయిస్తానన్నారు. ఆనాటు కోటీ 60లక్షల రూపాయలతో చిన్న ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన మల్లన్నగండి దేవాదుల ద్వారా రిజర్వాయర్‌గా చేశామని ఈ రోజు మల్లన్న గండి ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరంగా ఉందన్నారు. చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్ మండలాలకు తాగునీటి సమస్య కూడా తీరుతుందని, కాలువ ద్వారా వచ్చేనీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుజన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ లావణ్య శశిరేష్‌రెడ్డితో పాటు పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తగిన ఏర్పాట్లు

**కలెక్టర్ రాహుల్ శర్మ**




**ప్రజాపక్షం/భూపాలపల్లి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో 1,39,116 పివిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో పివిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీపై రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషక్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రణాళికతో పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రారంభం తదుపరి అన్ని మండలాలలో పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రక్రియను పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కేంద్రం లోని ఐడిఓసి కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ...ఒకరి అరెస్టు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు ఐదు క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ(పిడిఎస్) బియ్యాన్ని నేర పరిశోధన విభాగం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి రవినగర్‌కు చెందిన తూర్పాటి రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నేర పరిశోధన విభాగం పోలీసులు రవినగర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్, అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించారు. దీనితో అతని వద్ద ఉన్న సుమారు ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గణపురం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఖర్గే పట్ల వివక్షాపూరిత చర్య ఆక్షేపణీయం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు హాజరైన అనంతరం, ఆయన సభకు హాజరైన ప్రదేశాన్ని బీజేపీ నాయకులు గంగాజలంతో శుద్ధి చేశారనే ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖర్గేరు. ఈ ఘటనకు నిరసనగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో సత్యాగ్రహ మార్చ్, సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక వ్యక్తి సభకు హాజరైన ప్రదేశాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం వంటి చర్యలు వివక్ష, అసమానతలను ప్రోత్సహించే ఆలోచనలకు నిదర్శనమని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. మల్లికార్జున ఖర్గే ని అవమానించడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం కాదు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను అవమానించడమే. ఇలాంటి వివక్షాపూరిత చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దండు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పున్నం రవి, రఫీ, భాస్కర రావు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శీను, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం క్షేత్రంలో శ్రావణ భక్తుల సందడి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కాళేశ్వరంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సంధర్భంగా భక్తుల సందడి నెలకొంది.వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి తరలి వచ్చిన భక్తులు ముందుగా త్రివేణి సంగమ గోదావరి తీరంలో పవిత్ర పుణ్య స్నానాలు అచరించి గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు ఆది ముక్తీశ్వర స్వామి అలయం వద్ద బాలాలయంలో కొలువుదీరిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.పలువురు భక్తులు కాలసర్ప,శని దోష నివారణ ప్రత్యేక పూజలు ఆచరించి ప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ మోహన్ శర్మ,ఆలయ ఈఓ మహేష్,పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.ఆలయ సిబ్బంది భక్తులకు సేవలందించారు.



ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
శనివారం
15-08-2026
www.prajapaksham.in

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో ఎడ్యుకేషన్ స్పెషల్

# పరస్పరం శత్రువులుగా భావిస్తున్న పాకిస్తాన్, భారత్ ప్రజలు!



**వాషింగ్టన్:** భారత్, పాకిస్థాన్ ప్రజలు పరస్పరం ఒకరినొకరు తమ ప్రధాన శత్రువులుగానేగాక, భౌగోళిక రాజకీయ ముప్పుగా కూడా భావిస్తున్నట్లు అమెరికాకు చెందిన ప్యూ రీసెర్చ్ సెంట ర్ నిర్వహించిన తాజా సర్వే తెలిపింది. ఇందులోని వివరాలను అనుసరించి, భారత్‌లో 54 శాతం మంది పాకిస్థాన్ ను అతిపెద్ద ముప్పుగా పేర్కొనగా, 21 శాతం మంది చైనా పేరును ప్రస్తావించారు. పాకిస్థాన్‌లో 43 శాతం మంది భారత్‌ను ప్రధాన ముప్పుగా పేర్కొన్నారు. అదే విధంగా, 24 శాతం మంది ఇజ్రాయెల్ పేరును, మరో 24 శాతం మంది చైనాను ముప్పుగా అనుకుంటున్నారు. పాకిస్థాన్‌లో 75 శాతం మంది చైనాను తమ ప్రధాన మిత్రదేశంగా భావించగా, భారత్‌లో 36 శా తం మంది రష్యాను, 16 శాతం మంది అమెరికాను ప్రధాన మిత్రదేశాలుగా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 90 శాతం మంది చైనాను సానుకూలంగా చూశారు. భారత్‌లో రష్యాపై 58 శా తం మంది సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. చైనాపై భారత్‌లో సానుకూల అభిప్రాయం 23 శాతంగా ఉంది. శ్రీలంకలో 79 శాతం మంది భారత్‌ను సానుకూలంగా చూడగా, బంగ్లాదేశ్‌లో ఈ సంఖ్య 42 శాతంగా ఉంది. అమెరికన్లలో 45 శాతం మంది భారత్‌ను సానుకూలంగా చూడగా, 50 శాతం మంది ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు.






## రాహుల్‌కు భారీ ఊరట

### సావర్కర్ కేసులో పరువు నష్టం పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. వీర్ సావర్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం ఫిర్యాదును, ఆయనకు జారీ చేసిన సమన్లను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో అవసరమైన అనుమతి (సాంక్షన్) తీసుకోలేదని కోర్టు పేర్కొంది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగుతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో అవసరమైన అనుమతికి సంబంధించిన ఎలాంటి రికార్డు తమ వద్ద లేదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడించింది. ''పీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో అవసరమైన అనుమతి ఉన్నట్లు ఎలాంటి వివరాలు లేవని అదనపు సొలిసిటర్ జనరల్, ఫిర్యాదుదారు తరపు న్యాయవాది తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదును, మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేస్తున్నాం'' అని ధర్మాసనం పేర్కొంది. 2022 నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' ర్యాలీ నిర్వహించిన సమయంలో మీడియాతో మాట్లాడుతూ... సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని ఆరోపించారు. అయితే, ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని, నపేంద్ర పాండే అనే వ్యక్తి పీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ర్యాలీలో రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్‌ను అవమానించారని ఆరోపించారు. సావర్కర్‌ను పరువుతీయడానికి ముందస్తు ప్రణాళికతో రూపొందించిన కుట్రలో భాగంగానే రాహుల్ వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుదారు ఆరోపించారు. 2025 ఏప్రిల్ 4న అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్, రాహుల్ గాంధీ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దీంతో ఆ దశలో హైకోర్టు జోక్యం అవసరం లేదని స్పష్టం చేసింది. ఆ తర్వాత హైకోర్టు ఉత్తర్వుకు వ్యతిరేకంగా రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com